# నిజం చెపుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

సూర్యాపేట | శనివారం | 19-07-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:121 | పేజీలు: 4 | వెల: రూ.1/-


## నాటో చీఫ్ వార్నింగ్ పై భారత్ స్పందన

రష్యాతో వాణిజ్య సంబంధాలను కొనసాగిస్తే తీవ్ర ఆంక్షలు విధించే అవకాశం ఉందని నాటో (నార్త్ అట్లాంటిక్ ట్రీటీ ఆర్గనైజేషన్) సెక్రటరీ జనరల్ మార్క్ రూట్ హెచ్చరించిన నేపథ్యంలో, భారత్ గట్టి స్పందనను వ్యక్తం చేసింది. ఈ విషయంపై ద్వంద్వ ప్రమాణాలను అనుసరించవద్దని భారత విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రంధీర్ జైస్వాల్ స్పష్టం చేశారు.

## హైదరాబాద్ మెట్రోలో సాంకేతిక లోపం

హైదరాబాద్ మెట్రోలో సాంకేతిక లోపం తలెత్తడంతో నాగోల్ – రాయదుర్గం మార్గంలో రైళ్ల రాకపోకలు ఆలస్యమయ్యాయి. దీంతో ప్రయాణికులు మెట్రో స్టేషన్‌లలో వేచి చూడాల్సి వచ్చింది. సాంకేతిక లోపాన్ని సరిచేసేందుకు నిపుణులు ప్రయత్నిస్తున్నారు. రైళ్లు ఆలస్యంగా నడుస్తుండటంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

## నాపై చేసే ఆరోపణలకు ఆధారాలు
# బయటపెట్టాలి...

- లోకేశ్ నీలాగా చదువు లేని వాడు కాదు...
- లోకేశ్ పక్క రాష్ట్ర మంత్రి.. తమ్ముడి లాంటి వారన్న కేటీఆర్
- రేవంత్ రెడ్డి వ్యాఖ్యల వల్ల యూట్యూబర్లకు మినహా ఎవరికీ లాభం లేదని ఎద్దేవా
- నేను జీవితంలో ఏనాడు సిగరేట్ కూడా తాగలేదు
- నేను ఏం చేసినా.. బాజాప్త చేస్తా
- లీక్‌లు తప్ప రేవంత్ చేసింది ఏమీ లేదు..
- దమ్ముంటే లై డిటెక్టర్ టెస్ట్ చేయించండి..
- ఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్




హైదరాబాద్,జూలై18,(నిజం చెపుతాం) ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేశ్ తనకు మంచి మిత్రుడు అని, ఆయనతో మంచి సంబంధాలు ఉన్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. తాను లోకేశ్‌ను కలిశానని చెబుతున్నారని, కానీ అలాంటిదేమీ లేదని స్పష్టం చేశారు. ఒకవేళ కలిసినా తప్పేమిటని ప్రశ్నించారు. లోకేశ్ పక్క రాష్ట్ర మంత్రి అని, తమ్ముడి లాంటి వాడని అన్నారు.ఏపీ మంత్రి లోకేశ్ ను కేటీఆర్ రహస్యంగా కలిశాడంటూ రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. "నేనేదో లోకేశ్‌ను అర్ధరాత్రి కలిశానట. నేను ఏం చేసినా బాజాప్తా చేస్తాను. అయినా లోకేశ్ నీలాగ ఏమైనా అంతర్రాష్ట్ర దొంగనా? లోకేశ్ ఏమైనా నీలాగా సంచులు మోసిన వ్యక్తా? లోకేశ్ నీలా చదువు రాని వాడు కాదు కదా" అంటూ రేవంత్ రెడ్డిని ఉద్దేశించి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. "లోకేశ్ మీ పెద్ద బాస్ చంద్రబాబు కొడుకే కదా.. నేనేదో గూండానో, దావూద్ ఇబ్రహీంనో చీకట్లో కలిసినట్లు డైలాగ్‌లు ఏందిరా హౌలా?" అంటూ దుయ్యబట్టారు.

## ఢిల్లీలోని 20 పాఠశాలలకు
# బాంబు బెదిరింపులు

- స్కూళ్ల వద్ద బాంబు స్క్వాడ్స్ తనిఖీలు
- పాఠశాల తరగతి గదుల్లో పేలుడు పరికరాలంటూ బెదిరింపు మెయిల్స్
- పేలుడు పదార్థాలను నల్లటి ప్లాస్టిక్ సంచులలో పెట్టినట్లు లేఖ
- ఢిల్లీలో బెదిరింపు మెయిల్స్ రావడం వారంలోనే ఇది మూడోసారి




## హైదరాబాద్ విమానాశ్రయాన్ని
# భయపెడుతున్న పక్షి తాకిడి

- ఈ ఏడాది ఇప్పటి వరకు 49 ఘటనలు నమోదు
- ఈ ఏడాది మే నాటికే హైదరాబాద్‌లో 11 మేడే కాల్స్
- దేశంలో దాదాపు ప్రతి విమానాశ్రయంలోనూ ఇదే సమస్య







## 61 ఏళ్ల అరుదైన రికార్డుపై కన్నేసిన
# రిషబ్ పంత్

- ఇంగ్లండ్‌తో జరుగుతున్న సిరీస్‌లో అద్భుతంగా రాణిస్తున్న పంత్
- మూడు టెస్టుల్లో 425 పరుగులు బాదిన వైనం
- ఒక టెస్టు సిరీస్‌లో అత్యధిక రన్స్ చేసిన వికెట్ కీపర్‌గా బుధి కుందేరన్ (525)
- 1964లో జరిగిన భారత్-ఇంగ్లండ్ టెస్ట్ సిరీస్‌లో కుందెరన్ ఈ రికార్డు

## ఢిల్లీ హెూటల్లో రహస్య ఒప్పందాలు
# కుదుర్చుకున్నారు

- బనకచర్లపై రేవంత్ అబద్ధాలు మాట్లాడారన్న జగదీశ్ రెడ్డి
- మన నదులు మనకు లేకుండా కుట్ర చేస్తున్నారని మండిపాటు
- ఢిల్లీ నుంచి ఫోన్ రాగానే హుటాహుటిన ఢిల్లీకి వెళ్లారని ఎద్దేవా
- మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి



హైదరాబాద్,జూలై18,(నిజం చెపుతాం బనకచర్ల ప్రాజెక్టుపై అబద్ధాలు మాట్లాడిన రేవంత్ రెడ్డికి ముఖ్యమంత్రి పదవిలో కొనసాగే అర్హత లేదని మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి డిమాండ్ చేశారు. గోదావరి నదిని రేవంత్ ఏపీకి తాకట్టు పెట్టారని మండిపడ్డారు. ఒక్కో హక్కును కాంగ్రెస్ ప్రభుత్వం ఏపీకి ధారాదత్తం చేస్తోందని... తెలంగాణవాదులు భయపడిందే నిజం అవుతోందని అన్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఏ నీళ్ల కోసం పోరాడారో... ఆ నీళ్లను రేవంత్ రెడ్డి ఏపీకి కట్టబెడుతున్నారని మండిపడ్డారు. మన నదులు మనకు కాకుండా చేసే కుట్ర జరుగుతోందని అన్నారు. ఢిల్లీ నుంచి ఒక్క ఫోన్ కాల్ రాగానే రేవంత్ రెడ్డి భయపడి హుటాహుటిన ఢిల్లీకి వెళ్లారని... అక్కడ హెూటల్లో రహస్య ఒప్పందాలు కుదుర్చుకున్నారని ఆరోపించారు. ప్రజలు అధికారం ఇచ్చింది చీకటి ఒప్పందాలు కుదుర్చుకోవడానికా? అని ప్రశ్నించారు.

## నా నియోజకవర్గంలో ఆ సమస్యకు
# శాశ్వత పరిష్కారం

- ఉప్పాడను చాలాకాలంగా వేధిస్తున్న తీర ప్రాంత కోత సమస్య
- రూ.323 కోట్ల అంచనా వ్యయంతో ప్రతిపాదనలు
- "గత ఐదేళ్లలో సగటున ఏటా 1.23 మీటర్ల తీరం కోతకు గురైంది
- హెూం మంత్రి అమిత్ షా కాకినాడ ప్రజల ఆకాంక్షలను గుర్తిస్తారని ఆశిస్తున్నాం
- ఎన్డీయే ప్రభుత్వం చురుకుగా పరిశీలిస్తోందన్న డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్







## తెలంగాణ సెంటిమెంట్
# ఎగిరిపోయింది

- తెలుగు రాష్ట్రాల సీఎంలతో కేంద్ర ప్రభుత్వ సమావేశాన్ని స్వాగతిస్తున్నామన్న నారాయణ
- తెలంగాణకు రేవంత్ అన్యాయం చేయడం లేదని వ్యాఖ్య
- బనకచర్లపై తొలుత మాట్లాడింది తానేనన్న నారాయణ

హైదరాబాద్,జూలై18,(నిజం చెపుతాం ఏపీ, తెలంగాణ రాష్ట్రాల మధ్య నీటి సమస్యను పరిష్కరించేందుకు కేంద్ర ప్రభుత్వం రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులతో సమావేశాన్ని ఏర్పాటు చేయడాన్ని సీపీఐ స్వాగతిస్తుందని ఆ పార్టీ జాతీయ కార్యదర్శి నారాయణ అన్నారు. నదుల్లో రెండు రాష్ట్రాల వాటాలు తేలిన తర్వాతే ప్రాజెక్టులపై ముందుకు వెళ్లాలని చెప్పారు. టీఆర్ఎస్ పార్టీ బీఆర్ఎస్ పార్టీగా మారిన తర్వాత తెలంగాణ సెంటిమెంట్ ఎగిరిపోయిందని... ఇప్పుడు తెలంగాణలో ఎలాంటి సెంటిమెంట్లు లేవని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రజలచేత ఎన్నుకోబడిన నేత అని... నామినేట్ చేయబడిన వ్యక్తి కాదని నారాయణ చెప్పారు. పొట్టివాడు గట్టివాడు అని కితాబునిచ్చారు. తెలంగాణకు రేవంత్ ఎలాంటి అన్యాయం చేయలేదని అన్నారు.

## ఓఆర్ఆర్‌పై రోడ్డు
# ప్రమాదం..

- రంగారెడ్డి జిల్లా ఆదిభట్ల వద్ద ఘోర రోడ్డు ప్రమాదం
- ఓఆర్ఆర్‌పై ఆగి ఉన్న లారీని వెనుక నుంచి ఢీకొట్టిన కారు
- ముగ్గురు అక్కడికక్కడే మృతి.. మరొకరికి తీవ్ర గాయాలు




## వరంగల్ అభివృద్ధికి కేసీఆర్
# సహకరించలేదు

- వరంగల్ ఎయిర్ పోర్టు విషయంలో కేసీఆర్ నిర్లక్ష్యం.
- కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ నిర్మాణాన్ని కేంద్రం పూర్తి చేస్తోంది.
- కాజీపేట రైల్వే పరిశ్రమతో 3 వేల ఉద్యోగాలు.
- కేంద్రం ఎన్నిసార్లు అడిగినా గత ప్రభుత్వం భూమి ఇవ్వలే.
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

హైదరాబాద్: తెలంగాణలో హైదరాబాద్ మినహా ఇతర పట్టణాల్లో విమానాశ్రయాలు లేవని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి బీజేపీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో పేర్కొన్నారు.



# ఓఆర్ఆర్‌పై ఘోర ప్రమాదం.. ముగ్గురి మృతి

రంగారెడ్డి జిల్లా ఆదిభట్ల వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఆదిభట్ల వద్ద ఓఆర్ఆర్‌పై ఆగి ఉన్న లారీని వెనుక నుంచి కారు ఢీకొట్టింది. దీంతో కారులో ప్రయాణిస్తున్న ముగ్గురు అక్కడికక్కడే మృతిచెందారు. మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. మృతులను కావలి బాలరాజు, గుగులోత్ జనార్ధన్, మాలోత్ చందులాల్‌గా గుర్తించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. క్షతగాత్రుడిని కారులోనుంచి అతికష్టంమీద బయటకు తీసి ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం అతని పరిస్థితి విషమంగా ఉందని పోలీసులు వెల్లడించారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# మాజీ మంత్రి గుంతకండ్ల జగదీశ్ రెడ్డి జన్మదిన వేడుకలు



డిండి జులై 18, నిజంచెపుతాం : డిండి మండల కేంద్రములో శ్రీశైలం హైదరాబాద్ ప్రధాన రహదారిలో భారత రాష్ట్ర సమితి జిల్లా నాయకులు వాడిత్య రమేష్ నాయక్ ఆధ్వర్యములో తెలంగాణా రాష్ట్ర మాజీ మంత్రివర్యులు గుంతకండ్ల జగదీష్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనముగా నిర్వహించడము జరిగింది మరియు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమములో భారతరాష్ట్ర సమితి మండల నాయకులు పున్న లింగమయ్య పీర్ మహ్మద్, బల్ముల తిరుపతయ్య, తండు చంద్రయ్య, , మహేశ్వరం గోపాల్, జైపాల్, మైనుద్దీన్, బి. ఆర్. యస్ పట్టణ యువజన అధ్యక్షులు మహమ్మద్ రషీద్, జయవర్ధన్ బాసిద్, ఖలీల్, రామస్వామి, నసీర్, గొడుగు శ్రీశైలం, రామచంద్రయ్య, మోసిన్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన రేషన్ కార్డులను పంపిణీ కార్యక్రమం

**- నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం**



నకిరేకల్ జులై 18 ( నిజం చెపుతాం )అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు పంపిణీ చేస్తామని నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం అన్నారు, శుక్రవారం నాడు నకిరేకల్ మండల కేంద్రంలోని మార్కెట్ యార్డు లో నిర్వహించిన నకిరేకల్ మండలానికి చెందిన 1200 లబ్ధిదారులకు రేషన్ కార్డులు పంపిణీ చేశారు.. అనంతరం నకిరేకల్ మండాలనికి సంభవించిన 57 కల్యాణ లక్ష్మీ చెక్కులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా ఆర్డిఓ ఆశోక్ రెడ్డి, %ణజమీా% చైర్మన్ బోళ్ల వెంకట్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ గుత్తా మంజుల-మాధవ్ రెడ్డి, స్థానిక మున్సిపాలిటీ చైర్మన్ చెవుగోని రజిత, అధికారులు తదితరులు పాల్గొన్నారు..

# ఫర్టిలైజర్ దుకాణాల తనిఖీ

.




రాజపేట,జూలై 18(నిజంచెపుతాం) రాజపేట మండల కేంద్రంలో ఫర్టిలైజర్ దుకాణాలను యాదగిరిగుట్ట వ్యవసాయ శాఖ ఏడీఏ శాంతి నిర్మల శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలో యూరియా కొరత లేదని యూరియా పీఏసీఎస్,ఫర్టిలైజర్ దుకాణాల్లో అందుబాటులో ఉందన్నారు,దుకాణాల్లో స్టాక్ ను పరిశీలించి,రికార్డును తనిఖీ చేశారు. ఎరువుల వివరాలను ప్రత్యేక యాప్ లో నమోదు చేశారు. ఎరువులను పీఓఎస్ మిషన్ ద్వారానే విక్రయించాలని, రైతుల వివరాలను పూర్తిగా నమోదు చేయాలన్నారు. రైతుల ఆధార్ కార్డు తీసుకున్న తర్వాతే ఎరువులు విక్రయించాలని, ప్రతి రైతుకు తప్పనిసరిగా రసీదు ఇవ్వాలని దుకాణ యాజమానులకు స్పష్టం చేశారు. ఎలాంటి అక్రమాలు జరిగిన చర్యలు కఠిన తీసుకుంటామని హెచ్చరించారు. ఆమె వెంట మండల వ్యవసాయ అధికారి పద్మజ, ఏఈవోలు ఉన్నారు.

# పొన్నగంటి కృష్ణయ్య ని పరామర్శించిన మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్.



డిండి జులై 18 నిజంచెపుతాం : డిండి మండలం తవక్లపూర్ గ్రామానికి చెందిన పొన్నగంటి కృష్ణయ్య అనారోగ్యంతో హైదరాబాద్ లోని ఓమిని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. శుక్రవారం హైదరాబాద్ లోని ఓమిని హాస్పిటల్ లో కృష్ణయ్య ని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, మాజీ దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు ఆయన సూచించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ అలివేలుకృష్ణయ్య, తదితరులు ఉన్నారు.

# నాపై చేసే ఆరోపణలకు ఆధారాలు బయటపెట్టాలి

నేను దొంగనేమీ కలవలేదని, అయినా నీలా ఢిల్లీలో లోఫర్ రాజకీయాలు చేయడం లేదని విమర్శించారు. చీకట్లో వెళ్లి అమిత్ షా కాళ్లు పట్టుకుంటున్నానా, మోదీకి ప్రణమిల్లుతున్నానా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. అయినా పాలన గురించి తెలుసుకోవాలంటే బీఆర్ఎస్‌ను, దోపిడీ గురించి తెలుసుకోవాలంటే మాత్రం మీ వద్దకు రావాలని ఎద్దేవా చేశారు.ఖమ్మంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ, తనపై టన్నుల కొద్దీ కేసులు పెట్టారని, చివరకి గుండు సూదంత ఆధారం కూడా చూపలేకపోయారని విమర్శించారు. దుబాయ్‌లో ఎవరో చనిపోతే తనకు సంబంధం అంటగట్టడం ఏమిటని ఆవేదన వ్యక్తం చేశారు. తనపై ఆరోపణలు చేస్తున్న వారికి ధైర్యం ఉంటే, ఆ ఆరోపణలకు సంబంధించిన ఆధారాలను బయటపెట్టాలని డిమాండ్ చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తనపై ఎన్నో నిరాధార ఆరోపణలు చేశారని, వాటిలో ఎటువంటి వాస్తవం లేదని కేటీఆర్ అన్నారు. తాను ఏం పని చేసినా బాహాటంగానే చేస్తానని ఆయన స్పష్టం చేశారు. గత 20 నెలల కాలంలో రేవంత్ రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్ చేశారు తప్ప, రాష్ట్రానికి చేసిందేమీ లేదని విమర్శించారు. తన విషయానికి వచ్చేసరికి ఒకసారి డ్రగ్స్ అంటారని, మరోసారి కారు రేసింగ్ అంటారని ఆయన మండిపడ్డారు.రేవంత్ రెడ్డి చేస్తున్న నిరాధార వ్యాఖ్యల వల్ల యూట్యూబర్లకు తప్ప ఎవరికీ లాభం లేదని కేటీఆర్ అన్నారు. ప్రజలు గాసిప్స్ మాయలో పడి ఆరు గ్యారెంటీలను మరిచిపోతున్నారని ఆయన అన్నారు. బనకచర్ల విషయంలో రేవంత్ రెడ్డి అడ్డంగా దొరికిపోయారని కేటీఆర్ ఆరోపించారు. ఢిల్లీలో జరిగిన భేటీలో బనకచర్ల అంశం ప్రస్తావనకు రాలేదని ముఖ్యమంత్రి అబద్ధం చెప్పారని ఆయన అన్నారు. అంతేకాకుండా, చంద్రబాబుతో రేవంత్ రెడ్డి చీకటి ఒప్పందం చేసుకున్నారని ఆరోపించారు. 420 హామీలపై కాంగ్రెస్ పార్టీతో ఫుట్బాల్ ఆడటం ఖాయమని ఆయన హెచ్చరించారు.

# ఢిల్లీలో 20కి పైగా స్కూళ్లకు బాంబు బెదిరింపులు

దేశ రాజధాని ఢిల్లీలోని 20కి పైగా పాఠశాలలకు ఢిల్లీలో ఈ రోజు బాంబు బెదిరింపు మెయిల్స్ వచ్చాయి. దీంతో ఆయా స్కూళ్ల వద్ద బాంబు స్క్వాడ్స్ తనిఖీలు నిర్వహిస్తున్నాయి. బాంబు బెదిరింపు మెయిల్ వచ్చిన స్కూళ్లలో సివిల్ లైన్స్‌లోని సెయింట్ గ్జావియర్స్, పశ్చిమ్ విహార్‌లోని రిచ్‌మండ్ గ్లోబల్ స్కూల్, రోహిణిలోని అభినవ్ పబ్లిక్ స్కూల్, ద సావిరిన్ స్కూల్ ఉన్నాయి. పోలీసుల కథనం ప్రకారం, బాంబు బెదిరింపు లేఖలో... "హాలో. నేను పాఠశాల తరగతి గదుల్లో అనేక పేలుడు పరికరాలను (ట్రినిట్రోటోలుయెన్) ఉంచానని మీకు తెలియజేస్తున్నాను. పేలుడు పదార్థాలను నల్లటి ప్లాస్టిక్ సంచులలో చాలా జాగ్రత్తగా దాచిపెట్టాను. మీలో ప్రతి ఒక్కరినీ నేను ఈ ప్రపంచం నుంచి తుడిచివేస్తాను. ఒక్క ఆత్మ కూడా బ్రతకదు. నేను ఆ వార్తలను చూసినప్పుడు సంతోషంగా నవ్వుతాను. తల్లిదండ్రులు పాఠశాలకు రావడం.. వారి పిల్లల ఛిద్రమైన శరీరాలను చూసి ఏడవడం చూస్తాను.మీరందరూ బాధపడటానికి అర్హులు. నాకు నిజంగా నా జీవితం అసహ్యమే. తర్వాత నేను ఆత్మహత్య చేసుకుంటాను. నా గొంతు కోసుకుంటాను, నా మణికట్టును కోసుకుంటాను. నాకు నిజమైన సహాయం ఎప్పుడూ అందలేదు. మనోరోగ వైద్యులు, మనస్తత్వవేత్తలు ఇలా ఎవరూ పట్టించుకోలేదు. ఎవరూ పట్టించుకోరు కూడా. నిస్సహాయ మానవులకు మందులు ఇవ్వడం గురించి మాత్రమే మీరు శ్రద్ధ వహిస్తారు.ఆ మందులు మీ అవయవాలను నాశనం చేస్తాయని, బరువు పెరగడానికి కారణమవుతాయని మనోరోగ వైద్యులు మీకు ఎప్పుడూ చెప్పరు. మానసిక మందులు వారికి సహాయపడతాయని మీరు ప్రజలను ఆలోచించేలా చేస్తారు. కానీ వారు అలా చేయరు. వారు అలా చేయరనడానికి నేను ప్రత్యక్ష రుజువును. మీరందరూ దీనికి అర్హులు. మీరు నాలాగే బాధపడటానికి అర్హులు" అని లేఖలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు.కాగా, బుధవారం కూడా సుమారు ఏడు స్కూళ్లకు బాంబు బెదిరింపులు వచ్చిన విషయం తెలిసిందే. ఢిల్లీలో బెదిరింపు మెయిల్స్ రావడం వారంలోనే ఇది మూడోసారి. మంగళవారం ఉదయం నార్త్ క్యాంపస్‌లో ఉన్న సెయింట్ స్టీఫెన్స్ కాలేజీ, ద్వారకలోని సెయింట్ థామస్ స్కూల్‌కు బెదిరింపులు వచ్చాయి.

# హైదరాబాద్ విమానాశ్రయాన్ని భయపెడుతున్న పక్షి తాకిడి

అహ్మదాబాద్‌లో ఎయిర్ ఇండియా విమాన దుర్ఘటన తర్వాత విమాన ప్రయాణాలు, భద్రతపై ఆందోళన నెలకొంది. ముఖ్యంగా విమానం ల్యాండింగ్, టేకాఫ్ సమయంలో పక్షులు, జంతువులు ఢీకొడుతున్న ఘటనలు ఇటీవల తరచూ వెలుగుచూస్తున్నాయి. దేశంలోని ప్రముఖ విమానాశ్రయాల్లో ఒకటైన హైదరాబాద్‌లోని రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి కూడా ఈ ముప్పు తప్పలేదు. ఈ ఏడాది మొదటి ఐదు నెలల్లోనే ఇక్కడ ఏకంగా 49 ఘటనలు నమోదయ్యాయి. అయితే, ఈ సమస్య హైదరాబాద్‌కు మాత్రమే పరిమితం కాలేదు. దేశంలోని ప్రధాన విమానాశ్రయాల్లో ఇటీవలి సంవత్సరాల్లో ఏడాదికి 2000కు పైగా ఇలాంటి ఘటనలు చోటుచేసుకుంటున్నాయి.డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) డేటా ప్రకారం దేశంలోని టాప్ 20 విమానాశ్రయాల్లో పక్షుల తాకిడి ఎక్కువగానే ఉంది. 2022లో 1,633 సంఘటనలు నమోదయ్యాయి. 2023లో 2,269కి పెరగ్గా, 2024లో కొద్దిగా తగ్గి 2,066 చోటుచేసుకున్నాయి. ఇక ఈ ఏడాది మొదటి ఐదు నెలల్లోనే దేశవ్యాప్తంగా 641 ఘటనలు నమోదయ్యాయి. హైదరాబాద్‌లో మే నాటికి 49 పక్షి, జంతువుల తాకిడి ఘటనలు నమోదయ్యాయి. అలాగే, పైలట్ల నుంచి 11 మేడే కాల్స్ కూడా వచ్చాయి. గతంతో పోలిస్తే ఇవి బాగా పెరగడం పరిస్థితి తీవ్రతను తెలియజేస్తోంది. 2022లో 92 ఘటనలు నమోదు కాగా, 2023లో 136కి, 2024లో 143కి పెరిగాయి.ఢిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ (ఐజీఐ) విమానాశ్రయం వంటి ప్రదేశాల్లో ఇది మరింత ఎక్కువగా ఉంది. సంవత్సరానికి 400 కంటే ఎక్కువ పక్షి, జంతువుల తాకిడి ఘటనలు ఇక్కడ నమోదవుతున్నాయి. 2022లో 442 ఘటనలు నమోదు కాగా, 2023లో 616కి చేరుకుంది, 2024లో కొద్దిగా తగ్గి 419 నమోదయ్యాయి. 2025 మే నాటికి 95 ఘటనలు జరిగాయి. ఇటీవల ఎయిర్ ఇండియా విమానం ప్రమాదానికి గురైన అహ్మదాబాద్ విమానాశ్రయం కూడా ఇందుకు మినహాయింపు కాదు. ఇక్కడ 2022లో 80 ఘటనలు నమోదు కాగా, 2023లో 214కి పెరిగాయి. విమానాశ్రయాల చుట్టూ జరుగుతున్న పట్టణీకరణే ఇందుకు కారణమని ఈ గణాంకాలు తేల్చి చెబుతున్నాయి.

# 61 ఏళ్ల అరుదైన రికార్డుపై కన్నేసిన రిషబ్ పంత్

భారత్, ఇంగ్లండ్ మధ్య జరుగుతున్న సిరీస్‌లో టీమిండియా వికెట్ కీపర్-బ్యాటర్ రిషబ్ పంత్ అద్భుతంగా రాణిస్తున్న విషయం తెలిసిందే. 27 ఏళ్ల ఎడమచేతి వాటం బ్యాట్స్‌మన్, హెడింగ్లీలో జరిగిన టెస్టులో ఐదవ స్థానంలో బ్యాటింగ్ చేస్తూ రెండు సెంచరీలు (134, 118) నమోదు చేశాడు. ఆ సెంచరీల తర్వాత పంత్ తదుపరి నాలుగు ఇన్నింగ్స్‌లలో 25, 65, 74, 9 స్కోర్లు నమోదు చేశాడు. ఇలా ఇప్పటివరకు మూడు మ్యాచ్‌ల్లో 425 పరుగులు బాదాడు. ఈ సిరీస్‌లో కెప్టెన్ శుభ్‌మన్ గిల్ తర్వాత అత్యధిక పరుగులు చేసింది పంతే.పంత్‌కు అరుదైన రికార్డును బద్దలు కొట్టే అవకాశంఈ క్రమంలో భారత వికెట్ కీపర్ బ్యాట్స్‌మన్‌గా అత్యధిక పరుగులు చేసిన 61 ఏళ్ల రికార్డును పంత్ బద్దలు కొట్టే అవకాశం ఉంది. భారత మాజీ వికెట్ కీపర్ బ్యాట్స్‌మన్ బుధి కుందేరన్ 10 ఇన్నింగ్స్‌లలో 525 పరుగులతో ప్రస్తుతం అత్యధిక రికార్డును కలిగి ఉన్నాడు. 1964లో జరిగిన భారత్-ఇంగ్లండ్ టెస్ట్ సిరీస్‌లో బుధి కుందెరన్ ఐదు మ్యాచ్‌లు ఆడి ఈ రికార్డును నమోదు చేశాడు. పంత్ మరో 101 రన్స్ చేస్తే, 61 ఏళ్ల రికార్డు బద్దలవుతుంది. అలాగే 1966-67లో ఆస్ట్రేలియాతో జరిగిన ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో దక్షిణాఫ్రికా ఆటగాడు డెనిస్ లిండ్సే ఒక టెస్ట్ సిరీస్‌లో అత్యధిక పరుగులు చేసిన వికెట్ కీపర్‌గా రికార్డును కలిగి ఉన్నాడు. ఐదు మ్యాచ్‌లలో మొత్తం ఏడు ఇన్నింగ్స్‌లలో అతను 606 పరుగులు చేశాడు. ప్రస్తుతం 425 పరుగులు చేసిన పంత్ ఆ రికార్డును అధిగమించడానికి ఇంకా 182 పరుగులు చేయాలి.

# నా నియోజకవర్గంలో ఆ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించబోతోంది: పవన్ కల్యాణ్

పిఠాపురం నియోజకవర్గంలోని ఉప్పాడ ప్రాంతంలో దీర్ఘకాలంగా వేధిస్తున్న సముద్ర తీర ప్రాంత కోత సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనుందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం, జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ (ఎన్‌డీఎంఏ) ద్వారా ఉప్పాడలో తీర రక్షణ నిర్మాణాలను అభివృద్ధి చేసే ప్రతిపాదనను సుమారు రూ.323 కోట్ల అంచనా వ్యయంతో ఎన్డీయే కూటమి ప్రభుత్వం చురుకుగా పరిశీలిస్తోందని తెలిపారు. "గత ఐదేళ్లలో సగటున ఏటా 1.23 మీటర్ల తీరం కోతకు గురైంది, దీంతో సుమారు 12 మీటర్ల తీరం కోల్పోయింది. ఇది సమీప గ్రామాలపై, ముఖ్యంగా మత్స్యకారుల గృహాలపై తీవ్ర ప్రభావం చూపింది. ఎన్‌డీఏ ఎన్నికల వాగ్దానానికి కట్టుబడి, అవసరమైన అనుమతులు లభించిన వెంటనే నిర్మాణ పనులను ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్నాం" అని పవన్ కల్యాణ్ తెలిపారు."ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం, ఎన్‌డీఎంఏ ద్వారా కేంద్ర హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖకు ప్రతిపాదనలను సమర్పించింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఈ ప్రతిపాదనను పరిశీలిస్తారని, హోం మంత్రి అమిత్ షా కాకినాడ ప్రజల ఆకాంక్షలను గుర్తిస్తారని ఆశిస్తున్నాం. ఆంధ్రప్రదేశ్‌కు కేంద్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ ఉదారంగా సహకరిస్తున్న నేపథ్యంలో, ఈ ప్రాజెక్టు ఆమోదం పొంది, బాధితులకు వారు ఎప్పటి నుంచో కోరుకున్న ఊరట లభిస్తుందని పవన్ కల్యాణ్ తన ట్వీట్ లో ఆశాభావం వ్యక్తం చేశారు.

# వరంగల్ అభివృద్ధికి కేసీఆర్ సహకరించలేదు: కిషన్ రెడ్డి

హైదరాబాద్: తెలంగాణలో హైదరాబాద్ మినహా ఇతర పట్టణాల్లో విమానాశ్రయాలు లేవని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి బీజేపీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో పేర్కొన్నారు. రాష్ట్ర పాలకులు అంతా హైదరాబాద్ చుట్టూనే ఫోకస్ చేస్తున్నారని తెలిపారు. కేంద్రం ఎన్నో సార్లు అడిగినా గత ప్రభుత్వం భూమి ఇవ్వలేదని కిషన్ రెడ్డి ఆరోపించారు. వరంగల్ విమానాశ్రయానికి కేంద్రం సిద్ధంగా ఉన్నప్పటికీ గత ప్రభుత్వం భూమి ఇవ్వలేదని ఆయన ఆరోపించారు. 20 ఉత్తరాలు రాసినా కూడా కేసీఆర్) వరంగల్ అభివృద్ధికి సహకరించలేదని తెలిపారు. కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ నిర్మాణాన్ని కేంద్రం త్వరత్వరగా పూర్తి చేస్తోందని వెల్లడించారు. కాజీపేట యూనిట్ ను కోచ్, వ్యాగన్లు నుంచి ఇంజిన్ల తయారీ వరకు విస్తరిస్తున్నామని పేర్కొన్నారు. బడ్జెట్ కూడా రూ. 200 కోట్లతో ప్రారంభమై మరో రూ. 200 కోట్లు పెరిగిందని తెలిపారు. కాజీపేట రైల్వే పరిశ్రమతో దాదాపు 3 వేల ఉద్యోగాలు వస్తాయని సూచించారు. తెలంగాణ రాష్ట్రానికి అనేక కొత్త రైళ్లు మంజూరు అవుతున్నాయని చెప్పిన కిషన్ రెడ్డి జోధ్ పూర్, కచ్, అహ్మదాబాద్ కు నేరుగా రైళ్ల సర్వీసులు వస్తాయని కేంద్రమంత్రి పేర్కొన్నారు. హైదరాబాద్ తర్వాత వరంగల్ సహా పలు నగరాలు డెవలప్ చేయాలని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. యాదగిరిగుట్ట వరకు ఎంఎంటీఎస్ విస్తరణకు టెండర్లు పిలిచామన్నారు. కొమరవెల్లి రైల్వేస్టేషన్ జనవరిలో అందుబాటులోకి వస్తుందని కిషన్ రెడ్డి తెలిపారు.

# 6 కోట్లతో బీ టీ రోడ్ పనులకు ప్రారంభం చేసిన,ఎం.ఎస్.రాజ్ ఠాకూర్





రామగుండం జులై 18, (నిజం న్యూస్) ప్రజల సంక్షేమాన్ని, అభివృద్ధిని ధ్యేయంగా చేసుకుని నిరంతరంగా సేవలందిస్తున్న ఎమ్మెల్యే. రామగుండం శాసనసభ్యులు సింగరేణి నిధుల నుండి రూ.6 కోట్లు మంజూరు చేయించుకొని,వాటి ద్వారా,జి.ఎం ఆఫీస్ నుండి మెయిన్ చౌరస్తా వరకు,పోలీస్ స్టేషన్ నుండి 5 ఇంక్లైన్ వరకు బిటుమిన్ రోడ్ (బిటి రోడ్) అభివృద్ధి పనులను ప్రారంభించారు.ఈ కార్యక్రమం సందర్భంగా, ఎం.ఎస్.రాజ్ ఠాకూర్ కొబ్బరికాయ కొట్టి పనులకు శుభారంభం చేశారు.ఈ రోడ్డుపనులు పూర్తి అయితే,స్థానిక ప్రజలకు మెరుగైన రవాణా సదుపాయాలు అందుబాటులోకి రానున్నాయి. ముఖ్యంగా.. వర్షాకాలంలో కష్టాలు పడుతున్న ప్రజలకు ఇది గొప్ప ఊరట కలిగించనుంది. ఈ కార్యక్రమంలో..ఆర్ జీ.వన్ జి.ఎం లలిత్ కుమార్,సింగరేణి సంబంధిత అధికారులు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,మాజీ కార్పొరేటర్లు,వివిధ విభాగల అధ్యక్షులు, తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ...ప్రజల అవసరాలను గుర్తించి,వాటి పరిష్కారానికి అన్ని వేదికలపై పోరాడుతాను. రామగుండం నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ముందు వరుసలో నిలబెట్టడం నా ముఖ్య లక్ష్యం.ఈ రోడ్డు ప్రాజెక్టు ద్వారా,ప్రజలకు నాణ్యమైన రవాణా సదుపాయం లభించబోతుంది.ఇదే విధంగా ప్రజల అభ్యున్నతి కోసం నా ప్రయత్నాలు కొనసాగుతాయి.అని పేర్కొన్నారుసింగరేణి నిధుల వినియోగంలో.. పారదర్శకత,ప్రజా ప్రయోజనాన్ని ముందుండి ఆలోచించడం,అభివృద్ధి ప్రాధాన్యత, ఇవన్నీ,ఎం.ఎస్.రాజ్ ఠాకూర్ నాయకత్వ లక్షణాలను ప్రతిబింబిస్తున్నాయి.ఈ రోడ్ పనులు పూర్తి అయిన తర్వాత ఆ ప్రాంత ప్రజలకు దినసరి రవాణా, వాణిజ్య,విద్యా,ఆరోగ్య సేవలు మరింత సులభతరం కానున్నాయని అధికారులు పేర్కొన్నారు.

# ప్రతి ఒక్కరూ తమ ఇంటి ఆవరణంలో మొక్కలు నాటాలి.. ఎమ్మెల్యే





రామగుండం జులై 18, నిజం న్యూస్ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి కాలుష్యాన్ని, తగ్గించాలి ఎమ్మెల్యే. బీసీ హాస్టల్ లో మొక్కలు నాటిన ఎమ్మెల్యే . తేదీ:18.07.2025 శుక్రవారం గోదావరిఖని సప్తగిరి కాలనీ బీసీ హాస్టల్ లో మున్సిపల్ ఆధ్వర్యంలో..మొక్కలు నాటే కార్యక్రమంలో.. ముఖ్యఅతిథిగా విచ్చేసి,మొక్కలు నాటిన రామగుండం నియోజకవర్గం శాసనసభ్యులు.రామగుండం నియోజకవర్గంనికి అభివృద్ధిలో మొదటి స్థానంలో తీసుకురావడమే నా లక్ష్యం. నియోజకవర్గం శాసనసభ్యులు ఎం.ఎస్ రాజ్ ఠాగూర్ మాట్లాడుతూ...మొక్కలను ఈ ప్రాంతంలో నాటి వాటిని సంరక్షించాలన్నారు. తద్వారా వాతావరణ కాలుష్యం తగ్గుతుందన్నారు. అంతే కాకుండా,ప్రతి ఒక్కరూ తమ ఇంటి ఆవరణంలో మొక్కలు నాటాలన్నారు.సప్తగిరి కాలనీలో గత పాలకుల నిర్లక్ష్యం వలన ఇక్కడ నివసిస్తున్న ప్రజలకు మరియు చదువుకుంటున్న విద్యార్థులకు రోడ్డు లేక అదే విధంగా వర్షాకాలంలో వర్షం వస్తే అటు ప్రజలు ఇబ్బంది పడుతూ.. రాకపోగాలకు ఇబ్బందికరంగా ఉండే కానీ,ప్రజా పాలనలో భాగంగా.. ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో.. ఉపముఖ్యమంత్రి వర్యులు భట్టి విక్రమార్క,ఐటీ శాఖ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు సహకారంతో సప్తగిరి కాలనీతో పాటు, రామగుండం నియోజకవర్గం లో డ్రైనేజీ రోడ్లు పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తున్నాం అన్నారు.ఈ కార్యక్రమంలో.. పాల్గొన్న మెప్మా సంఘాల మహిళలు,ప్రతి ఒక్కరు కూడా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేసే అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కటి కూడా ప్రతి గల్లీలో గడప గడప తెలియజేసే కార్యక్రమం చేయాలి.ఎక్కడ ఎవరికి ఏ ఇబ్బందిగా జరిగినా మీ దృష్టికి వస్తే నా దృష్టికి తీసుకు రావాల్సిందిగా,నా కుటుంబ సభ్యులు మహిళలందరికీ ప్రతి ఒక్కరికి కూడా నేను కోరుతున్నాను అన్నారు.ఈ కార్యక్రమంలో.. అడిషనల్ కలెక్టర్, మున్సిపల్ ఇంచార్జ్ కమిషనర్ అరుణశ్రీ, మెప్మా మహిళలు, విద్యార్థులు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ కార్పొరేటర్లు,వివిధ విభగల అధ్యక్షులు తదితరులు ఉన్నారు.

# మోతే శారద కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం

### - అందజేసిన వేలేరు మాజీ ఉపసర్పంచ్ సద్దాంహుస్సేన్




వేలేరు జులై 18(నిజం న్యూస్ )హన్మకొండ జిల్లా వేలేరు మండల కేంద్రంలోని 13వ వార్డుకు చెందిన శారద ఇటీవల మరణించగా ఆ యొక్క నిరుపేద కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియచేసి ఈ రోజు బాధితకుటుంబానికి 50కిలోల బియ్యం బస్తాను అందజేసి కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చిన వేలేరు మాజీ ఉపసర్పంచ్ సద్దాంహుస్సేన్ వారితోపాటు ఈ పరామర్శలో మాజీ వార్డు మెంబర్ బైరి అనిల్, మండల యూత్ కాంగ్రెస్ అద్యక్షులు గంగుల రణధీర్ రెడ్డి,అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు అక్కల ప్రశాంత్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అక్కల శంకర్, జోగు మల్లయ్య, కుర్సాపెల్లి అజయ్, గొర్రె నవీన్, కూరపాటి శ్రీకాంత్, రాకేష్, కుల సంఘ పెద్దలు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# నూతన సూపర్ డీలక్స్ బస్సులు ప్రారంభం

### - సూర్యాపేట నుండి హైదరాబాద్




నకిరేకల్ జులై 18( నిజం చెపుతాం )సూర్యాపేట డిపో నుండి హైదరాబాద్ కు డీలక్స్ బస్సులుప్రారంభించడం జరిగింది ఇట్టి బస్సులు ఉదయం 6:40 నుండి రాత్రి 9 గంటల 10 నిమిషాల వరకు ప్రతి గంటకు ఒక బస్సు చొప్పున మొత్తం 15 ట్రిప్పులు నడుపుతున్నామని ఈ సర్వీసులు సూర్యాపేట నుండి నాన్ స్టాప్ మరియు సూపర్ ఫాస్ట్ సర్వీసులుగా నడపబడుతున్నాయని నకిరేకల్ ప్రయాణికులు ఈ సర్వీస్ లను వినియోగించుకోవాలని సూర్యాపేట డిపో మేనేజర్ శ్రీ.జి.లక్ష్మీనారాయణ ప్రకటనలో తెలిపినారు.నాన్ స్టాప్‌డీలక్స్‌బస్సులవేళలునకిరేకల్‌నుండిహైదరాబాద్‌కుబస్సువేళలు:06.40,07.40,08.40,09.40,10.40,11.40,12.40,14.40,15.40,16.40,17.40,18.10,19.10,20.10,21.10హైదరాబాదు నుండి నకిరేకల్ కు వెళ్ళు బస్సు వేళలు :05.10,06.10,07.10,09.40,10.40,11.40,12.40,13.40,14.40,15.40,17.40,18.40,19.40,20.40,21.10 నకిరేకల్ బస్ స్టేషన్ లో సోమవారం నుండి శుక్రవారం వరకు ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు వికలాంగులకు, విద్యార్థులకు బస్ పాసులు మరియు మంత్లీ సీజన్ పాసులు ఇవ్వబడును

# అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ డిగ్రీ ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల



ఆలేరు జూలై 19 (నిజం చెపుతాం) డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ 2025%-%26 విద్యాసంవత్సరానికి గాను డిగ్రీ కోర్సుల్లో (బి.ఏ,బి.కామ్,బి.ఎస్సీ) ప్రవేశానికి అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్టడీ సెంటర్ ప్రిన్సిపాల్ జె.రాజారామ్ మరియు కో-ఆర్డినేటర్ ఎస్.జ్యోతి శుక్రవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు.అభ్యర్థులు ఆగస్టు 13వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.డిగ్రీ సెకండ్ ఇయర్ మరియు థర్డ్ ఇయర్ విద్యార్థులు తమ ట్యూషన్ ఫీజును కూడా అదే తేదీ వరకూ చెల్లించవచ్చని పేర్కొన్నారు.మరిన్ని వివరాలకు స్టడీ సెంటర్ ఇంచార్జి కే. ఉపేంద్ర సెల్: 9550633401 ను సంప్రదించాలని కోరారు.

# వెంకటాపురం-అలుబాక రహదారి ధ్వంసం

### - మరమ్మతులకు వెంటనే చర్యలు తీసుకోవాలని టీడీపీ డిమాండ్



భద్రాచలం జూలై 18(నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెంజిల్లా:రాళ్లవాగు బ్రిడ్జి మరమ్మత్తుల వలన వెంకటాపురం నుండి అలుబాక వరకు రహదారిపై ఇసుక లారీలు తిరగడం వలన పెద్ద పెద్ద గుంతలు ఏర్పడినట్లు తెలుగుదేశం పార్టీ నేతలు తెలిపారు. ఈ గుంతల కారణంగా అంబులెన్స్‌లు, బస్సులు వంటి రవాణా వాహనాలు కూడా రోడ్డు మీద సాగలేని పరిస్థితి ఏర్పడిందని, రహదారి పూర్తిగా ధ్వంసమైందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్న నేపథ్యంలో, రహదారి మరమ్మతులకు వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ భద్రాచలం తెలుగుదేశం పార్టీ నాయకులు సబ్ కలెక్టర్ కార్యాలయం నందు ఏఓ కు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు తాళ్లూరి చిట్టిబాబు, తెలుగుదేశం పార్టీ నాయకులు కొడాలి శ్రీనివాస్,కంభంపాటి సురేష్ కుమార్, కుంచాల రాజారాం, కొడాలి చంటి,రేపాక రాంబాబు,అబ్బినేని శ్రీనివాస్, కొండవీటి అశోక్, కానమిల్లి రాఘవ, వెంకటాపురం తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కొనే బాలమురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల్లో , కళాశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలి.

### - డీఈవో,ఎంఈ ఓ,టీచర్స్,లెక్చరర్స్ పోస్టులను భర్తీ చేయాలి.
### - పి.డి.ఎస్.యు,ఆధ్వర్యంలో నిరసనభద్రాచలం




భద్రాచలం జులై 18(నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:ప్రభుత్వ పాఠశాలలో సమస్యలను పరిష్కరించకుండా చేపట్టిన బడిబాట కార్యక్రమంతో విద్యా లక్ష్యాలు నెరవేరకుండా ప్రభుత్వ విద్య విధ్వంసానికి గురవుతుందని పి డి యస్ యూ రాష్ట్ర కమిటీ సభ్యులు మునిగేలా శివ ప్రశాంత్ , దండుగుల రామ్ చరణ్ భద్రాచలం డివిజన్ అధ్యక్షులు అన్నారు. పి డి యస్ యూ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా భద్రాచలం పట్టణంలో కళాశాల, హైస్కూల్ వద్ద తమ సమస్యలు పరిష్కరించాలని శుక్రవారం విద్యార్థులు పి డి యస్ యూ భద్రాచలం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ఐదో తరగతి వరకు కేవలం ఒకే ఒక్కరు ఉపాధ్యాయులు ఉండి పాఠ్యాంశాలు బోధిస్తున్న దౌర్భాగ్య పరిస్థితి ఉందని ఇద్దరు మాత్రమే టీచర్లు ఉన్న పాఠశాలు అనేక ఉన్నాయని వారు తెలిపారు. మూత్ర శాలలు,మరుగుదొడ్లు ఉపయోగాలు లేని పాఠశాలలు,రక్షిత మంచినీళ్లు లేని పాఠశాలు,కంప్యూటర్లు లేని పాఠశాలలు ఉన్నా కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి పట్టింపు లేకుండా బడిబాట కార్యక్రమాలు నిర్వహించి చేతులు దులుపుకుంటున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలలు గడుస్తున్న విద్యాశాఖ మంత్రి లేని దుస్థితి ఉందని అంతేకాకుండా రాష్ట్రంలో 29 జిల్లాలలో డీఈఓ పోస్టులు లేవని 539 మండలాలలో ఎంఈఓ పోస్టులు కేటాయించకుండానే విద్యా సంవత్సరం ప్రారంభించారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి సంవత్సరం విద్యార్థులు లేరనే సాకుతో 2000 పాఠశాలలను మూసి వేస్తున్నారని సౌకర్యాలు కల్పించకుండా ప్రభుత్వ పాఠశాలను మూసివేస్తే ప్రభుత్వ విద్యను ఎవరు కాపాడుతారని అన్నారు. రాష్ట్రంలో అనేక పాఠశాలలలో విద్యార్థినీలకు టాయిలెట్ సౌకర్యం లేవని ఇంతటి దౌర్భాగ్య పరిస్థితిలో కాంగ్రెస్ పాలన ప్రజా పాలన ఏవిధంగా అవుతుందని వారు ప్రశ్నించారు. అప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని మధ్యాహ్నం భోజన పథకంలో మెనూ చార్జీలు పెంచి నాణ్యమైన భోజనాన్ని విద్యార్థులకు అందించాలని వారు డిమాండ్ చేశారు. కళాశాలలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని మంచినీటి సమస్యని తరగతు గదులని ఆధారంగా పెంచాలని వారి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంధ్య, రవళి, రామ్ చరణ్ పవన్ కళ్యాణ్ తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు బ్యాగ్స్, కాపీరైటింగ్ బుక్స్, స్టేషనరీ పంపిణీ





పాలేరు, జూలై 18 ( నిజం చెపుతాం న్యూస్ ) శుక్రవారం ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల పమ్మి లో కందుల రామకృష్ణ సహకారంతో విద్యార్థులకు బ్యాగ్స్, నోట్ బుక్స్, కాపీ రైటింగ్ బుక్స్, పెన్సిల్స్ మొదలగునవి మండల విద్యాశాఖ అధికారి డి. రమణయ్య చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ గత సంవత్సరము కూడా ప్రతి విద్యార్థికి వేయి రూపాయలు విలువచేసే వస్తువులను పాఠశాల ఉపాధ్యాయులు పి.సురేష్ ఇప్పించడం జరిగింది. ఈ సంవత్సరం కూడా పిల్లలకి అవసరమైన వస్తువులు పాఠశాలకు సహకారం అందించిన రామకృష్ణ కి మరియు సురేష్ కి మండల విద్యాశాఖ తరఫున అభినందనలు తెలియజేస్తున్నాను. మండలంలో మీ పాఠశాల విద్యార్థులు నమోదు పెరగటం ఆనందంగా ఉందని పాఠశాల ఉపాధ్యాయులందరినీ అభినందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.సురేష్ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధి కోసం ఉపాధ్యాయులందరం కృషి చేస్తున్నామని, ప్రతి విద్యార్థికి నాలుగు వందల రూపాయలు విలువచేసే స్కూల్ బ్యాగ్, వంద రూపాయలు విలువగల స్టేషనరీ కిట్, కాపీరైటింగ్ బుక్స్ ఇస్తున్నామని తెలియజేశారు. పాఠశాల వాల్ రేటింగ్స్ కోసంరూ. 10,000/- లు అందించిన ఉపాధ్యాయులు పమ్మి గ్రామ కాపురస్తుడు పంబ రమేష్ కి ,రూ.5000 అందించిన ఏలూరు హనుమంతరావు కి,రూ.3000 వడ్డే వెంకట నారాయణ కి అభినందనలు తెలియజేస్తున్నాం.ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రెటరీ రాధిక , గ్రామ పెద్దలు ఏలూరు హనుమంతరావు, వడ్డే వెంకటనారాయణ,పంబ రమేష్, పాఠశాల ఉపాధ్యాయులు యం. షర్మిల, జీవి రమణారెడ్డి, టీ. నాగలక్ష్మి, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# చంద్రబాబు, రేవంత్ రెడ్డి చర్చించుకుంటే తప్పేముంది?

చంద్రబాబు, రేవంత్ రెడ్డి రెండు రాష్ట్రాలకు ముఖ్యమంత్రులని.... ఇద్దరూ కూర్చొని ఇరు రాష్ట్రాల సమస్యలపై చర్చించుకుంటే తప్పేముందని తెలంగాణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ది ఫామ్ హౌస్ పాలన అని.... రేవంత్ రెడ్డిది ప్రజాపాలన అని చెప్పారు. తెలంగాణ హక్కుల కోసమే రేవంత్ రెడ్డి, మంత్రులు ఢిల్లీకి వెళుతున్నారని అన్నారు. చంద్రబాబు, రేవంత్ ఢిల్లీలో ఏం మాట్లాడుకున్నారో బీఆర్ఎస్ నేతలకు కనిపించలేదా? కళ్లు దొబ్బాయా? అని ప్రశ్నించారు. బావబామ్మర్దులది పనికిమాలిన ఏడుపు అని మండిపడ్డారు.

# సీజనల్ లో వచ్చే వ్యాధులపై ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు

## - మండల వైద్యాధికారి డాక్టర్. అంకం అరుణాదేవి



పాలేరు, జూలై 18 ( నిజం చెపుతాం న్యూస్)శుక్రవారం ముదిగొండ మండలం లో ప్రత్యేక వైద్య శిబిరాలుసువర్ణపురం,పమ్మిమాదాపురం లలో ఆరోగ్య శిబిరాలు మరియు వీటితో పటు ప్రతి గ్రామములో ఈరోజు డ్రైడే, ఫ్రైడే నిర్వాహించారు.గ్రామములో జిల్లా వైద్య ఆరోగ్యాశాఖధికారి ఆదేశాల మేరకు మండల వైద్యాధికారి డాక్టర్ అంకం అరుణాదేవి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు.ఈ వైద్య శిబిరాల నందు గ్రామ ప్రజలు చిరు వ్యాధులకు చికిత్స చేయించుకొని సంబంధిత మందులు తీసుకోవడం జరిగినది.అనంతరం ప్రజలకు సీజన్లో వచ్చు వ్యాధులపైన అవగాహనా సదస్సు ఏర్పాటు చేశారు.డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా సంబంధిత వ్యాధుల రాకుండ ఎలా జాగ్రత్త లు, పరిశుభ్రత గురించి వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిహెచ్వో మధుసూదనరావు, సూపర్ వైజర్ లత, ఏ యన్ మ్ స్. కృష్ణమణి, రత్నకుమారి, పద్మావతి, హేమలత, ఎం ఎల్ హెచ్ పి ప్రవీణ్,ఆశా కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వికాస్ తరంగణి వారి ఆధ్వర్యంలో రక్తదాన కార్యక్రమం



హుజూర్ నగర్ జులై 18 నిజం చెపుతాం న్యూస్ హుజూర్నగర్ పట్టణ ఉన్నటువంటి టౌన్ హాల్లో వికాస్ తరంగణి వారి ఆధ్వర్యంలో బ్లడ్ డొనేషన్ క్యాంపు ఏర్పాటు చేయనైనది పట్టణ ప్రజలు వచ్చి స్వచ్ఛందంగా బ్లడ్ ఇచ్చారు తల సేమియా సంస్థ ఖమ్మం ఈ కార్యక్రమంలో పాల్గొన్న వికాస తరంగిణి సంస్థ అధ్యక్షురాలు కొత్త కళావతి తమన సుజాత వంకాయల పద్మావతి కొట్టు ముత్తు సోమలక్ష్మి గర్రె భారతమ్మ కామిశెట్టి స్వామి కళావతి ఆరేటి వెంకటలక్ష్మి ఓరుగంటి నాగేశ్వరరావు ఇందిర ధూళిపాళ పాల రామకృష్ణ ప్రసాదుపపో లిశెట్టి వెంకటేశ్వర్లు పోలిశెట్టి నరసింహారావు కాలంగి లత స్వర్లకుంట రేణుక తదితరులుపాల్గొన్నారు

# గ్రీన్ భద్రాద్రి మొట్ట మొదటి మహిళా అధ్యక్షురాలిగా చిట్టే లలిత ఏకగ్రీవ ఎన్నిక



భద్రాచలం జులై 18(నిజంచెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:రెడ్ క్రాస్ బిల్డింగ్ నందు ప్రతిష్టాత్మక గ్రీన్ భద్రాద్రి 2025-2026 సంవత్సరానికి గాను నూతన అధ్యక్షురాలిగా చిట్టే లలిత, ప్రధాన కార్యదర్శిగా లకావత్ వెంకటేశ్వర్లు (ఎల్. వి ), కోశాధికారిగా పూసం రవికుమారి, వైస్ ప్రెసిడెంట్లుగా సుబ్రహ్మణ్యం, తుమ్మల రాణి, కో ఆర్డినేటర్ గా లాయర్ పామరాజు తిరుమలరావు, జాయింట్ సెక్రటరీగా కమ్మ వాణిరామ్ లను ఏకగ్రీవంగా ఎంపిక చేయటం జరిగింది.తనని అధ్యక్షురాలుగా నియమించిన సంస్థ పెద్దలకి కృతజ్ఞతలు తెలుపుతూ, గ్రీన్ భద్రాద్రి ఆశయాలను ముందుకు తీసుకొని వెళ్తానని, భద్రాచలం పట్టణాన్ని క్లీన్ అండ్ గ్రీన్ గా తీర్చి దిద్దటానికి తనవంతు కృషి చేస్తానని నూతన అధ్యక్షురాలు చిట్టే లలిత అన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఫౌండర్ యేగి సూర్యనారాయణ, మాజీ అధ్యక్షులు పల్లింటి దేశప్ప,బోనాల నాగ సూర్యనారాయణ, కామిశెట్టి కృష్ణార్జునరావు,ఎ. ఉమాశంకర్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీమంత్రి జగదీష్ రెడ్డి జన్మదిన వేడుకలు



హుజూర్ నగర్ జులై 18 నిజం చెపుతాం న్యూస్ హుజూర్నగర్ నియోజకవర్గ కేంద్రంలో మాజీ జెడ్పిటిసి కొప్పుల సైదిరెడ్డి మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు పట్టణ ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ అమర్ గౌడ్ ల ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమ శిఖరం మాజీ మంత్రి వర్యులు సూర్యపేట శాసనసభ్యుడు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని హుజూర్నగర్ లోని కనకదుర్గ అమ్మవారి దేవాలయంలో వారి పేరున ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు అనంతరం పాత బస్టాండ్ దగ్గర అమరవీరుల స్తూపం సెంటర్ లో కేక్ కట్ చేసి జగదీష్ రెడ్డి గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు తర్వాత ప్రభుత్వా ఏరియా ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్ పండ్లు పంపిణీ చేసినారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రజల చిరకాల స్వప్నమైన తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో స్వరాష్ట్ర సాధనే లక్ష్యంగా ఉద్యమమే ఊపిరిగా ఉమ్మడి నల్లగొండ జిల్లా ఉద్యమ నిర్మాణంలో పనిచేశారన్నారు అనంతరం ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో 10 సంవత్సరాలు మంత్రిగా ఉండి 4వేల మెగా వాట్స్ సామర్థ్యం గల యాదాద్రి పవర్ ప్లాంటు పరిపాలన కేంద్రీకరణలో భాగంగా యాదాద్రి భువనగిరి సూర్యాపేట నూతన జిల్లాల ఏర్పాటు మూడు జిల్లాల్లో మెడికల్ కళాశాల ఏర్పాటు యాదాద్రి ఆలయ పునర్నిర్మాణం కొత్త జిల్లాల్లో నూతన కలెక్టరేట్లు ఎస్పీ ఆఫీసులు గురుకుల పాఠశాలలు, కళాశాలలు ఏర్పాటు చేయడంతో పాటు ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రజలను పట్టిపీడిస్తున్న ఫ్లోరిన్ భూతాన్ని తరిమి వేయడానికి ఇంటింటికి కృష్ణా జలాలను అందించడం ద్వారా వారిలో ఉన్న గొప్ప మానవీయ కోణాన్ని యావత్ తెలంగాణ సమాజం అభినందించిందన్నారు కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలను జిల్లాకు తీసుక వచ్చి తుంగతుర్తి సూర్యపేట కోదాడ నియోజకవర్గాలకు సాగునీరు అందించి జిల్లాలో రెండు లక్షల 50 వేల ఎకరాల కొత్త ఆయకట్టును సాగులోకి తెచ్చి తెలంగాణ రాష్ట్రంలోనే ఉమ్మడి నల్లగొండ జిల్లాను తెలంగాణ ధాన్యాగారంగా మార్చిన ఘనత జగదీష్ రెడ్డి దక్కుతుందన్నారు అంతేకాక సూర్యాపేట జిల్లా కేంద్రాన్ని ఊహించని విధంగా అభివృద్ధి చేసి ప్రజల జీవన ప్రమాణ స్థాయిని పెంచారు అన్నారు 2023లో బిఆర్ఎస్ పార్టీ అధికారం కోల్పోయిన సూర్యాపేట నుండి ముచ్చటగా మూడోసారి ఎమ్మెల్యేగా గెలిచి హ్యాట్రిక్ సాధించడమే గాక ఉమ్మడి నల్లగొండ జిల్లా పార్టీకి పెద్దదిక్కుగా నాటి ఉద్యమ సమయం నుండి నేటి ప్రతిపక్ష పార్టీ వరకు పార్టీ క్యాడర్ ను నాయకులను కంటికి రెప్పలా కాపాడుకుంటున్నారు అన్నారు రానున్న రోజుల్లో జగదీశ్ రెడ్డి ఆయురారోగ్యాలతోని ఉండాలని కోరుకుంటున్నామన్నారు ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ కే.ఎల్.ఎన్ రెడ్డి బిఆర్ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి సయ్యద్ అబ్దుల్ నబీ సారెడ్డి భాస్కర్ రెడ్డి మాజీ సర్పంచులు అన్నెం శిరీష కొండారెడ్డి గుజ్జుల సుజాత అంజిరెడ్డి కీత జయమ్మ ధన మూర్తి గల్లా సైదులు అద్దంకి సైదీశ్వరరావు షేక్ అలీ పల్లె నాగిరెడ్డి మాజీ పిఏసిఎస్ చైర్మన్ కామిశెట్టి వెంకటేశ్వర్లు రెక్కల శాంబిరెడ్డి రామిశెట్టి రాము పారేపల్లి నరసింహారావు మండల నాయకులు సామల మట్టారెడ్డి తోట బిక్షం మల్లెపల్లి నరసింహారావు కాసర్ల నాగేశ్వరరావు సాతులూరు వెంకటేశ్వర్లు లక్క వెంకన్న పంగ నరసింహారావు చంద్రగిరి రాము గిన్ రెడ్డి వెంకట్ రెడ్డి మేరుగా గురవయ్య రవీందర్ అల్వాల తమ్మిశెట్టి జయరా%ఎ% నరేష్ చంటి వసంత్ కొరివిరయ్య సత్యనారాయణ రాజశేఖర్ వెంకటేష్ నాగరాజు దుండిగల్ మల్లేష్ చామకూర అంజి ,భాస్కర్ తోరక నరసింహారావు పల్లె సంతోష్ రెడ్డి వినాయక రావు భూతం గిరి ఎస్కే సైదా రాము మహేష్ దుర్గ ప్రసాద్ వేముల అఖిల్ యూత్ నాయకులు సుందరయ్య భాస్కర్ రెడ్డి కృష్ణమోహన్ గండు సైదులు మాడుగుల పరశురాం నాగరాజు దగడు గోపి లోకేష్ బాబు దుగ్గి నరసింహారావు రాము చడపంగు వెంకటేశ్వర్లు సీతారాం రెడ్డి ఎండి ముజీబ్ రమేష్ సుధీర్ రెడ్డి ఉదయ్ భాస్కర్ మహమ్మద్ ఆకుల పుల్లయ్యసుందర్ దశరథ వంశీ రత్నశ్రీ రహిమా బేగం పెద్ద పుష్ప ఉష ప్రతి కంతం భారతి జూలకంటి రామలక్ష్మమ్మ లక్ష్మి నాగమణి భవాని తదితరులు పాల్గొన్నారు

# భద్రాద్రిలో మాదకద్రవ్యాలను నిర్మూలించాలి..

## - శివారు కాలనీలలో పోలీసు నిఘా పెంచాలి
## - డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో పట్టణ ఎస్ఐకి వినతి పత్రం



భద్రాచలం జులై 18 ( నిజం చెపుతాం న్యూస్ )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం యువకుల జీవితాలను నాశనం చేస్తున్న మాదక ద్రవ్యాలను నిర్మూలించాలని పట్టణ వ్యాప్తంగా శివారు కాలనీలలో పోలీస్ నిఘా పెంచి అసాంఘిక కార్యక్రమాలకు చెక్ పెట్టాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణ ఎస్సై సతీష్ కుమార్ కి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఆది సతీష్ బాబులు మాట్లాడుతూ నాలుగు రాష్ట్రాలకు భద్రాచలం సరిహద్దు కేంద్రంగా ఉండటంతో చతిస్గడ్ ఒడిస్సా రాష్ట్రాల నుండి గంజాయి విపరీతంగా రవాణా జరుగుతుందని ఈ నేపథ్యంలో పట్టణంలో యువకులు, విద్యార్థులు సైతం గంజాయి కి అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గంజాయి అక్రమ మద్యం ప్రభావంతో యువత శనికి ఆవేశంలో హత్యలు దొంగతనాలకు పాల్పడుతున్నారని ఇటీవల జరిగిన ఘటనలే వాటికి ప్రత్యక్ష నిర్దర్శనమని అన్నారు. అంతేకాకుండా పట్టణవ్యాప్తంగా శివారు కాలనీలలో రాత్రి సమయాలలో యువకులు, గుంపులు గుంపులుగా చేరి మద్యం సేవిస్తూ గొడవలకు దిగుతున్నారని దీనివల్ల శాంతిభద్రతలు లోపించి అసాంఘిక కార్యక్రమాలు రోజురోజుకి పెరిగిపోతున్నాయని శివారు కాలనీలలో పోలీస్ పెట్రోలింగ్ పెంచాలని కోరారు. డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులకు యువకులకు భవిష్యత్తులో మాదకద్రవ్యాల నిర్మూలన కొరకు సెమినర్లు సదస్సులు నిర్వహిస్తామని అన్నారు. అనంతరం డివైఎఫ్ఐ బృందం నుండి వినతి పత్రం స్వీకరించిన పట్టణ ఎస్సై సతీష్ కుమార్ మాట్లాడుతూ ఇప్పటికే అనుమాన స్పందన ప్రాంతాలపై పోలీసునిగా పెంచామని రాత్రిపూట పట్టణ వ్యాప్తంగా పెట్రోలింగ్లు నిర్వహిస్తున్నామని శాంతి భద్రత పరిరక్షణ కొరకు కావలసిన అన్ని చర్యలను చేపడుతున్నామని తెలిపారు. ఇదే సందర్భంలో పోలీసులకు ప్రజా సంఘాలు స్వచ్ఛంద సంస్థలు సహకరించి యువకులు విద్యార్థులు వ్యసనాలకు బానిసలు కాకుండా ఉండేందుకు వారిని చైతన్యపరిచేందుకు కార్యక్రమాలను నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ పట్టణ ఉపాధ్యక్షులు వాకదాని మురళీకృష్ణ పోసి అజయ్ కుమార్ నాని శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# సబ్సిడీపై గడ్డి జోన్నలు...

## - మండల ఇన్చార్జి పశువైద్య అధికారి డాక్టర్ శంకర్ యాదవ్...



మాడ్గుల జులై 18 (నిజం చెపు తాం):మండల కేంద్రంలోని పశు వైద్యశాలలో 75 శాతం సబ్సిడీపై గడ్డి జొన్నలు అందుబాటులో ఉన్నాయని మండల ఇంచార్జ్ పశు వైద్య అధికారి డాక్టర్ శంకర్ యాదవ్ తెలిపారు. మండలంలోని కావలసిన పాడి రైతులు భూమి పాసుపుస్తకం,ఆధార్ కార్డ్ జిరాక్స్ కాపీలను రైతులు తమ వెంట తీసుకువచ్చి పశు వైద్యశాలలో అందజేసి గడ్డి జొన్నలు పొందగలరని మండల ఇన్ చార్జి పశువైద్య అధికారి,ఇర్విన్ పశు వైద్య అధికారి డాక్టర్ శంకర్ యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు.

# వేపలసింగారం నుండి కందిబండ వెళ్లే రహదారిని అడ్డుకున్న రైతులు





హుజూర్నగర్ మండలం జులై 18 నిజం చెపూతాం న్యూస్ (రూరల్) హుజూర్నగర్ మండలం వేపల సింగారం గ్రామపంచాయతీ పరిధిలోగల స్మశానం వాటిక నుండి కందిబండ వెళ్లే రోడ్డును సింగారం రైతుల అడ్డుకున్నారు వివరాలుకెళితే వేపల సింగారం నుండి కందిబండ రోడ్డును ప్రభుత్వం శాంక్షన్ చేయడం జరిగినది ఈ రోడ్డుకు కాంట్రాక్టర్ మట్టితోలకుండా పక్కనున్న రైతులు భూములు నాలుగు అడుగులు గుంట పెట్టి మట్టి రోడ్డుకు పోయటం ద్వారా మాకు వరి నాట్లు వేసుకునే టైం లో ఇప్పుడు ఇంత లోతు గుంట పెడితే మేము వ్యవసాయం ఏ విధంగా చేసుకోవాలి అని రైతులు వాపోతున్నారు కాంట్రాక్టు డబ్బులు శాంక్షన్ అయినా బయట నుంచి మట్టి తెచ్చుకోవాలి కానీ మా పొలం నుంచి మట్టి తీసి రోడ్డు పోసుకుంటే ఎట్లా అని రైతుల ఆందోళన చేసి ఈరోజు చేసే పనులు అడ్డుకున్నారు లక్షల లక్షల గవర్నమెంట్ శాంక్షన్ చేసిన అందులో మట్టి తెచ్చుకోవాలి కానీ రైతులు నుంచి మట్టి తీయరాదు అని అన్నారు ప్రభుత్వ అధికారులుకు ఇన్ఫర్మేషన్ ఇచ్చి పట్టించుకునే నాథుడు లేరని రైతుల ఆందోళన చెందుతున్నారు ఇప్పటికైనా ప్రభుత్వం గుర్తించి కాంట్రాక్టర్ లకు చెప్పి ఈ రోడ్డ ప్రక్కన ఉన్న వారంతా 10 కుంటలు 20 కుంటలు ఉన్న హరిజనులు కావున వారికున్న కొంత భూములో ఇప్పుడు ఆ రోడ్డుకి మట్టి తీసుకొస్తే మేము ఏ విధంగా సాగు చేసుకోవాలని ఆందోళన చెందుతున్నారు ఈ కార్యక్రమంలో ఆదూరి నాగేష్ బండారు సైదులు వడిగ వీరయ్య సుధాకర్ వెంకయ్య కోటేశ్వరరావు శ్రీను వారు కలరు

# శ్రీ శీ పోచమ్మ తల్లి చతుర్థి (4వ) వార్షికోత్సవాలు



శేరిలింగంపల్లి, జులై 18 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - శేరిలింగంపల్లి మండలం హాఫీజ్ పెట్ డివిజన్ అంబేద్కర్ నగర్ లోని శ్రీ శ్రీ నల్ల పోచమ్మ తల్లి చతుర్థి వార్షికోత్సవాలను పోచమ్మ తల్లి ఆలయ కమిటీ మరియు అంబేద్కర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ వార్షికోత్సవానికి ముఖ్య అతిథులుగా పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ, స్టాండింగ్ కమిటీ సభ్యులు శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఆలయ నిర్వహకులు ప్రత్యేక పూజలు నిర్వహించి వారికి ఆశీర్వచనాలు అందించారు . ఈ కార్యక్రమం లో బాలింగ్ గౌతమ్ గౌడ్, హేమంత్ గౌడ్, శ్రీనివాస్, కాలనీ వాసులు, నరేందర్,గోపాల్, మహేష్,కేశవ, యాదగిరి, అశోక్,రాజు, మల్లని రాజు. హైటెక్ లోకేష్, బాలేష్, శ్యామ్, నవీన్. మాణిక్ రావు, దాత్రిగౌడ్, జ్ఞానేశ్వర్, జగన్, ధనరాజ్, తదితరుల తో పాటు వివిధ కాలనీ వాసులు అమ్మ వారిని దర్శించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# బాసర అమ్మవారిని దర్శించుకున్న మంత్రి శ్రీధర్ బాబు

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో జూలై 18 (నిజం చెపుతాం)రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు శుక్రవారం ఉదయం బాసర శ్రీ జ్ఞాన సరస్వతి దేవస్థానాన్ని సందర్శించారు. కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారి సన్నిధికి వచ్చిన మంత్రికి ఆలయ అర్చకులు, అధికారులు వేద మంత్రోచ్చారణల నడుమ పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అమ్మవారి దర్శనానంతరం అర్చకులు మంత్రికి తీర్థ ప్రసాదాలను అందజేశారు. అలాగే మహంకాళి, దత్తాత్రేయ స్వామిని మంత్రి దర్శించుకున్నారు. అనంతరం వసతి గృహంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మంత్రికి నిర్మల్ పెయింటింగ్స్ చిత్రపటం బహుకరించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రభుత్వం అన్ని ఆలయాలను దశలవారీగా అభివృద్ధి చేస్తోందని, బాసర నూతన ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. మాస్టర్ ప్లాన్ అమలుపై ముఖ్యమంత్రి, దేవాదాయ శాఖ మంత్రితో చర్చించి తగిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. అంతకుముందు ఐఐఐటి



వసతి గృహంలో మంత్రి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.ఈ కార్యక్రమంలో ఎస్పీ జానకి షర్మిల, అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డీవో కోమల్ రెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు ప్రవీణ్ పాఠక్, ఈవో సుదర్శన్ రెడ్డి, దేవాదాయ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఐ.టి.డి.ఎ. ప్రాజెక్ట్ అధికారిణిని వెంటనే బదిలీ చేయాలి

**- ఐ టి డి ఎ లో దీర్ఘ కాలంగా విధులు నిర్వర్తిస్తూ అవకతవకలకు పాల్పడుతున్న ఉద్యోగులను వెంటనే వేరే ప్రాంతాలకు బదిలీ చేయాలి**

**- ఆదివాసి సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కోవ దౌలత్ రావు మొకాశి డిమాండ్**

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో జులై 18 నిజం చెపుతాంఆదివాసుల అభివృద్ధి, సంక్షేమ పథకాలు మరియు అర్హత కలిగిన నిరుద్యోగ సి.ఆర్.టి.ల నియామకాల విషయంలో ఇష్టానుసారంగా వ్యవహరించిన ఉట్నూర్ ఐ టి డి ఎ ప్రాజెక్ట్ అధికారిణిని ప్రభుత్వం వెంటనే బదిలీ చేయాలని ఆదివాసి సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కోవ దౌలత్ రావు మొకాశి డిమాండ్ చేశారు. సి ఆర్ టిల నియామకాల విషయంలో జరుగుతున్న అవకతవకల గురించి ప్రశ్నించిన ఆదివాసి సంఘాల నాయకులతో నిర్లక్ష్యంగా, బెదిరింపు ధోరణిలో మాట్లాడటం, సి ఆర్ టి ల నియామకాల విషయంలో ఇష్టానుసారంగా వ్యవహరించటం తగదన్నారు. సి ఆర్ టి నియామకాల విషయంలో నిబంధనలకు విరుద్ధంగా ఇప్పటికే ఎవరికైనా నియామక ఆదేశాలు జారీచేసి ఉంటే వాటిని వెంటనే రద్దు చేయాలని, అన్ని అర్హతలు కలిగిన నిరుద్యోగ అభ్యర్థులను మాత్రమే సి ఆర్ టిలు గా నియమించాలని, ఐ టి డి ఎ కార్యాలయంలో దీర్ఘకాలంగా విధులు నిర్వర్తిస్తూ అవకతవకలకు పాల్పడుతున్న ఉద్యోగులను వెంటనే వేరే ప్రాంతాలకు బదిలీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేని ఎడల మా ఆందోళనలను తీవ్రతరం చేయాల్సివస్తుందని ఆయన హెచ్చరించారు.

# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో జూలై 18 (నిజం చెప్పుతాం)నిర్మల్ రూరల్ మండలం రాణాపూర్ గ్రామం నుండి గంగాపూర్ తండా వరకు రూ 2.40 (రెండు కోట్ల నలభై లక్షలు) తో ఆర్ అండ్ బి బిటి రోడ్డు నిర్మాణ పనులకు బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామ్నాథ్, మాజీ ఉమ్మడి నిర్మల్ మండల పరిషత్ మాజీ అధ్యక్షులు వి సత్యనారాయణ గౌడ్, నాయకులు జమాల్, సత్యం చంద్రకాంత్, మండల అధ్యక్షులు వెంకట్ రెడ్డి, నాయకులు అనిల్, నరేందర్, వెంకట్ రావు, సుభాష్, మోహన్, లాలు రామ్, నెహ్రూ, అంబాజీ, శ్రావణ్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

**బాడ్మింటన్ పోటీలను ప్రారంబించిన ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి, ఎంపీ గోడం నగేష్...**

నిర్మల్ జిల్లా కేంద్రంలో యోనెక్స్ సన్ రైస్ 11%ష్ట్ర% తెలంగాణ



స్టేట్ జూనియర్ బాడ్మింటన్ ఛాంపియన్ షిప్ 2025 పోటీలను బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి, ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్ లు ప్రారంబించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు రావుల రాంనాథ్, ఉమ్మడి నిర్మల్ మండల పరిషత్ అధ్యక్షులు వి సత్యనారాయణ గౌడ్, జిల్లా బీజేపీ అధ్యక్షులు రితేష్ రాథోడ్, జిల్లా, పట్టణ, మండల నాయకులు, కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**జి ఎన్ ఆర్ కాలనీలో పర్యటించిన ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి....**

నిర్మల్ పట్టణంలోని జి ఎన్ ఆర్ కాలనీలో బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి పర్యటించారు. ప్రతీ సంవత్సరం వర్షాకాలంలో ప్రజలు వరద ముంపుతో భయాందోళనకు గురవుతుండటంతో, ముందస్తుగానే ముంపు ప్రభావిత ప్రాంతమైన కాలనీలో ఎన్ డి ఆర్ ఎస్ సిబ్బందితో ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. అనంతరం అధికారులను ఆదేశించి ముంపునకు కారణమైన కాలువ పునరుద్ధన పనులు వేగవంతం చేసి వరద సమస్య పరిష్కారం దిశగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు అధికారులు, కార్యకర్తలు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# కారు దిగి చెయ్యి పట్టుకున్న చైర్మన్

జడ్చర్ల జులై 18 (నిజం చెపుతాం) మున్సిపాలిటీలో అనూహ్య రాజకీయ పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఇప్పటి వరకు బీఆర్ఎస్ ఆధీనంలో కొనసాగిన మున్సిపాలిటీ పాలకవర్గంలో కీలక నాయకులు పార్టీకి వీడ్కోలు పలికేందుకు సిద్ధమయ్యారు. మున్సిపల్ చైర్పర్సన్ కోనేటి పుష్పలత, బీఆర్ఎస్ కౌన్సిలర్ గుండు ఉమాదేవి , బీజేపీకి చెందిన లలితా నాగరాజు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. శుక్రవారం ఉదయం ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి సమక్షంలో వారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసానికి చేరుకున్నారు.సీఎం స్వయంగా వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. గత మున్సిపల్ ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో విజయం సాధించిన బీఆర్ఎస్ మున్సిపల్ పీఠాన్ని కైవసం చేసుకుంది. అయితే గత అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటమి తర్వాత జడ్చర్ల మున్సిపాలిటీ రాజకీయాల్లో మార్పులు ప్రారంభమయ్యాయి. లక్ష్మి రవీందర్ చైర్పర్సన్ పదవికి వైదొలిగిన తర్వాత, మాజీ మంత్రి లక్ష్మారెడ్డి సలహాల మేరకు కోనేటి పుష్పలత ఆ స్థానానికి ఎంపికయ్యారు.ఇతర పార్టీల నాయకులను కాంగ్రెస్లోకి చేర్చుకునే ప్రసక్తే లేదని ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి ముందుగా స్పష్టం



చేసినా, తాజా పరిణామాలు ఆ మాటలకు విరుద్ధంగా ఉండటం గమనార్హం. చైర్పర్సన్ సహా ఇద్దరు కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న దృశ్యం ఇప్పుడు జడ్చర్లలో హాట్ టాపిక్గా మారింది.కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు మినాజ్, కౌన్సిలర్లు చైతన్య చౌహన్ కుమ్మరి రాజు రమేష్ రహీం నాయకులు గంట వంశీధర్ రెడ్డి ఫహద్ వంశి చారి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

# అభివృద్ధి కోసమే పార్టీ మారాం : మున్సిపల్ చైర్ పర్సన్ పుష్పలత

జడ్చర్ల జులై18, (నిజం చెపుతాం)మున్సిపాలిటీ ప్రజల ఆకాంక్ష, అభివృద్ధి కోసమే పార్టీ మారాను అని మున్సిపల్ చైర్ పర్సన్ పుష్పలత, కౌన్సిలర్లు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి సమక్షంలో పార్టీలో చేరిన అనంతరం ఆమె మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పారదర్శకత, పరిపాలన దక్షత పట్ల నమ్మకం కుదిరి పార్టీ మారేందుకు నిర్ణయం తీసుకున్నట్లు మున్సిపల్ చైర్ పర్సన్, కౌన్సిలర్లు వెల్లడించారు.



# జర్నలిస్టుల సమస్యలను పరిష్కరిస్తాం

**- పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క**

ఉమ్మడి అదిలాబాద్ బ్యూరో జూలై 18 (నిజం చెపుతాం)రాష్ట్రంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం చేసేందుకు ప్రజా ప్రభుత్వం సిద్ధంగా ఉందని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) అన్నారు. శుక్రవారం తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ (టిఎస్ జెయు) ఆధ్వర్యంలో జర్నలిస్టుల సమస్యల పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో టిఎస్ జెయు రాష్ట్ర అధ్యక్షులు పురుషోత్తం నారగొని, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్, ఎన్ యుజె (ఐ) జాతీయ కార్యదర్శి మెరుగు చంద్రమోహన్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీలు పావుశెట్టి శ్రీనివాస్, నాగపురి నాగరాజ్, ములుగు జిల్లా అధ్యక్షులు చల్లగురుగుల రాజు, ప్రధాన కార్యదర్శి సంఘ రంజిత్ కుమార్, ఉపాధ్యక్షులు నాగపురి హరినాథ్ గౌడ్, వరంగల్ జిల్లా అధ్యక్షులు కందికొండ మోహన్, హనుమకొండ జిల్లా అధ్యక్షుడు రాము, ప్రధాన కార్యదర్శి హరికృష్ణ, జాయింట్ సెక్రెటరీ దాడి బిక్షపతి, జనగాం జిల్లా అధ్యక్షుడు యు. నరేందర్, మహబూబ్ బాద్ జిల్లా అధ్యక్షులు ఉదయ్ ధీర్, కార్యదర్శి సతీష్ చారి, భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు ఎడ్ల సంతోష్, కార్యదర్శి



దొమ్మాటి రవి, ఉపాధ్యక్షులు బండారి రాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లా సమావేశం ములుగులో జరిగింది. టిఎస్ జెయు రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శిగా మాట్ల సంపత్, కార్యవర్గ సభ్యులుగా గంద్రాతి విజయాకర్, టిఎస్ జెయు మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా తాటికొండ రజిని, ఉపాధ్యక్షురాలుగా పోచంపల్లి రజిత లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సభ్యులు ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా యూనియన్ సభ్యులు చల్లూరు మహేందర్ పెండం బిక్షపతి, ధనుంజయ్, రాము తదితరులు పాల్గొన్నారు.

# బామ్ని లో ఫ్రైడే...డ్రైడే

లోకేశ్వరం,జులై 18 (నిజం చెపుతాం ) లోకేశ్వరం మండలంలోని బామ్ని కే గ్రామంలో ప్రతి శుక్రవారం గ్రామ అధికారులు అంగన్వాడి టీచర్ ఫారానా,పంచాయతీ కార్యదర్శి విట్టల్ కలిసి ఫ్రైడే - డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.అలాగే శుక్రవారం దోమల వల్ల వచ్చే వ్యాధుల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. మరుగు నీరు ఎక్కడ కూడ జమ ఉండకుండా చూసుకోవాలని అన్నారు. గ్రామంలోని ప్రతి ఒకరు తమ ఇంటితో పాటు పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి సూచించారు.



# ఠాగూర్ బంగారమ్మ పార్థివదేహంపై పూల మాల వేసి నివాళులు అర్పించిన డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్

నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి జులై 18(నిజం న్యూస్) నర్సంపేట పట్టణంలో రిటైర్డ్ ప్రభుత్వ ఉపాధ్యాయులు స్వర్గీయ ఠాగూర్ ఈశ్వర్ సింగ్ సతీమణి ఠాగూర్ పెద్ద రవీందర్ సింగ్ తల్లి గారు రిటైర్డ్ ఉపాధ్యాయురాలు ఠాగూర్ బంగారమ్మ (హిందీ పండిట్) గురువారం ఉదయం పరమ పదించగా బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు మరియు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ ఆమె పార్థివదేహంపై పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం పట్టణ ఉపాధ్యక్షులు మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్, పట్టణ కార్యదర్శి గాండ్ల శ్రీనివాస్, బీసీ నాయకులు దూదిమట్ల మల్లికార్జున్ యాదవ్, రామగిరి రవి మేర, రాచకట్ల రవి, నూనె రంజిత్ కుమార్ ముదిరాజ్, పిట్టల సురేందర్ ముదిరాజ్, ఆవుల పృథ్వీరాజ్ యాదవ్, దూదిమట్ల



దూడయ్య యాదవ్, దూదిమట్ల శ్యామ్ కుమార్ యాదవ్, డ్యాగల రాజ్ కుమార్ ముదిరాజ్, తాళ్ళపెల్లి రాజ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలి

**..జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

రామగుండం జులై 18, (నిజం న్యూస్)మండలంలో నిర్మాణంలో ఉన్న పాఠశాలలను త్వరితగతిన పూర్తి చేయాలని,జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష కాల్వ శ్రీరాంపూర్ మండలంలో.. విస్తృతంగా పర్యటించారు.కాల్వ శ్రీరాంపూర్ మండలం అంకంపల్లి గ్రామంలోని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు,అంగన్వాడీ కేంద్రం, మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల,మడిపల్లి గ్రామంలోని ఎంపిపిఎస్, నిర్మాణంలో ఉన్న ప్రాథమికోన్నత పాఠశాల,ఉషన్నపల్లి గ్రామంలోని నిర్మాణంలో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, మెట్లపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,కిష్టంపేట గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల,మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం లను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ,అంకంపల్లి గ్రామంలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేసుకోవాలని,ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అవసరమైన సంపూర్ణ సహకారం అధికారులు అందించాలని కలెక్టర్ సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి వివరాలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు. మడిపల్లి,ఉషన్నపల్లి గ్రామాలలో నిర్మాణంలో ఉన్న పాఠశాలల పనులు త్వరగా పూర్తిచేసి విద్యార్థులకు



అందుబాటులోకి తీసుకొని రావాలని కలెక్టర్ పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.మడిపల్లి పాఠశాలలో ప్రహరీ గోడ,గ్రౌండ్ లెవెలింగ్ పనులు కూడా చేపట్టాలని కలెక్టర్ సూచించారు. అనంతరం మొట్లపల్లిలోని జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల ఆవరణలో జిల్లా కలెక్టర్ మొక్కను నాటారు.కాల్వ శ్రీరాంపూర్ మండల పరిధిలో పారిశుధ్య నిర్వహణ మరింత మెరుగ్గా అమలు చేయాలని, ముఖ్యంగా పాఠశాల ప్రాంగణం పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలని కలెక్టర్ మండల పంచాయతీ అధికారికి ఆదేశాలు జారీ చేశారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట కాల్వ శ్రీరాంపూర్ ఎంపీడీవో పూర్ణ చందర్ రావు,మండల పంచాయతీ అధికారి ఆరిఫ్,పంచాయతీరాజ్ ఏఈ శ్రవణ్,మండల విద్యాశాఖ అధికారి మహేష్,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి రాష్ట్ర అధ్యక్షుని సన్మానించిన ఎంబి బాలకృష్ణ

జడ్చర్ల జూలై18, (నిజం చెపుతాం) భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావునీ బిజెపి రాష్ట్ర కార్యాలయంలో కిసాన్ మోర్చ రాష్ట్ర ఉపాధ్య క్షులు యంబి బాలకృష్ణ శాలు వా కప్పి సత్కరించి కిసాన్ మోర్చా పరిస్థితి చర్చించి వివరించడం జరిగింది.ఒంటె పెదవికి నక్క ఆశపడినట్లు రాజకీయాలు ఈరోజుల్లో సరి పోవని,పాలు పోయాలంటే పాలే పోయాలి.నీళు పోయా లంటే నీళ్ళేపోయలి.కాని కృత్రి మ పాలు పోస్తే ఆరోగ్యాలు నాశనమై పోతాయన్నట్లు. పార్టీలో కొందరు కార్యకర్తలు మేక వన్నె పులుల మాదిరిగా ఫోటోలకు వాట్సాప్ లకు పరి తమై నాయకులను తప్పుతోవ పట్టిస్తున్నారని వాస్తవవిషయా లను గమనిం చాలని కోరినట్లు వివరించారు.ఈ సందర్భంగా వనపర్తి జిల్లా ఇన్చార్జిగా నియ మించి నట్లుగా తెల్పారు.



# అర్హులందరికీ రేషన్ కార్డుల మంజూరు...





## - ఉచిత బియ్యం పంపిణీ తో కడుపు నిండా తిండి తింటున్న పేదలు.మంత్రి ధనసరి సీతక్క.

ఏటూరునాగారం(ములుగు) జులై18 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:రాష్ట్రంలోని ప్రతి పేద కుటుంబానికి రేషన్ కార్డు అందించాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, ప్రతి నిరుపేద వ్యక్తి రేషన్ కార్డు పొందే హక్కు ఉందని రాష్ట్ర పంచాయతిరాజ్,గ్రామీణ అభివృద్ధి, గామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్కఅన్నారు. శుక్రవారం వెంకటాపూర్ మండలం లక్ష్మీదేవి పేటగ్రామ పంచాయతీ లో రాష్ట్ర పంచాయతిరాజ్, గ్రామీణ అభివృద్ధి, గామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్., మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో కలసి రేషన్ కార్డు పత్రాలను లబ్ధిదారులకు అందచేశారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా సంక్షేమం కోసమే ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని, ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి రాష్ట్రంలో అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపట్టడమే కాకుండా నూతన పథకాలకు శ్రీకారం చుట్టారని తెలిపారు.రేషన్ కార్డులు మంజూరు కోసం గతంలో జరిగిన ప్రజా పాలన కార్యక్రమంలో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల దరఖాస్తులను పరిశీలించి పూర్తి చేయడం జరిగిందని, నేడు అర్హులైన వారందరికీ నూతన్ రేషన్ కార్డులను పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు.జిల్లాలో 222 రేషన్ దుకాణాల ద్వారా బియ్యం పంపిణీ కార్యక్రమం దిగ్విజయంగా జిల్లా యంత్రాంగం పూర్తి చేసిందని సంబంధిత అధికారులనుఅభినందించారు. సన్న బియ్యం ఉచితంగా పంపిణీ చేయడంతో కడుపునిండా తిండి తిని కంటి నిండా నిద్రపోతున్నారని హర్షం వ్యక్తం చేశారు. మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేయడానికి పలు వ్యాపారాల్లో అవకాశం కల్పిస్తూ మహిళా గ్రూపు సంఘాలకు ప్రభుత్వం 26 వేల కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలను అందజేసిందని, పేదలకు సంక్షేమ ఫలాలు అందించడమే కాకుండా నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని వివరించారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కానీ నిరుపేదలు ఎవరు నిరాశ చెందవద్దని విడతల వారీగా నిరుపేదలకు ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ ఫలాలను చూసి ఓర్వలేక కొందరు రాజకీయం చేస్తున్నరని, గత పది సంవత్సరాల కాలంలో కెసిఆర్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేసిందని తెలిపారు. రానున్న రోజులలో సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతూ అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తామని అన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని తొమ్మిది మండలాల్లోనీ నిరుపేదలు దరఖాస్తు చేసుకోగా వాటిని పరిశీలించి 6 వేల 207 కొత్త కార్డులను, 20 వేల 609 కార్డులో కుటుంబ సభ్యుల చేర్చడం జరిగినదని, అర్హులకు నూతన కార్డులను పంపిణీ చేయడానికి జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందని తెలిపారు. జిల్లాలో మొత్తం 97వేల 634 రేషన్ కార్డులు ఉండగా వారందరికీ మూడు నెలల సన్న బియ్యాన్ని సరఫరా చేయడం జరిగిందని అన్నారు.అంతకుముందు వెంకటాపూర్ మండలం జవహర్ నగర్ గ్రామంలోని ఎస్సీ కాలనీలో కోటి 25 లక్షల రూపాయలతో ఏర్పాటు చేసిన అంతర్గత సిసి రోడ్లకు డ్రైనేజీలను మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవిచంద్రలతో కలిసి ప్రారంభించారు. అనంతరం లక్ష్మీదేవి పేట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణం లో 5 లక్షల నిధులతో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ ను మంత్రి ప్రారంభించారు.బూర్గుపేట మారేడుగొండ చెరువు నుండి నీటి విడుదలను చేశారు.అడవి రంగాపూర్ గ్రామంలో 3.5 కోట్ల అంచనా వ్యయం తో నిర్మించనున్న 33/11 కె వి విద్యుత్ ఉపకేంద్రం ను శంకుస్థాపన చేశారుఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, డి సి ఎస్ ఓ షా ఫైజల్ హుస్సేని, డి ఎం డి సి ఎస్ ఓ రాంపతి, ఎలక్ట్రిసిటీ ఎస్ ఈ మన్సూర్ నాయక్, డి ఈ నాగేశ్వర రావు, ఇరిగేషన్ ఈ ఈ జగదీశ్వర్, తహసిల్దార్ గిరి బాబు, ఎంపి డి ఓ రాజు, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, రేషన్ కార్డు లబ్ధిదారులు, రైతులు, విద్యార్థులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ఫామ్ ఆయిల్ పంటతో పెట్టుబడి తక్కువ ఆదాయం ఎక్కువ

## - రైతులందరికీ ప్రభుత్వం ఆసరా.మంత్రి సీతక్క.

ఏటూరునాగారం(ములుగు) జులై 18 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:రాష్ట్రంలోని రైతులందరికీ ప్రభుత్వం అండగా నిలిచి వివిధ పంటలు పండిస్తున్న రైతులకు గిట్టుబాటు ధర కల్పించడం జరుగుతుందని, ఫామాయిల్ పంట సాగుతో రైతు పెట్టుబడి తక్కువ పెట్టి ఎక్కువఆదాయంపొందవచ్చని రాష్ట్ర పంచాయతిరాజ్, గ్రామీణ అభివృద్ధి, గామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. శుక్రవారం గోవిందరావుపేట మండలంలోని చల్వాయి గ్రామంలో పామాయిల్ పంట సాగు చేస్తున్న రైతులకు జిల్లా కలెక్టర్ ధివాకర టిఎస్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవిచంద్ర ల తో కలిసి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ పామాయిల్ పంట సాగు చేయడానికి ప్రభుత్వం అండగా నిలుస్తుందని, పామాయిల్ పంట వేసిన పొలంలో ఇతర పంటలు వేసే అవకాశం ఉందని రెండు పంటల ద్వారా రైతుకు లబ్ధి చేకూరుతుందని అన్నారు. జిల్లాలో పండించిన పామాయిల్ గింజలను ఇతర ప్రాంతాలకు తరలించకుండా ములుగు మండలం జంగాలపల్లి గ్రామ సమీపంలో పామ్ ఆయిల్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. రైతులు సంతోషంగా ఉంటేనే రాష్ట్రం దేశంలోని ప్రజలందరూ సంతోషంగా ఉంటారని, ప్రకృతి కలుషితం కాకుండా చెట్లను కాపాడుకోవాలని తెలిపారు. గోవిందరావుపేట్ మండలంలో 70 ఎకరాలలో పామాయిల్ పంట సాగు చేయడం హర్షించదగ్గ విషయమని, ఐదు (5) ఎకరాలలో ఆయిల్ ఫామ్ సాగు చేసిన రైతు బండమీది కుమారస్వామికి శుభాభినందనలు తెలిపారు. నాలుగు(4) సంవత్సరాలు ఆయిల్ ఫామ్



తోటలు కాపాడితే 30 సంవత్సరాల వరకు స్థిరమైన ఆదాయం ప్రతినెల వస్తుందని తెలిపారు. ఆయిల్ ఫామ్ గెలలను కె ఎన్ బయోసైన్స్ కంపెనీ కొని ఒక టన్నుకు రూ.17,463/-నేరుగా రైతుల అకౌంట్లో జమ చేయడం జరుగుతుందని, వరికి ప్రత్యామ్నాయంగా ఆయిల్ ఫామ్ సాగు చేపట్టాలని రైతులను మంత్రి కోరారు.రానున్న రోజులలో రైతులను ఒప్పించి పామాయిల్ పంట సాగు చేసే విధంగా చర్యలుతీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ అధికారి, డి. సంజీవ రావు, డి ఎం డి సి ఎస్ ఓ రాంపతి, జిల్లా వ్యవసాయ అధికారి సురేష్ కుమార్, మండల వ్యవసాయ అధికారి జితేందర్ రెడ్డి, ములుగు డివిజన్ ఉద్యాన అధికారి శ్రీకాంత్ ఏటూర్ నాగారం డివిజన్ ఉద్యాన అధికారి కోపిరి లావణ్య, తహసిల్దార్ సృజన కుమార్, ఏఈఓ గోపాల్ రెడ్డి, ఆయిల్ ఫామ్ కంపెనీ ఏరియా మేనేజర్ హేమంత్ కుమార్ రెడ్డి, ఆయిల్ ఫామ్ ఫీల్డ్ స్టాఫ్హసురేష్, ప్రజా ప్రతినిధులు, ఆయిల్ ఫామ్ రైతులు, రేషన్ కార్డు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.హా

# చిన్నారుల భవిష్యత్తుకు భరోసాగా మాజీ సర్పంచ్ మానవత్వం చాటుకున్న మల్లెల రణధీర్

కొత్తగూడ మండల రిపోర్టర్ జులై 18(నిజం న్యూస్)కల్పనకే కాక, నిజంగా మానవత్వం చాటుకున్న ఘనత మాజీ సర్పంచ్ మల్లెల రణధీర్‌కు చెందుతుంది. కొత్తగూడ మండల కేంద్రంలో అంగన్వాడీ కేంద్రం లేక ఇబ్బందులు పడుతున్న చిన్నారులను చూసిన ఆయన, తమ భవిష్యత్తు కోసం ముందడుగు వేశారు.అంగన్వాడీ భవనం నిర్మాణం జరుగుతున్న తరుణంలో, చిన్నారులు విద్య, పోషణ సదుపాయాల నుంచి దూరంగా ఉండకూడదని భావించి, తన సొంత ఇంటిలో ఒక గదిని అంగన్వాడీ కేంద్రంగా వినియోగించుకోవచ్చని జినరోసిటీ తో ముందుకొచ్చారు.సంబంధిత సీడీపీఓను కలిసి%ా%“ఇంకా భవనం పూర్తవలేదు. అప్పటివరకు ఎలాంటి కిరాయి అవసరం లేదు. నా ఇంట్లో ఉన్న గదిని ఉచితంగా వాడుకోండి,” అని మల్లెల రణధీర్ తెలిపినట్లు తెలుస్తోంది.ఈ సందర్భంగా



గ్రామస్తులు మాజీ సర్పంచ్ సేవా దృక్పథాన్ని అభినందిస్తున్నారు. పిల్లల పట్ల చూపిన ఆప్యాయత, సేవా మనోభావం నిజంగా ఆదర్శప్రాయమని గ్రామ పెద్దలు ప్రశంసించారు.

# పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

## -జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్ మోతిలాల్
## -నెమిలలో ఉచిత పశువైద్య శిబిరం

రాజపేట,జూలై18(నిజంచెపుతాం)పశువుల్లో గర్భకోశ నివారణపై రైతులు కనీస అవగాహన పెంపొందించుకోవాలని జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ మోతిలాల్ అన్నారు. మండలంలోని నెమిల గ్రామంలో వెటర్నరీ మరియు పశువర్ధక శాఖ, సత్య సాయి సేవ సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు. సందర్భంగా డాక్టర్ మోతిలాల్ మాట్లాడుతూ.. పశువుల్లో గర్భకోశ వ్యాధితో వ్యాధితో పాడి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని,తగు జాగ్రత్తతో గర్భకోశ వ్యాధులను అధిగమించవచ్చునన్నారు. పశువుకు ప్రతి మూడు నెలలకోసారి పరీక్షలు చేయించాలన్నారు.వైద్య శిబిరంలో 58 పశువులకు గర్భకోశ పరీక్షలు చేసి యాంటీబయోటిక్, మందులు అందజేశారు1,235 గొర్రెలు, మేకలకు నట్టల మందు, లివర్ టానిక్ తాగించారు.ఈ కార్యక్రమంలో సత్యసాయి సేవా సంస్థ పశువైద్యాధికారి డాక్టర్ పున్నయ్య, జిల్లా పశు వైద్య సహాయ



సంచాలకులు డాక్టర్ కే.గోపి రెడ్డి, మండల పశువైద్యాధికారి డాక్టర్ ఎమ్ చంద్రారెడ్డి,డాక్టర్ రామ్ చంద్రారెడ్డి,డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ శ్రీధర్ రెడ్డి,డాక్టర్ గిరి, డాక్టర్ వెంకన్న, మదర్ డైరీ వెటర్నరీ అసిస్టెంట్ కాకల్లా ఉదయ్ కుమార్,శ్రీకాంత్,గోపాల మిత్ర కిషన్,రామచందర్ మహేష్,మరియు అభిలాష్ రెడ్డి గ్రూప్ కంపెనీ నాగరాజు, ఆయుర్వేద జోనెక్స్ కంపెనీ శ్రీశైలం, కిరణ్ రెడ్డి,నవీన్, మైక్రోలాక్స్ కంపెనీ సుమన్,కార్గిల్ కంపెనీ శ్రీకాంత్, మరియు పాడి రైతులు పాల్గొన్నారు.

# ప్రజా రవాణాకు కృషి చేసిన ఎమ్మెల్యేబీర్ల అయిలయ్య

## - బుగ్గ నవీన

ఆలేరు జూలై 19 (నిజం చెపుతాం)ప్రజా రవాణా అభివృద్ధికి కృషి చేస్తూ ప్రజల ప్రయాణ అవసరాల కోసం కీలకంగా వ్యవహరించిన ప్రభుత్వం విప్,ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య ఆదేశాల మేరకు,కూకట్ పల్లి ఆర్టీసీ డిపోకు చెందిన బస్సు జగద్గిరిగుట్ట నుండి జీడికల్ వరకు నడుపనుందని డిపో మేనేజర్ హరి వెల్లడించారు.ఈ బస్సు మార్గంలో బహుద్దూర్ పేట,మంతపురి,దిలావర్‌పూర్,ఇక్కుర్తి,శర్బనాపురం,మటూర్,అమ్మనబోలు,గోలనుకొండ లాంటి పలు గ్రామాల ద్వారా ప్రయాణం సాగనుంది.ఈ సందర్భంగా ఆలేరు మండల కాంగ్రెస్ నాయకులు బుగ్గ నవీన్ మాట్లాడుతూ మా ప్రాంత ప్రజల అవసరాల దృష్ట్యా,ఇతర ప్రాంతాలకు వెళ్లేందుకు సౌకర్యం కల్పించిన ప్రజానాయకుడు,పేదల పక్షపాతి బీర్ల అయిలయ్య కు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.అలాగే కూకట్‌పల్లి డిపో మేనేజర్ హరి కీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ



కార్యక్రమంలో డిపో సిఐ శ్రీలత, ఏడిసి సూరిబాబు,కాంగ్రెస్ నాయకులు శీల బాలకృష్ణ,జన్నే సిద్ధులు, సిరిగిరి సారయ్య, క్యాసగళ్ల రమేష్, తండా మధు, లాగ్గాని కుమార్, జల్తార్ రాజు, మటూరి రాజు,ఝాన్సీ మరియు గ్రామస్తులు సూదగాని సత్యరాజయ్య, రాజు, కందుల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# మురుగు నీరు నిల్వ లేకుండా చూసుకోవాలి

## -ఎంపీడీవో

వలిగొండ జూలై 18 (నిజం చెపుతాం)మండలంలోని అరూర్, నర్సాయిగూడెం వెంకటాపురం, గురునాథ్ పల్లి గ్రామపంచాయతీలలో ఎంపీడీవో జి.జలంధర్ రెడ్డి ఫ్రై డే డ్రై డే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంటింటికి తిరిగి పరిశుభ్రత పాటించాలని, మురుగు నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని ప్రజలకు సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల పురోగతిపై పరిశీలన చేసారు. ఇందిరమ్మ ఇండ్ల బేస్మెంట్ లెవెల్ నిర్మాణాలను త్వరగా పూర్తిచేయాలని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు తెలియజేసారు. అనంతరం అంగన్వాడీ స్కూల్ సందర్శించి వారికి సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు



రమేష్, మౌనిక, సురేష్, నరేష్, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# గొర్రెల కాపరులకు పెన్షన్ ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలి

## -కురుమ సంఘం నాయకుడు కర్రె చంద్రశేఖర్

యాదగిరిగుట్ట,జూలై18(నిజంచెపుతాం గొర్రెల కాపర్లకు పెన్షన్ మరియు రూ. 10 లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని కురుమ సంఘం నాయకులు కర్రె చంద్రశేఖర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని మల్లాపురం గ్రామంలో గొర్రెల కాపరులు పొలిమే రాజులు పండుగ పురస్కరించుకొని ఈ సందర్భంగా మాట్లాడుతూ..గత ప్రభుత్వం హయాంలో గొర్రెల కాపరులకు సబ్సిడీ ద్వారా గొర్రెలను అందించారని, కానీ ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఆ పథకాన్ని విస్మరించిందని విమర్శించారు. తెలంగాణలో కురుమ సామాజిక వర్గం లో ఏకైక కురుమ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఉన్నప్పటికీ మంత్రి పదవి ఇవ్వలేదని, అలాగే కురుమ కార్పొరేషన్ ఏర్పాటు చేయకుండా ఎన్నికలలో ఇచ్చిన హామీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం నెరవేర్చకపోవడంతో కురుమలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారని అన్నారు.50 సంవత్సరాలు నిండిన గొర్రెల కాపరులకు పెన్షన్



మరియు రూ. 10 లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పించి గొర్రెల కాపరులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో కురుమ సంఘం నాయకులు మోటే అంజయ్య, గౌడ యాదయ్య,మంగ ఐలయ్య,కర్రె బిక్షపతి,జట్టా వెంకటయ్య, కర్ర సిద్ధులు,కర్రె పాండు,కర్రె లింగం తదితరులు పాల్గొన్నారు.

# వన మహోత్సవం సందర్భంగా మొక్కల పంపిణీ



## - డ్రైడే ఫ్రైడే కార్యక్రమాలు

ఆలేరు జూలై 18 (నిజం చెపుతాం)కమిషనర్ %d% డైరెక్టర్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ఆదేశానుసారం,జిల్లా కలెక్టర్ మరియు అదనపు కలెక్టర్ సూచనల మేరకు 100 రోజుల ప్రణాళికలో భాగంగా వన మహోత్సవం నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో భాగంగా ఈరోజు 2వ వార్డులో ఇంటింటికీ మొక్కలు పంపిణీ చేయడం జరిగింది.అదే విధంగా అన్ని వార్డులలో డ్రైడే ఫ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు.పూల కుండీలు,పాడైన కూలర్లు,నీటి తొట్లు వంటి వాటిలో నీటి నిల్వ ఉండకుండా పరిసరాలను శుభ్రంగా ఉంచేందుకు ప్రజలకు అవగాహన కల్పించబడింది.నీటి నిల్వ వలన దోమల సంఖ్య పెరిగి మలేరియా,టైఫాయిడ్ వంటి వ్యాధులు వ్యాపించవచ్చని అధికారులు హెచ్చరించారు.పారిశుద్ధ్య సిబ్బందికి సబ్బులు,బట్టలు, నూనె పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బి. శ్రీనివాస్,మేనేజర్ బి.జగన్ మోహన్,సానిటరీ ఇన్స్పెక్టర్ .వెంకటేష్,ఎస్.స్వామి,ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ డి.నరసింహ,పరిపాలన విభాగం నుండి కె.కీర్తి,అలాగే వార్డ్ ఆఫీసర్లు,మున్సిపల్ ఇంజనీరింగ్,టౌన్ ప్లానింగ్,హరితహారం విభాగాల అధికారులు,మున్సిపల్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# ఎంపీడీవో గా బాధ్యతలు స్వీకరించిన గీతారెడ్డి.




తుర్కపల్లి, జూలై 18(నిజం చెపుతాం) : తుర్కపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా లెంకల గీతారెడ్డి శుక్రవారం బాధ్యతలను స్వీకరించారు. మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మూడు చింతలపల్లి మండలం నుండి తుర్కపల్లి మండలంకు బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆమెను ఎంపీడీవో కార్యాలయ అధికారులు, సిబ్బంది ఘనంగా సన్మానించారు .ఈ కార్యక్రమంలో ఎంపీఓ వెంకటేశ్వర్లు, సీనియర్ అసిస్టెంట్ ప్రవీణ్ కుమార్, జూనియర్ అసిస్టెంట్లు జహంగీర్, సంతోష్, ఈజీఎస్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, పాల్గొన్నారు

# ప్రమాదకరంగా మారిన మున్సిపల్ వాటర్ వాల్స్ రోడ్డును తవ్వారు పూడ్చడం మరిచారు





**- వెంటనే మున్సిపల్ అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని వార్డు ప్రజలు డిమాండ్ చేశారు.**
**- బి.ఆర్.ఎస్ పార్టీ**



**వార్డు అధ్యక్షులు ముస్తాల ఆనంద్**

భువనగిరి టౌన్: జూలై 18భువనగిరి మున్సిపాలిటీ లోని తారక రామా నగర్ కృషి ఐటిఐ వెనుక భాగంలో త్రాగునీటి సరఫరా కోసం మున్సిపల్ వాటర్ సప్లై సిబ్బంది,రోడ్డును సంవత్సరం క్రితం రోడ్డును అడ్డంగా తవ్వి వాటర్ సప్లై వాల్ ను పూర్తి చేశారు. రోడ్డు తవ్వి పూర్చకపోవడంతో పైపు తేలి వాహనదారులకు పాదాచారులకు,కాలనీ స్కూలుకు వెళ్లే పిల్లలకు ప్రమాదకరంగా మారింది. వార్డు ప్రజలు ఈ సమస్యపై పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన సమస్య పరిష్కరించడం లేదని వార్డు ప్రజలు వాపోతున్నారు. రోడ్లు వ్యవసాయ మార్కెట్ వైపు వెళ్లే 40 ఫీట్ రోడ్డు పక్క భాగము నుండి అర్బన్ కాలనీ ఇతర కాలనీలకు ఇండోర్ స్టేడియంలో ఉన్న వాటర్ ట్యాంకర్ నుండి నీళ్లు పోయే పైపులైన్ సీసీ రోడ్డు పగిలి ఉన్నా కానీ మున్సిపల్ అధికారులు పట్టించుకోలేని పరిస్థితుల్లో ఉన్నట్లు తెలుస్తోంది. అదే విధంగా గత ప్రభుత్వం సీసీ రోడ్లను నిర్మించినప్పటికీ వాటి ఇరువైపులా మొరము కానీ మట్టి కానీ పోయకుండా వదిలివేశారు. సీసీ రోడ్ల కింద భాగంలో వాటర్ లైన్ సీసీ రోడ్డు పగిలి పైప్ లైన్ తో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కృషి ఐటిఐ కాలేజ్ వెనుక భాగంలో నిర్మించిన ఇండ్లకు డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో చాలా ఇబ్బందులకు గురవుతున్నామని ఎన్నిసార్లు మున్సిపల్ అధికారులకు కౌన్సిలర్లకు స్థానిక రాజకీయ నాయకులకు వివరించిన కానీ పట్టించుకోలేని పరిస్థితిలో ఉన్నారు. మూడు సంవత్సరాలు గడిచిన మోరీలను నిర్మించడం లేదని వారి బాధని వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఉన్న రోడ్లు, మోరీలు శిథిలావస్థకు చేరి దుర్వాసన విరజల్లుతుందని మోరి శిథిలావస్థకు చేరుకోవడం తో దుర్వాసన లేచి దోమలు ఈగలు విపరీతంగా పుట్టుకొచ్చి అక్కడి ప్రజలు వాటి వల్ల అనారోగ్యానికి గురవుతున్నారు. ఇది ఇలా ఉందని బోరుమని అధికారులకు చెప్పుకున్నా కానీ మున్సిపల్ అధికారులు సందర్శించినప్పటికీ తగిన చర్య తక్షణమే తీసుకోకుండా ఇట్టి సమస్యని మరుగునపెట్టి ప్రజలని ఇబ్బందులకు గురి చేస్తున్నారని అక్కడి వార్డు ప్రజలు వారి సమస్యను వ్యక్తం చేశారు.

# గుడిపల్లి రిజర్వాయర్ నుండి నీటిని విడుదల చేసిన ఎంపీ,ఎమ్మెల్యేలు..





ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జులై 18 (నిజం చెపుతాం) కల్వకుర్తి ఎత్తిపోతల గుడిపల్లి రిజర్వాయర్ గేట్లను శుక్రవారం నాగర్కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లురవి ,వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి , నాగర్ కర్నూల్ శాసనసభ్యులు రాజేష్ రెడ్డి,దేవరకద్ర శాసనసభ్యులు మధుసూదన్ రెడ్డి,డి సి సి బి.అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి , మన్నేజీవన్ రెడ్డి గార్లు ఈ కార్యక్రమంలో పాల్గొని గేట్లను ఎత్తి దిగువకు నీటిని విడుదల చేశారు.ముందుగా కృష్ణ జలాలకు ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం గేట్లను ఎత్తి ఎడమ కాలువకు నీటిని విడుదల చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అన్నదాతల శ్రేయస్సు కై కృషి చేస్తుందన్నారు.కార్యక్రమంలో నీటిపారుదల శాఖ అధికారులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నిఘా నేత్రం నీడలో చందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలోని క్రిష్టంపెట్ గ్రామం...





**- నేరాల నియంత్రణ,కేసుల ఛేదనలో సీసీ కెమెరాల పాత్ర కీలకం.**
**- గ్రామాల్లో అనుమానిత వ్యక్తుల సమాచారం పోలీస్ వారికి అందించాలి.**
**- సీసీ కెమెరాల ఏర్పాటుకు గ్రామ ప్రజలు ముందుకు రావడం అభినందనీయం.**
**- జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే ఐపిఎస్...**
**-పోలీస్ స్టేషన్ పరోధిలోని క్రిష్టంపెట్ గ్రామంలో ఏర్పాటు చేసిన 09 సీసీ కెమెరాలను,పోలీస్ అధికారులు , గ్రామప్రజలు,ప్రజాప్రదినిధులతో కలసి ప్రారంభించిన జిల్లా ఎస్పీ**

చందుర్తి జులై 18(నిజం న్యూస్):గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడానికి గ్రామస్తులు ముందుకు రావడం అభినందనియమని మిగిలిన గ్రామ ప్రజలు కూడా స్వీయారక్షణ కోసం గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని జిల్లా ఎస్పీ గారు ప్రజలకు పిలుపునిచ్చారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ.... సీసీ కెమెరాల వల్ల ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని,గ్రామంలో ఏ చిన్న సంఘటన జరిగినా సీసీ కెమెరాల ద్వారా వెంటనే తెలుసుకోవచ్చని, గ్రామాల్లో సీసీ కెమెరాలు మరింత భద్రత కల్పిస్తాయని,సీసీ కెమెరాల ద్వారా ఈమధ్యకాలంలో చాలా కేసులు చేదించడం జరిగిందని తెలిపినారు. కేసుల ఛేదన సమయంలో సీసీ కెమెరాలు సాక్ష్యంగా ఉపయోగపడతాయని తెలిపారు గ్రామంలో రాత్రింబవళ్లు 24 గంటలు ప్రజలకు రక్షణగా నిలుస్తాయని, పోలీస్ స్టేషన్ పరిధిలోని సీసీ కెమెరాలు లేని గ్రామల ప్రజలు సీసీ కెమెరాలు ఏర్పాటు గురించి ముందుకు వచ్చి పోలీస్ పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు. ప్రతి ఒక్కరూ సిసి కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావడం ద్వారా నేర రహిత సమాజ నిర్మాణం సాధ్యమని ఆయన చెప్పారు. గ్రామాల్లో అనుమానంగా సంచరించే వ్యక్తుల సామాచారం, గ్రామాల్లో అసాంఘిక కార్యకలాపాల సమాచారం పోలీస్ వారికి అందించాలన్నారు. ప్రజలు యువకులు ప్రతి ఒక్కరు ట్రాఫిక్, రోడ్ భద్రత నియమ నిబంధనలు పాటించాలన్నారు. సనుగుల గ్రామంలో కల.గోవిందరాజుల స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన జిల్లా ఎస్పీ.. ఎస్పీ వెంట సి.ఐ వెంకటేశ్వర్లు, ఎస్.ఐ రమేష్, గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు,పోలీస్ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# గణితంపై పట్టు సాధించి మంచి ఫలితాలు సాధించండి





**- వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జులై 18 (నిజం చెపుతాం)విద్యార్థులు తమ లక్ష్యాలను స్పష్టంగా ఏర్పరచుకుని అందుకు అనుగుణంగా మంచి ఫలితాలను సాధించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. శుక్రవారం కలెక్టర్ పెబ్బేరు మండలంలోని జెడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడిన కలెక్టర్ గారు, గణితంపై పట్టు సాధించేందుకు సులభమైన ఫార్ములాలు, స్మార్ట్ ట్రిక్స్ నేర్చుకోవాలని సూచించారు. విద్యార్థులు తమ లక్ష్యాలను స్పష్టంగా ఏర్పరచుకుని మంచి ఫలితాలను సాధించాలని ప్రోత్సహించారు. అలాగే, విద్యాధికారులకు పాఠశాలల్లో విద్యార్థుల ప్రవేశాలను పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యార్థులకు అనుకూలమైన, ఆకర్షణీయమైన పాఠశాల వాతావరణం కల్పించాలన్నారు. అదేవిధంగా, పెబ్బేరు లోని వెనకబడిన కులాల బాలుర వసతి గృహాన్ని సందర్శించిన కలెక్టర్ అక్కడ మౌలిక వసతులను, విద్యార్థులకు కావాల్సిన సదుపాయాలను పరిశీలించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా వసతి గృహంలో అవసరమైన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ ఘని, తహసిల్దార్ మురళి, ఎంపీడీవో, ఏఎంఓ మహానంది, ఇతర అధికారులు, ఉపాధ్యాయులు, ఇతర సిబ్బంది తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# మాటల మాంత్రికుడు ఎస్వి రంగారావు 51 వ వర్ధంతి



కాకినాడ, జూలై 18 (నిజం ప్రతినిధి): దక్షిణ భారత చలనచిత్ర రంగంలో తన నటన, డైలాగ్ డెలివరీతో మాటల మాంత్రికుడు గా ప్రేక్షక మన్ననలు పొందిన గొప్ప నటుడు ఎస్వీ రంగారావు అని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ విశ్రాంతి జనరల్ మేనేజర్ ఇ%శీ%డుగల ప్రసాద్ నాయుడు పేర్కొన్నారు. రమణయ్యపేట ఏపీఐఐసీ కాలనీలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎస్ వి రంగారావు 51వ వర్ధంతి ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్వ నట చక్రవర్తి అయిన ఎస్వీ రంగారావు నటనను శాసించిన యశస్వి అని అన్నారు. మూడు దశాబ్దాల పాటు 300కు పైగా చలన చిత్రాలలో నటించారని అన్నారు. తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ తదితర భాషల్లో నటించారని అన్నారు. రావణుడు, హిరణ్యకశిపుడు, ఘటోత్కచుడు, కంసుడు, కీచకుడు, నరకాసురుడు, మాంత్రికుడు వంటి పాత్రలలో లీనమై ప్రేక్షకుల మెప్పును పొందారని అన్నారు. 1974 జూలై 18న తన 56 ఏట కాలం చేశారని ప్రసాద్ నాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, డా. శిరీష, బుద్ధరాజు సత్యనారాయణ రాజు, ఓం నమశ్శివాయ, రాయుడు త్రిమూర్తులు , అడబాల సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారి వేషధారణలో ఆకట్టుకున్న నవత స్కూల్ చిన్నారులు



**- అమ్మవారికి బోనాల సమర్పణ**
**- అమ్మవారి నృత్యాలతో మారుమోగిన చందుర్తి**

చందుర్తి జులై 18(నిజం న్యూస్):మండల కేంద్రంలోని నవత ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శుక్రవారం పోచమ్మ బోనాల ఘనంగా నిర్వహించారు. ఆషాడం మాసం బోనాల ఉత్సవాలలో పాఠశాల విద్యార్థులు వివిధ వేషాధారణలలో బోనాలు నెత్తిన పెట్టి పోతరాజుల విన్యాసాలతో గ్రామంలోని ప్రధాన కోడల వెంట పోచమ్మ ఆలయానికి చేరుకొని అమ్మవారికి బోనాలు సమర్పించారు. చిన్నప్పటినుండే మన సంస్కృతి సంప్రదాయాల పట్ల విద్యార్థులకు అవగాహన పెంపొందించడానికి పాఠశాలలో అన్ని కార్యక్రమాలు నిర్వహిస్తామని పాఠశాల కరస్పాండెంట్ పత్తిపాక నాగరాజు అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.



# ఐఓఎస్ 26 లీక్... యూట్యూబర్ పై దావా వేసిన ఆపిల్

ప్రముఖ టెక్ దిగ్గజం ఆపిల్ కంపెనీ, యూట్యూబర్ జాన్ ప్రోసర్, మైకెల్ రామాచియోట్టిపై ఐఓఎస్ 26 ఆపరేటింగ్ సిస్టమ్‌కు సంబంధించిన రహస్య సమాచారాన్ని దొంగిలించారని ఆరోపిస్తూ దావా వేసింది. ఈ వివాదం టెక్ పరిశ్రమలో సంచలనం సృష్టించింది. ఆపిల్ కథనం ప్రకారం, రామాచియోట్టి ఆపిల్ ఉద్యోగి ఇథన్ లిప్నిక్ ఇంట్లో ఉండగా, అతని డెవలప్‌మెంట్ ఐఫోన్‌లోని ఐఓఎస్ 26 సాఫ్ట్‌వేర్‌ను ఫేస్‌టైమ్ ద్వారా యూట్యూబర్ జాన్ ప్రోసర్ కు చూపించాడు. ఈ ఫుటేజ్‌ను ఉపయోగించి, ప్రోసర్ తన యూట్యూబ్ ఛానెల్‌లో వీడియోలు తయారు చేసి, ఆపిల్ రహస్య సమాచారాన్ని బహిర్గతం చేశాడు. ఈ లీక్‌ల ద్వారా అతను ఆర్థిక లాభం పొందినట్లు ఆపిల్ ఆరోపిస్తోంది.

# బిఆర్ఎస్, బీజేపీ పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు







**- బిజెపి కి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరిన అడ్డాకుల బీజేపీ మాజీ మండల అధ్యక్షుడు**
**- దేవరకద్ర శాసనసభ్యులు జీ.మధుసూదన్ రెడ్డి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జులై 18 (నిజం చెపుతాం)అడ్డాకుల పట్టణ కేంద్రానికి చెందిన బిజెపి మండల మాజీ అధ్యక్షుడు బుచ్చన్న యాదవ్,బిజెపి యువ నాయకులు వెంకటేశ్వర్ రెడ్డి , వెంకటేష్ యాదవ్ తోపాటు పెద్ద ఎత్తున బిజెపి నాయకులు, కార్యకర్తలు మరియు బిఆర్ఎస్ నాయకులు టంకరి వెంకటేష్, గొల్ల మన్నెంకొండ, సునీల్, రత్నం, యాకోబు, వీరేష్, వెంకటేష్ యాదవ్, గొల్ల బాబు, రాములు యాదవ్ తో పలువురు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి సంక్షేమ పథకాలు, ముఖ్యంగా నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉ ంటూ, దేవరకద్ర నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తూ, ఎన్నో ప్రతిష్టాపకమైన సంస్థలను దేవరకద్ర నియోజకవర్గం లో స్థాపిస్తూ, 18 నెలల కాలంలోనే నియోజకవర్గానికి 500 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయించి, నియోజకవర్గంలో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్న దేవరకద్ర ఎమ్మెల్యే నాయకత్వాన్ని మెచ్చి, కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని తెలిపారు.తదనంతరం ఎమ్మెల్యే జిఎంఆర్ ని వారి నివాసంలో కలిసి, వివిధ అంశాలపై చర్చించి, వినతి పత్రం అందజేసిన ఉ పాధ్యాయ సంఘాల నాయకులు, పలువురు టీచర్లు.

# పారదర్శకంగా ఉంటూ ప్రజాలకు సమర్ధవంతమైన సేవలదించాలి







**- రౌడీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపట్ల కఠినంగా వ్యవహరించాలి.**
**- వార్షిక తనిఖీల్లో భాగంగా చందుర్తి సర్కిల్ కార్యాలయం,పోలీస్ స్టేషన్ తనిఖీ.**
**- చందుర్తి సర్కిల్ కార్యాలయం,పోలీస్ స్టేషన్ అధికారుల,సిబ్బంది పని తీరు భేష్.**

చందుర్తి జులై 18(నిజం న్యూస్)పోలీస్ అధికారులు,సిబ్బంది పారదర్శకంగా వ్యవహరిస్తూ ప్రజలకు సమర్ధవంతమైన సేవాలందించాలని,స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపట్ల కఠినంగా వ్యవహరించాలని ఎస్పీ అధికారులకు సూచించారు. పోలీస్ స్టేషన్ తనిఖీల్లో భాగంగా పోలీస్ సిబ్బంది నిర్వహించిన పరేడ్,కిట్ ఆర్టికల్స్ తనిఖీతో పాటుగా పోలీస్ స్టేషన్ రిసెప్షన్, సిసిటిఎన్ఎస్ విభాగాల పనీతీరు పలు రికార్డులను పెండింగ్ కేసులు,కోర్టు కేసులు,ప్రస్తుతం దర్యాప్తులో వున్న కేసులపై రివ్యూ చేసి పోలీస్ స్టేషన్ అధికారులు,సిబ్బంది పనితీరు భేషుగ్గా ఉందని అభినందించిన జిల్లా ఎస్పీ. చందుర్తి సర్కిల్ కార్యాలయన్నీ తనిఖీ చేసి సర్కిల్ ఇన్ఫర్మేషన్ బుక్, క్రైం రికార్డు,ప్రాపర్టీ రిజిస్టర్, పిటిషన్ రిజిస్టర్ లను పరిశీలించి,సర్కిల్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ శాంతి భద్రతల పరిరక్షణకు ఆయా ఎస్సై ల ద్వారా చర్యలు తీసుకోవాలని సి.ఐ కి సూచించారు. తరచుగా సర్కిల్ పరిధిలోని పోలీస్ స్టేషన్ లను తనిఖీ చేస్తూ సిబ్బంది పనితీరును పర్యవేక్షిస్తూ ఉండాలన్నారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... పోలీస్ అధికారులు, సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు సమర్ధవంతమైన సేవాలందించాలని, గ్రామాల్లో తరచు పర్యటిస్తూ ప్రజలతో మంచి సస్సంబంధాలు కొనసాగిస్తూ గ్రామాలలో జరిగే శాంతి భద్రతల విషయాలను ముందస్తుగా తెలిసేలా ఇన్ఫర్మేషన్ వ్యస్థ ఏర్పాటు చేసుకోవాలన్నారు.స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లు,హిస్టరీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి పెట్రోలింగ్ సమయంలో సిబ్బంది,అధికారులు తనిఖీ చేస్తూ వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలని,చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు నిర్వహించే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలకు యువతకు గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలపై నిఘా కఠినతరం చేస్తునే వాటి వలన కలుగు అనర్థాలపై, సైబర్ నెరల నియంత్రణ పై చైతన్య పరచాలని ఆదేశించారు.రోడ్డు ప్రమాదాల నివారణకు స్టేషన్ పరిధిలో వాహనాల తనిఖీలు,డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టాలన్నారు.పోలీస్ స్టేషన్ ఆవరణలో అధికారులతో కలసి మొక్కలు నాటిన అనంతరం పోలీస్ అధికారులు,సిబ్బంది కోసం ఏర్పాటు చేసిన షటిల్ కోర్టు ప్రారంభించి వారితో కలసి షటిల్ ఆడిన ఎస్పీ . వారి వెంట సి.ఐ వెంకటేశ్వర్లు, ఎస్.ఐ లు.రమేష్, ప్రశాంత్ రెడ్డి, శ్రీనివాస్, సిబ్బంది ఉన్నారు.

# లింగంధన పోషమ్మ గుడి నిర్మాణానికి విరాళం



కేశంపేట జూలై 18 (నిజం చెపుతాం) కేశంపేట మండలంలోని లింగంధన గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న పోశమ్మ గుడి నిర్మాణానికి లింగంధన గ్రామస్థుల కోరిక మేరకు పోషమ్మా గుడి నిర్మాణానికి విరాళంగా 1,02,116 ఒకలక్ష రెండువేల నూట పదహారు రూపాయల విరాళాన్ని లింగంధన గ్రామస్తులకు అందజేసిన లింగంధన మాజీ సర్పంచ్ ఎడమ రాంరెడ్డి ఈ కార్యక్రమంలో కావాలి గుమ్మడయ్య. నాగిళ్ళ చిన్న రామస్వామి. ఎన్. పెద్ద కృష్ణయ్య. ఎన్.జంగయ్య. ఎన్. కృష్ణ. ఎన్. కృష్ణ. ఎన్. సురేందర్.ఎన్. భాస్కర్. ఎన్. బాలస్వామి. ఎన్. ఇస్తరి.ఎన్. బాలయ్య. ఎన్. చంద్రయ్య.ఎన్. బాబు. ఎన్. నరసింహ. ఎన్. నరసింహ. ఎన్. చెన్నయ్య.ఎన్. శ్రీశైలు. పంది శ్రీనివాస్ రెడ్డి. కె. సత్యనారాయణ ర్కెడ్డి. నాగిళ్ళ విష్ణు. నెల్లికంటి అంజయ్య.ఎన్. ఇస్తారి. తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**- విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలోజూలై 23న విద్యాసంస్థల బంద్ జయప్రదం చేయండి**
**- ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్**




యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: జూలై 17(నిజం చెపుతాం)పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని,రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని నియమించాలని నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలని ప్రభుత్వ విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని జులై 23న వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్ ను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియ రాజు, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఉప్పలపల్లి శాంతికుమార్ అన్నారు.శుక్రవారం రోజున భువనగిరి జిల్లా కేంద్రంలోని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యాలయంలో వామపక్ష విద్యార్థి సంఘాలైన ఎస్ఎఫ్ఐ ఏఐఎస్ఎఫ్ సంఘాల ముఖ్యనాయకులతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియ రాజు,ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఇప్పలపల్లి శాంతికుమార్ మాట్లాడుతూ...ప్రభుత్వ విద్యారంగం సమస్యలతో స్వాగతం పలుకుతున్నాయని,ప్రభుత్వ బడులలో సౌకర్యాలు లేని,ఇప్పటికీ విద్యార్థులకు పూర్తిస్థాయిలో పాఠ్యపుస్తకాలు దుస్తులు అందించలేదని,మరోవైపు ప్రవేటు విద్యాసంస్థల్లో విచ్చలపేట ఫీజుల దోపిడీకి విద్యార్థులు గురవుతున్నారని పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ గత ఆరు సంవత్సరాల నుంచి 8150 కోట్లు పెండింగ్లో ఉన్నాయని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారులను వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటికీ రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని కేటాయించకుండా కాలయాపన చేస్తున్నారని విద్యారంగా సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగాఈ విఫ్లమైందని, అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలని తెలంగాణ విద్యాసంస్థలు అంటేనే గురుకులాలని చెప్పుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం గురుకులాల్లో రోజుకు ఫుడ్ పాయిజన్ జరిగింది అనేక విద్యార్థులు చనిపోతున్న కనీసం మంత్రులు, ఎమ్మెల్యేలు అధికారులు కూడా చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని,గురుకులాలో పూర్తిగా అధ్యయనాలు కొనసాగుతున్నాయని సంక్షేమ హాస్టల్ లు శిథిలా వ్యవస్థలో ఉన్నయని,ప్రైవేట్ విద్యా సంస్థల్లో ఫీజు నియంత్రణ చట్టాన్ని తీసుకురావాలి,ప్రైవేట్ కార్పొరేట్,గురుకుల విద్యాసంస్థల్లో జరిగిన ఆత్మహత్యలపై సమగ్రమైన విచారణ చేపట్టి బాధ్యులను శిక్షించాలి,అద్దె భవనంలో నడుస్తున్న ఎస్ఎంఎచ్ హాస్టల్లకు సొంత భవనాలు నిర్మించాలని, ప్రభుత్వానికి చలనం రావడం కోసం వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 23న జరుగు విద్యాసంస్థల బంద్ ను జయప్రదం చేయాలని,ఈ బంద్ కు విద్యాసంస్థల యజమానులు అధ్యాపకులు మేధావులు,విద్యార్థులు సహకరించాలని కోరుతున్నాము.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు ధరావత్ జగన్ నాయక్,నాగేష్,చింటూ,ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు చిప్పలపల్లి బన్నీ వంశీ తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక భద్రత పథకాలు ప్రతి ఒక్కరు కలిగి ఉండాలి

**- రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏజీఎం లక్ష్మి శ్రావ్య**






మోటకొండూరు: జూలై 17(నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల కేంద్రంలో కెనరా బ్యాంక్,సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ ఆధ్వర్యంలో గ్రామస్థాయి జన సురక్ష కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రిజర్వ్ బ్యాంక్ ఏజీఎం లక్ష్మి శ్రావ్య హాజరై మాట్లాడుతూ...అకౌంట్ కలిగి ఉన్న ప్రతి ఒక్కరు సామాజిక భద్రత పథకాలైన సురక్ష బీమా యోజన,జీవన్ జ్యోతి బీమా యోజన,అటల్ పెన్షన్ యోజన పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరు పొందాలని రిజర్వ్ బ్యాంక్ గుర్తించిన సంస్థలలో మాత్రమే లోన్లు తీసుకోవాలని అన్నారు.లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ శివరామకృష్ణ మాట్లాడుతూ...సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉ ఒడాలని బ్యాంకు అధికారులు గానీ ప్రభుత్వ అధికారులు గానీ వ్యక్తుల వివరాలను ఫోన్ ద్వారా సంప్రదించరు ఫోన్లో ఎవరికి వ్యక్తిగత వివరాలను ఓటీపీలు చెప్పకూడదని ఎవరికైనా ఓటీపీలు చెప్పినట్లయితే 1930 సైబర్ టోల్ ఫ్రీ నెంబర్ కి కాల్ చేసి చెప్పాలని అన్నారు.ఎస్ ఎస్ టి ఎన్జీవో జిల్లా కోఆర్డినేటర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ ఆర్థిక అక్షరాస్యత కేంద్రాల ముఖ్య ఉద్దేశం ప్రతి ఒక్క కుటుంబం ఆర్థిక అక్షరాస్యత అవగాహన కలిగి రిజర్వ్ బ్యాంకు గుర్తించిన బ్యాంకులలోనే పొదుపు చేయాలని లోన్లు తీసుకోవాలని ప్రతి ఒక్క ఖాతాదారుడు ఇన్సూరెన్సులు చేయించుకొని ఆర్థికంగా ఎదగడమే ఈ కార్యక్రమం ఉద్దేశం అని అన్నారు.ఈ కార్యక్రమంలో కెనరా బ్యాంక్ మేనేజర్ చిన్న,అసిస్టెంట్ ఎల్ డి ఎం వంశీ,ఎస్ ఎస్ టి కోఆర్డినేటర్లు పురుగుల మల్లేష్,నోముల ప్రవీణ్, వివోఏలు అరుణ,లావణ్య,సునీత మహిళా సంఘం సభ్యులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి బాల్యమిత్రుల ఆర్థిక సహాయం



మాడ్గుల జులై 18 (నిజం చెపు తాం):మండల కేంద్రానికి చెందిన దుబ్బ రవికాంత్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు.విషయం తెలుసుకున్న ఆయన బాల్య మిత్రులు కుటుంబ సభ్యులను పరామర్శించి 2011-12 సంవత్సరానికి చెందిన పదవ తరగతి బాల్య మిత్రుల బృందం సమకూర్చిన 90వేల రూపాయల చెక్కును శుక్రవారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశామని వారు చెప్పారు.ఈ కార్యక్రమంలో గౌని వెంకటేష్ గౌడ్,గంగాల మహేష్,అన్నేపాక రాజేష్, ఉడతల రమేష్ గౌడ్, చంద్రశేఖర్,శ్రీకాంత్, భవాని, మౌనిక,సరస్వతి,నాగరాణి మనిషా,శంకర్,గణేష్,శివ, సురేష్,కట్ట చిత్తరంజన్ మృతుని కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ఉపాధ్యక్ష, కార్యదర్శులను సన్మానించిన కాసుల వెంకటేష్



మాడ్గుల, జులై 18(నిజం చెపుతాం):బిజెపి మండల నూతన కమిటీలో ఇటీవల ఉపాధ్యక్షులుగా సిరగోని జంగయ్య,కార్యదర్శిగా దోనాదుల శ్రీనివాస్ ఇటీవల మండల కమిటీలో నూతనంగా ఎన్నికైన సందర్భంగా వారిని బిజెపి రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కాసుల వెంకటేష్ సన్మానంచారు.ఈ సందర్భంగా ఎన్నికైన సభ్యులు మాపై నమ్మకంతో పదవులు కల్పించడంలో మాకు సహకరించిన జిల్లా ఉపాధ్యక్షులు కాసుల వెంకటేష్,మండల అధ్యక్షుడు పెద్దయ్య యాదవ్,కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ నిర్ణయాలకు కట్టుబడి ఉ ంటామని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీరాములు మాజీ మండల్ సెక్రెటరీ, యాచారం రమేష్,పుప్పాల యాదగిరి,మల్లోజు శివ,మట్ట శివ, బొడ్డు జగన్,తదితరులు పాల్గొన్నారు.

# ఫీజుల బకాయిలు విడుదలలో నిర్లక్ష్యం వహిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం...

**- 16 లక్షల75 వేల విద్యార్థుల భవిత అంధకారం...**
**- సంతలో సరుకుగా మారిన ఉన్నత విద్య...**
**- గాలిలో దీపంగా మారిన విద్యార్థులు చదువులు...**
**- బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షులు వేముల రామకృష్ణ ఆధ్వర్యంలో మహా ర్యాలీ...**



గండిపేట్, జూలై 18 (నిజం చెపుతాం): 16లక్షల75 వేల మంది విద్యార్థుల 8 వేల కోట్ల ఫీజుల బకాయిలు చెల్లించకపోవడంతో ఉన్నత విద్యకు దూరమవుతున్నారని బిసి విద్యార్థి సంఘం అధ్యక్షులు వేముల రామకృష్ణారావు అన్నారు. కాలేజీ విద్యార్థుల ఫీజు బకాయిలు వెంటనే ప్రభుత్వం చెల్లించాలని నిరసిస్తూ మెహిదీపట్నం లో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు.ఫీజులు చెల్లించాలని కాలేజీ యాజమాన్యాలు విద్యార్థులపై ఒత్తిడి చేస్తున్నారని, ఫీజులు చెల్లిస్తేనే సర్టిఫికెట్లు ఇస్తామని తేల్చి చెబుతున్నారని ఆయన ఆరోపించారు. సర్టిఫికెట్లు సకాలంలో ఇవ్వకపోవడంతో విద్యార్థులు ఉన్నత విద్యకు దూరం అవుతున్నారని పేర్కొన్నారు. ఉద్యోగాలు వచ్చిన విద్యార్థులు కోల్పోతున్నారని, విద్యాశాఖ మంత్రి లేక విద్య పై పర్యవేక్షణ లేకనిర్వీరమవుతుందని చెప్పారు. విద్యావ్యవస్థ గాలిలో దీపంగా మారిన విద్యార్థుల చదువులురాష్ట్ర ప్రభుత్వం స్పందించి వెంటనే తక్షణమే ఫీజుల బకాయిలు చెల్లించకపోతే ఆర్. కృష్ణయ్య నేతృత్వంలో పెద్ద ఎత్తున రాష్ట్రవ్యాప్త ఆందోళనలు నిర్వహిస్తామనివేముల రామకృష్ణ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్ గౌడ్, అక్షయ్, మనీష్, శివకుమార్, ప్రియాంక, వాణి, సుప్రియ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రేగా కాంతారావు గారిని పరామర్శించిన కేటీఆర్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: జులై 18 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు %ఽ% పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు మాతృమూర్తి రేగా నర్సమ్మ ఇటీవలే పరమపదించగా వారి స్వగ్రామం కరకగూడెం మండలం సమాత్ భట్టుపల్లి లో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాజీ మంత్రుల పువ్వాడ అజయ్ కుమార్ సత్యవతి రాథోడ్ ,వనమా వెంకటేశ్వరావు రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర రాకేష్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు,హరి ప్రియ,శంకర్ నాయక్ మరియు నాయకులతో కలిసి నర్సమ్మ చిత్రపటానికి నివాళులర్పించారు అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.....

# ఎస్సి కార్పొరేషన్ చైర్మన్ కలసిన నేతలు



బోథ్ నియోజకవర్గ ప్రతినిధి జులై 18 ( నిజం చెపుతాం ) : ఎస్సి కార్పొరేషన్ చైర్మన్ నాగరి ప్రితం ను అయన స్వగృహం లో మర్యాద పూర్వకంగా కలిశారు జిల్లా దళిత ఆదివాసీ నేతలు వెనుకబడిన జిల్లా పేరొందిన ఆదిలాబాద్ లో దళితులు చాలా సమస్యలతో ఉన్నారని ఏజెన్సీ లో ఉన్న దళితుల పరిస్థితి మరి ఘోరంగా ఉందని ఎటువంటి హక్కులు లేకుండా జీవనం సాగిస్తున్నారు యువత చదువుకొని ఉన్నారని వారికీ స్వయం ఉపాధి కింద రాజీవ్ యువ వికాసం కింద రాబోయే పథకం లో జిల్లా లోని దళిత యువతకు ప్రత్యేకంగా ఎక్కువ గా కేటాయించేలా చూడాలని అలాగే ఎస్సి కార్పొరేషన్ రుణలను ఇప్పించే విధంగా చూడాలని కోరారు అన్నింటిని సానుకూలంగా విన్న చైర్మన్ అన్ని విషయాలకు సానుకూలంగా స్పందించడం జరిగింది అని తెలిపారు. చైర్మన్ ను కలసిన వారిలో జిల్లా దళిత సంఘాల నాయకులు మాజీ ఎంపీటీసీ బిక్కి గంగాధర్ చర్మకారుల జిల్లా అధ్యక్షులు బిక్కి గంగన్న బిక్కి పోచన్న జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ నాయకులు దర్శనల అశోక్ తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వం పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు..

**- కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను ఖండించిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు..**




పాలేరు, జూలై 18 ( నిజం చెపుతాం న్యూస్) ముఖ్యమంత్రి పై మాట్లాడే ముందు కేటీఆర్ ఇంగిత జ్ఞానం తో మాట్లాడాలని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు అన్నారు. గత పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో ఖమ్మం జిల్లాకి ఏమి చేసారో, మా పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ఏమి చేసిందో తెల్సుకుందామీ నాయకుల్ని గ్రామల్లోకి పంపించండన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత అన్ని వర్గాల ప్రజలు ఆనందంగా ఉన్నారని ఆయన తెలిపారు. జిల్లా లో ఉన్న ముగ్గురు మంత్రులపై కేటీఆర్ మాట్లాడిన మాటలపై ఆయన మండిపడ్డారు. ఇంకోసారి కేటీఆర్ భాష మార్చుకోక పోతే ఖమ్మం జిల్లా ప్రజలు గతంలో మూడు సార్లు బుద్ధి చెప్పారని నాలుగోసారి కూడా బుద్ధి చెబుతారని ఆయన హెచ్చరించారు.

# కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం

**- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జులై 18 (నిజం చెపుతాం)మహిళా సంఘాల సభ్యులకు కోటి 67 లక్షలు వడ్డీ లేని రుణాలు పంపిణీ.బ్యాంకు ద్వారా 7 కోట్ల 90 లక్షల రుణాలు పంపిణీ.సాధారణ మరణాలు పొందిన మహిళా సంఘాల సభ్యులకు 13.87 లక్షల రూపాయల మాఫీ చేసిన ప్రభుత్వం.ప్రమాదవశాత్తు మరణించిన మరణించిన మహిళా సంఘాల సభ్యుల కుటుంబ సభ్యులకు పది లక్షల చొప్పున ఇద్దరికీ చెక్కుల పంపిణీ.మహిళా సంఘాల కు కేటాయించిన ఆర్టీసీ బస్సు ద్వారా ప్రతి నెలా వచ్చే 69 వేల రూపాయల చెక్కును అందజేత.కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు.ఇందిరా మహిళా శక్తి సంబరాలు మహబూబ్ నగర్ పట్టణం లోని శిల్పారామం లో వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు . ఇందిరా మహిళా శక్తి సంబరాలలో , విజయోత్సవాలలో తాను పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. మహిళలను నిలబెట్టేందుకు గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు వచ్చారని, ఒక అన్నగా అండగా నిలిచి మీ అభ్యున్నతికి కృషి చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి గా పదవీ బాధ్యతలు చేపట్టిన మూడు రోజుల్లోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించారన్నారు. సిలిండర్ రాయితీ ఇవ్వడంతో పాటు మహిళా శక్తి క్యాంటీన్లు , పెంట్రోల్ బంక్ లకు ఇప్పుడు ఆర్టీసీ బస్ లకు ఓనర్లను చేస్తున్నామన్నారు. మహిళలు ముందుకు వచ్చి బాధ్యత తీసుకుంటే విజయం సాధిస్తారు అనే నమ్మకం విశ్వాసం ఉందన్నారు. అందుకే తెలంగాణ రాష్ట్రంలో విద్యావ్యవస్థను గాడిలో పెట్టేందుకు అమ్మ ఆదర్శ పాఠశాలల బాధ్యతను మహిళా సంఘాల సభ్యులకు గత సంవత్సరం అప్పగిస్తే అద్భుతమైన ఫలితాలు వచ్చాయని, ఈ విద్యాసంవత్సరం లక్షా తొంభై వేలమంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాలు పొందారని,ఇది మహిళల విజయమన్నారు.ఈ ప్రభుత్వం మాట తప్పదని, ఇచ్చిన మాట ప్రకారం అర్హులైన లబ్ధిదారులకు 3500 ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించిన ప్రొసీడింగ్ పత్రాలను ఇచ్చామని, వచ్చే సంవత్సరం 3500 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు వస్తాయని ఆయన చెప్పారు. మీ విజయగాథలు చూసిన తర్వాత మహబూబ్ నగర్ మహిళా నగర్ అయిందన్నారు. 30 వేల మహిళా సంఘాలు ఉన్నాయని, మయూరి కో ఆపరేటివ్ సొసైటి ఏర్పాటు కోసం వెంటనే నివేదికలు రూపొందించాలని అధికారులకు ఆదేశాలు జారీచేశారు. మహబూబ్ నగర్ ను ఎడ్యుకేషనల్ హబ్ గా అభివృద్ధి చేయాలనే సంకల్పంతో చేసిన కృషితో మహబూబ్ నగర్ లోని పాలమూరు యూనివర్సిటీ లో లా మరియు ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు అయిందన్నారు. అందుకే మహబూబ్ నగర్ పట్టణం లో ఎడ్యుకేషన్ బాగుందని ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాల నుంచి విద్యార్థులు చదువుకోవడానికి మహబూబ్ నగర్ కు వస్తున్నారని ఆయన చెప్పారు. బిసి విద్యార్థుల కోసం హాస్టల్ ఏర్పాటు కోసం మహిళా సంఘాల సభ్యులకు ఎకరం భూమి కేటాయించాలని జిల్లా కలెక్టర్ గారిని కోరారు. ప్రతి వ్యాపారంలో మహిళల భాగస్వామ్యం ఉండాలని,తెలంగాణ రాష్ట్రానికి మహబూబ్ నగర్ మహిళా సంఘాల సభ్యులు ఆదర్శం కావాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం మహిళా సంఘాల సభ్యులకు కోటి 67 లక్షల రూపాయల వడ్డీ లేని రుణాలు అందజేశారు. బ్యాంకు లో ద్వారా 7 కోట్ల 90 లక్షల రూపాయల విలువైన రుణాలను అందజేశారు. ప్రమాదవశాత్తు మరణించిన ఇద్దరు మహిళ సంఘ సభ్యుల కుటుంబ సభ్యులకు 10 లక్షల చొప్పున ఇరు కుటుంబ సభ్యులకు అందజేశారు. అనంతరం వివిధ మహిళా సమాఖ్య సంఘాలకు చెందిన విజయవంతమైన మహిళలు లహరి, అనిత, వరలక్ష్మి, హేమలత, ఇర్ఫానా బేగం లను ఎమ్మెల్యే గారు ఘనంగా సన్మానించారు. అనంతరం మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫుడ్ ఫెస్టివల్ ను జిల్లా కలెక్టర్ తో కలిసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్రీమతి విజయేందిర బోయి, అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనిత మధుసూదన్ రెడ్డి, డిఆర్డీఏ పిడి నర్సింహులు , డిఆర్డీఓ అదనపు పిడి శారద, సెర్ప్ డైరెక్టర్ కాశీ విశ్వేశ్వరయ్య, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి,డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు, వివిధ మహిళా సమాఖ్య సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





# సామాజిక స్పృహతో చేస్తున్న సేవలు అభినందనీయం

బోథ్ నియోజకవర్గ ప్రతినిధి జులై 18 ( నిజం చెపుతాం ) : సామాజిక స్పృహ కలిగి తన వంతుగా ఏదయినా చెయ్యాలనే తపన తో విద్య పరమైన కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయం అని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు శుక్రవారం జిల్లా కేంద్రంలోని గాంధీనగర్ ప్రభుత్వ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 105 మంది విద్యార్థులకు బ్యాంకు ఆఫ్ మహారాష్ట్ర అధికారి కాడే స్వామి ఆధ్వర్యంలో బ్యాగులు బుక్ పెన్నులను ఆదిలాబాద్ శాసన సభ్యులు పాయల శంకర్ మరియు మాల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కొప్పుల రమేష్ కలిసి పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయల శంకర్ మాట్లాడుతూ కాడే స్వామి తలమడుగు బ్యాంకు ఆఫ్ మహారాష్ట్ర బ్రాంచ్ లో పని చేస్తూ తలమడుగు మండలం లోని అన్ని గ్రామాలలో బ్యాగ్ లు పెన్నులు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు పంపిణీ చేయడం నిజంగా అభినందనీయం అని గతంలో



కరోనా సమయంలో కూరగాయలు నిత్యవసర సరుకులు కొనుగోలు చేసి వాటిని ప్రజలకు పంపిణీ చేయడం వారి సామాజిక సేవకు నిదర్శనం అని అన్నారు ఈ సందర్భంగా కాడే స్వామి ని ఎమ్మెల్యే సన్మానించారు ఈ కార్యక్రమములో



మాల సంక్షేమ సంఘం జిల్లా వ్యవస్థాపక అధ్యక్షుడు బేర దేవన్న అసోసియేట్ అధ్యక్షుడు పాశం రాఘవేంద్ర జిల్లా సంయుక్త కార్యదర్శి ముల్కల రాజేశ్వర్ నే తుల గంగన్న మేదారి స్వామి తదితరులు పాల్గొన్నారు

# నేడు కాంగ్రెస్ పాలనలో మాకు గౌరవం దక్కింది...

**- ముగ్గులు పోస్తూ బాధలు,అవమానాలు గుర్తొచ్చి కన్నీరు పెట్టుకున్న లబ్ధిదారులు...**

**- కార్యక్రమాన్ని ప్రారంభించిన మాజీ జడ్పిటిసి మందరపు నాగేశ్వరరావు, (బుల్లెట్ బాబు) ఐఎన్టియుసి మండల అధ్యక్షులు ఉసికల రమేష్, ఇందిరమ్మ ఇల్ల కమిటీ..**

పాలేరు, జూలై 18 ( నిజం చెపుతాం న్యూస్ )బిసొంత గూడు అనేది ప్రతి ఒక్కరి కల ఎన్నో సంవత్సరాలుగా సొంత గూడు లేక ఎన్నో బాధలను, అవమానాలను ఎదుర్కొని నేడు కాంగ్రెస్ పాలనలో తమకు ఇందిరమ్మ ఇల్లతో వారికి ఒక గౌరవం దక్కిందని కన్నీరు పెట్టుకున్న ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు. మండల కేంద్రమైన ముదిగొండలో ఇందిరమ్మ ఇల్లకు ముగ్గుల పోసే కార్యక్రమాలన్ని అధికారులు, మండల నాయకులు అధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల మాజీ జడ్పిటిసి మందరపు నాగేశ్వరరావు (బుల్లేట్ బాబు), ఐఎన్టియుసి మండల అధ్యక్షులు ఉసికల రమేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రతిష్టాత్మకంగా నిరుపేదలకు ఇల్లు నిర్మాణం చేపట్టి నేడు వారి గుండెలో చివరి శ్వాస వరకు నిలిచిపోతారని, రాష్ట్ర ప్రభుత్వములో ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలనేదే ప్రభుత్వం ఒక ధ్యేయమని అందులో భాగంగానే డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అభివృద్ధి పదంలోనే నేడు రాష్ట్ర ప్రభుత్వం ముందుకు తీసుకెళుతున్నారన్నారు. నేడు ముగ్గులు పోస్తుంటే ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారుల కుటుంబాల కళ్ళలో ఆనందం చూస్తుంటే ఎంతో సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో మండల తాహసిల్దార్ సునీత ఎలిజిబెత్ , ఇందిరమ్మ ఇల్లు సూపర్డెంట్ గంట భాస్కరరావు, ఎంపీడీవో శ్రీధర్ స్వామి, గ్రామ కార్యదర్శి రామకృష్ణ, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మందరపు ఉపేందర్ రావు, మాజీ సర్పంచ్ గుర్రం వెంకయ్య, బిసి సెల్ అధ్యక్షులు బూరుగు శ్రీను, కొమ్ము నర్సింహా రావు, మల్లెల ఉపేందర్, ఇరుకు వెంకటేశ్వర్లు, గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షులు కట్టకూరి శ్రీను, నాయిని వెంకన్న, బలంతు వెంకన్న, ఇరుకు ప్రభాకర్, బుర్ర శ్రీనివాస్, సత్యనారాయణ, వేల్పుల హరికృష్ణ, నాగరాజు, టీడీపీ గ్రామ శాఖ అధ్యక్షులు బొడ్డు రామారావు, టీడీపీ జిల్లా నాయకులు మదాల శ్రీనివాస్, సిపిఎం నాయకులు ఇరుకు నాగేశ్వరావు, ఇరుకు ఉప్పలి, ఎమ్మార్పీఎస్ నాయకులు కట్టకూరి సురేష్ తదితరులు ఉన్నారు.



# టీబీ కేసుని గుర్తించి మేరుగైన వైద్యసేవలకై తరలిస్తున్న కన్నాయిగూడెం ప్రాథమిక వైద్యశాల వైద్యులు.

ఏటూరునాగారం(ములుగు) జులై 18 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:కన్నాయిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో డాక్టర్ అభినవ్ ఆధ్వర్యంలో క్షయ వ్యాధికి సంబంధించిన టీ బి ముక్త్ భారత్ కార్యక్రమం ప్రారంభ సందర్భంగా ఈరోజు ఉప కేంద్రాలు కన్నాయిగూడెం, రాజన్నపేట పరిధిలోని గ్రామాలలో దగ్గుతో జ్వరంతో బాధపడే వారిని గుర్తించి వారిని 108 వాహనంలో ఎక్రే తీయడం కోసం ఏటూరు నాగారం ఆసుపత్రికి 102 వాహనం ద్వారా తరలించడం జరిగింది ఈ కార్యక్రమంలో డాక్టర్ అన్మిష,రవి, హెల్త్ అసిస్టెంట్ లక్ష్మణ్ సబితా కవిత మరియు ఆశా వర్కర్లు పాల్గొన్నారు.




# శాకాంబరీ దేవిగా శ్రీ బాల త్రిపురసుందరి అమ్మవారు..

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) జులై 18: -స్థానిక దేవాలయం వీధిలో వేంచేసియున్న పురాతన శ్రీ బాల త్రిపుర సుందరి సమేత శ్రీ భీమేశ్వర స్వామి వారి దేవస్థానంలో అమ్మవారు శాకాంబరి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు.ఆషాడ మాసం మూడోవ శుక్రవారం సందర్భంగా శ్రీ బాల త్రిపుర సుందరి సమేత శ్రీ భీమేశ్వర స్వామి వారి దేవస్థానంలో అమ్మవారిని శాకాంబరిగా వివిధ కూరగాయలు, ఆకుకూరలు, పండ్లతో సుందరంగా అలంకరించి భక్తులకు దర్శనం ఏర్పాటు చేయడం జరిగిందని ఆలయ చైర్మన్ పిల్లా సురేష్ ,కార్యనిర్వహణాధికారి ఆర్.రాజేశ్వరరావు పేర్కొన్నారు.సుమారు పది టన్నుల కూరగాయలు, పండ్లతో అమ్మవారిని అలంకరించారు. కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు, గోదావరి చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు గ్రంధి బాబ్జి, మార్కెట్ కమిటీ చైర్మన్ బచ్చు శేఖర్,బొంగ నూకాలమ్మ, కోడూరి, కృష్ణ పెద్ద, నేమాని సత్యనారాయణ,గూడ్స్ ఆటో యూనియన్ అధ్యక్షులు వెలుగుబంటి వెంకటరమణ,అధిక సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.ఈసందర్భంగా భక్తులకు ప్రసాద వితరణ గావించారు.



# ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా కొనసాగిన ప్రజా దర్బార్





బాపట్ల( నిజం చెపుతాం )బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రజా దర్బార్ నిర్వహించి ప్రజల వద్ద నుండి పిర్యాదులు,వినతులు స్వీకరించి సంబంధిత అధికారులతో మాట్లాడి ,న మ స్యలను త్వరితగతిన పరిష్కరించాలని, ఆదేశించిన బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు . ఈ సందర్భంగా బాపట్ల ఎమ్మెల్యే నరేంద్ర వర్మరాజు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్ర అభివృద్ధి కొరకు కేంద్రం నుండి ప్రధాని మోడీ సహకారంతో నిధులు రాబడుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నారని,సంక్షేమం,అభివృద్ధి పరుగులు పెడుతున్నాయని,అలాగే బాపట్ల నియోజకవర్గ అభివృద్ధి కొరకు నిధులు రాబడటం జరుగుతుందని,బాపట్ల నియోజకవర్గం లోని ప్రతి వార్డు ప్రతి గ్రామ అభివృద్ధికి ఇచ్చిన మాట ప్రకారం కట్టుబడి ప్రతి ఒక్క హామీ అమలు చేయడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రజలు,కూటమి నాయకులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారుర్

# ఇచ్చిన మాట ప్రకారం ఏడాదిలోగా స్కూల్ పూర్తి చేశాం, విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలి....

– బాపట్ల ఎంపీ




బాపట్ల( నిజం చెపుతాం) గత ఏడాది డిసెంబర్ 7న మెగా పీటిఎం బాపట్ల మున్సిపల్ హైస్కూల్‌లో నిర్వహించడం జరిగింది... ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు, ఉ పాధ్యాయులు, పాఠశాల యాజమాన్య కమిటీ సీఎం గారి దృష్టికి పాఠశాల సమస్యలు తీసుకొచ్చారు. అదే వేదికపై నుంచి హామీ ఇచ్చిన సీఎం మరియు మంత్రి నారా లోకేష్ గారు ఏడాదిలోగా మున్సిపల్ హై స్కూల్‌లో 24 గదులు, డైనింగ్ హాల్, ల్యాబ్స్‌తో కూడిన మౌలిక వసతుల కల్పన యుద్ధ ప్రాతిపదిక పూర్తి చేయించడం జరిగింది. నారా లోకేష్ గారు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు... మంచి ఫలితాలు సాధించి బాపట్ల మున్సిపల్ హై స్కూల్ పేరు నిలబెట్టాలని విద్యార్థులు, ఉపాధ్యాయులను కోరుతున్నాను అని బాపట్ల ఎంపీ తేనేటి కృష్ణ ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు.

# కాకినాడ వైద్యుల చే డా.కళ్యాణ్ చక్రవర్తి కి ఆత్మీయ సత్కారం



కాకినాడ, జూలై 18 (నిజం ప్రతినిధి): స్థానిక రాంకోసా హాలులో ,ఈ సంవత్సరం రోటరీ గవర్నర్ గా బాధ్యతలు స్వీకరించిన డా వై కళ్యాణ్ చక్రవర్తి ని కాకినాడ లోని ప్రముఖ వైద్యులందరూ ఆయన ను ఘనంగా సన్మానించారు.కాకినాడ ఐ ఎమ్ ఎ కార్యదర్శి డా చిట్ల కిరణ్ మాట్లాడుతూ " డా కళ్యాణ్ చక్రవర్తి రంగరాయ వైద్య కళాశాల లో విద్యనభ్యసించి,ఎనస్థీషియా లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ లో పట్టా పొంది,ఐ ఎమ్ ఎ లో ఎన్నో పదవులను సమర్థవంతంగా నిర్వహించి,నేడు మన రాష్ట్ర ఉపాధ్యక్షుడి గా బాధ్యత లు నిర్వహిస్తున్నారని అన్నారు,మా లాంటి అనేక మంది వైద్యులకు ఆయనొక దిక్సూచి లాంటి వారని అన్నారు. ఐడిఎ కార్యదర్శి డా అడ్డాల మాట్లాడుతూ"మన కాకినాడ నగరంలో గత మూడు దశాబ్దాలుగా వైద్య రంగంలో ప్రజలకు ఎంతో విలువైన సేవలందిస్తూ,అటు ట్రస్ట్ ఆసుపత్రి ద్వారా వైద్య సేవలు ఇటు రోటరీ ద్వారా సమాజసేవలందిస్తూ నేడు రోటరీ గవర్నర్ గా బాధ్యతలు చేపట్టిన ఆయన రాబోవు రోజులలో మరిన్ని ఉన్నత పదవులను పొందాలని కోరుకుంటున్నానని అన్నారు.ఈ కార్యక్రమం లో డా.వేంకటాచలం,డా.ఆదిత్య, డా.కాశీ,డా.నర్సింగ్, డా.సిరంగు దొరబాబు ,డా.ఫణి, డా.మాతా శ్రీనివాస్,డా.చల్లారావు, డా.పుల్లా ప్రసాద్,పాల్గొన్నారు.

# డీఎస్సీ బి 2003 ఉపాధ్యాయులకు ఒపిఎస్ అమలు చేయాలి...

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు)జూలై 18:– ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్లో సిపిఎస్ అమల్లోకి రాక ముందు విడుదలైన నోటిఫికేషన్ ద్వారా నియమితులైన 2003 ఉ పాధ్యాయులకు, ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని వర్తింప చేయాలని కోరుతూ శుక్రవారం కలెక్టరేట్లో డిఆర్వోకి ఎస్ వెంకటరావుకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా కన్వీనర్ కేఎస్ఎస్ జయరామ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన మెమో 67 ఉత్తర్వులను దేశవ్యాప్తంగా ఇప్పటికే 16 రాష్ట్రాలలో అమలు చేశారని మన రాష్ట్రంలో అమలుకు నోచుకోక పోవడం శోచనీయమన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా ఆ ఉత్తర్వులను అమల చేసి ఎవరైతే సీపీఎస్ విధానం అమలు కంటే ముందుగా నియమితులైన 11,000 మందికి న్యాయం చెయ్యలని విజ్ఞప్తి చేశారు. ఈ నిరసనకు రాష్ట్రంలో అన్ని జెఎసిల ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల జిల్లా నాయకులు మద్దతు నిచ్చి పాల్గొన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి నగేష్, ఏపీయూఎస్ జిల్లా అధ్యక్షులు చలపతి, ఎపిటీఎఫ్, పిఆర్టియూ సంఘ నాయకులు, డీఎస్సి 2003 ఫోరం కన్వీనర్లు టి జయకృష్ణారెడ్డి, వి శ్రీనివాసుల రెడ్డి, ఓ పెద్ది రాజు, సిహెచ్ లక్ష్మి పెద్ద సంఖ్యలో డీఎస్సి–2003. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మహిళలను ఆర్థికంగా అభివృద్ధి పరచడమే ప్రభుత్వ లక్ష్యం...

**- భద్రాచలం నియోజకవర్గానికి అదనంగా 1500 ఇందిరమ్మ ఇండ్ల మంజూరు...**

**-ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి..**





ద్రాచలం జులై 18 ( నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:మహిళలను ఆర్థికంగా అభివృద్ధి పరచడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం భద్రాచలం నియోజకవర్గ పరిధిలోని గిరిజన భవన్లో ఏర్పాటుచేసిన ఇందిరా మహిళా శక్తి సంబరాలను ఘనంగా నిర్వహించారు. భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఐటీడీఏ పీవో రాహుల్ తో కలిసి పాల్గొన్నారు. సభ ప్రాంగణాని కి విచ్చేసిన మంత్రికి మహిళలు ఘనంగా స్వాగతం పలిచారు. అనంతరం మంత్రి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముందుగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన భద్రాచలం నియోజకవర్గ పరిధిలోని మహిళా స్వయం శక్తి సంఘాల ద్వారా చేపడుతున్న పనులు, మహిళల సంక్షేమానికి ప్రభుత్వం కల్పిస్తున్న ప్రగతి నివేదికలను వివరించారు. అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూతెలంగాణ రాష్ట్రంలో మహిళల సాధికారత కోసం ప్రభుత్వం చారిత్రక నిర్ణయాలు తీసుకుంటోందని మంత్రి పేర్కొన్నారు. వడ్డీ లేని రుణాలు, మహిళల కోసం ప్రత్యేకంగా రూపొందించిన బీమా భద్రత పథకాలు, ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత విద్యుత్, రేషన్ కార్డులు, సబ్సిడీ బియ్యం వంటి పథకాలు నిజమైన సంక్షేమ పాలనకు నిదర్శనమని ఆయన వివరించారు.గత పాలనలో చెల్లించని 3750 కోట్ల పావల వడ్డీ బకాయిలు చెల్లించలేదని అన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం ఎర్పడిన తర్వాత 865 కోట్లు మహిళా సంఘాల ఖాతాల్లో జమ చేశామని మంత్రి చెప్పారు. అంతేకాక, మహిళా సభ్యుల బీమా పథకాన్ని పునరుద్ధరించి, సహజ మరణానికి 2 లక్షలు, ప్రమాద మరణానికి 10 లక్షల బీమా కల్పించినట్లు వివరించారు.గత పాలనలో 18 నుండి 60 ఏళ్ల వయస్సు మహిళలకే స్వయం సహాయక సంఘాల్లో సభ్యత్వం ఉండేది. ఇప్పుడు 15 నుండి 65 ఏళ్ల వయస్సు గల మహిళలకు సభ్యత్వ అవకాశాన్ని కల్పించడం ద్వారా లక్షలాది మంది లబ్ధిపొందుతారని అన్నారు.పేదలకు ఇళ్ల నిర్మాణం ప్రధాన లక్ష్యంగా తీసుకున్న ప్రభుత్వం, తొలి దశలో అశ్వరావుపేట నియోజకవర్గానికి 4,500 ఇళ్లను మంజూరు చేసింది. అలాగే, భద్రాచలం నియోజకవర్గానికి అదనంగా 1500 ఇందిరమ్మ ఇండ్ల మంజూరుకు ఆదేశాలు జారీ చేసినట్లు వెల్లడించారు. రాబోయే మూడున్నర సంవత్సరాల్లో రాష్ట్రవ్యాప్తంగా 4.5 లక్షల ఇళ్ల నిర్మాణం లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు.మహిళల అభివృద్ధికి దోహదపడేలా వెయ్యి సోలార్ యూనిట్లు, పెట్రోల్ బంకుల నిర్వహణ, మహిళా సంఘాల పేరుపై బస్సుల కొనుగోలు వంటి ఆవిష్కరణాత్మక కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడం ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.గత ప్రభుత్వం పేదలకు రేషన్ కార్డులే ఇవ్వలేకపోయిందని, నేటి ఇందిరమ్మ ప్రభుత్వం మాత్రం రేషన్ కార్డుతో పాటు, ఆరోగ్యానికి హానికరమైన దొడ్డు బియ్యం స్థానంలో పోషక విలువలతో కూడిన సన్నబియ్యాన్ని అందించుతోందని మంత్రి అన్నారు. గిరిజన ప్రాంతాల్లో తాటాకు ఇళ్లను ప్రత్యక్షంగా పరిశీలించి, ప్రతి గూడెంకు విడతలవారీగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరుతో పేదల కష్టాలను తీర్చే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు.భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు మాట్లాడుతూమహిళా సంఘాల ద్వారా భద్రాచల%శీ% ఖ్యాతి ప్రపంచవ్యాప్తంగా వ్యాప్తి చెందిందన్నారు. భద్రాచలం నియోజకవర్గ పరిధిలోని 390 మహిళ సమాఖ్య సంఘాల ద్వారా సుమారు 40000 మంది మహిళలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. మహిళా శక్తి ద్వారా సమాజాభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. మహిళలకు వడ్డీ లేని రుణాలు, మహిళల ద్వారా ఆర్టీసీ బస్సుల నిర్వహణ, ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల కరెంటు వంటి సంక్షేమ పథకాలు మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చెందెందుకు ఉ పయోగపడుతున్నాయి అన్నారు. భద్రాచలంలోని గిరిజన మహిళలు తయారు చేసే రాగి మాల్ట్ ద్వారా ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు లభించింది అన్నారు. ఇందిర మహిళా శక్తి సంఘాల ద్వారా ఆహార పదార్థాలు తయారీతో భద్రాచలం నియోజకవర్గం ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుందని తెలిపారు.జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ. భద్రాచలం నియోజకవర్గం లోని మహిళలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నారని కలెక్టర్ అన్నారు. ఈ ప్రాంత మహిళలు తయారు చేసే ఆహార పదార్థాలు దేశంలోని ఇతర ప్రాంతాల మహిళలకు ఆదర్శప్రాయం అన్నారు.ప్రభుత్వం నేడు మహిళల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోంది. రేషన్ కార్డుల మంజూరు, ఆర్థిక సహాయ పథకాలు, స్వయం ఉపాధి అవకాశాలు వంటి వాటి ద్వారా ఇంట్లో ఉన్న సమస్యలకు పరిష్కార మార్గాలు చూపుతోంది అన్నారు.ఐటీడీఏ పీవో రాహుల్ మాట్లాడుతూ.. ప్రభుత్వం మహిళలకు కల్పిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగపరచుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని అన్నారు. ప్రభుత్వం మహిళల అభివృద్ధి కోసం ప్రత్యేకంగా మహిళల పేరు మీదే ఇందిరమ్మ ఇండ్ల మంజూరు, రేషన్ కార్డులు, వడ్డీ లేని రుణాలు, ఆర్టీసీ బస్సులు నిర్వహణ, 500 కే గ్యాస్ బండ వంటి అనేక సంక్షేమ పథకాలు చేపడుతుందని వాటిని ఉపయోగించుకొని మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెంది రాష్ట్ర అభివృద్ధికి దోహదపడాలని ఆయన అన్నారు.పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ. మహిళల అభివృద్ధి కోసం ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు గురించి వివరించారు.అనంతరం భద్రాచలం నియోజకవర్గం పరిధిలోని 268 స్వయం సహాయక సంఘాలకు 17.64 కోట్లు, బ్యాంకు లింకేజీ ద్వారా 268 స్వయం సహాయక సంఘాలకు 17.64 కోట్లు మరియు లోన్ బీమా ద్వారా 17 మంది సభ్యులకు 22 లక్షల 49 వేల 230 రూపాయలు, లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారుఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో నాగలక్ష్మి, డి ఎస్ఓ రుక్మిణి, భద్రాచలం తాసిల్దార్ వెంకటేశ్వర్లు, వివిధ శాఖల అధికారులు,ప్రజా ప్రతినిధులు, మహిళా సమైక్య సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమంతో పాటు అభివృద్ధికి ప్రాధాన్యం...

**- కాకినాడ ఎంపీ ఉదయ్ శ్రీనివాస్**





కాకినాడ తొండంగి మండలం నిజం బ్యూరో( రామరాజు) జూలై 18: పేద ప్రజల అభ్యున్నతి కోసం సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూనే అభివృద్ధి కార్యక్రమాలకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ల ఉదయ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం ఆయన తొండంగి మండలంలో స్థానిక శాసనసభ్యురాలు యనమల దివ్యతో కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ముందుగా ఆయన కృష్ణాపురం గ్రామంలో నాబార్డ్ నిధులు 3 కోట్ల వ్యయంతో కృష్ణాపురం నుండి ఎల్లయ్యపేట వరకు నిర్మించిన బిటి రోడ్డును ప్రారంభించారు, అనంతరం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో రైతులకు సబ్సిడీపై డ్రోన్లు పంపిణీ చేశారు. అనంతరం ఎల్లయ్య పేట గ్రామంలో ఎంపీ లాడ్స్ నిధులు రూ. 40 లక్షలు వ్యయంతో నిర్మించనున్న మల్టీ పర్పస్ కమ్యూనిటీ హాల్ కు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేదలకు పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలు అందించడంతోపాటు అభివృద్ధికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమల్లో లో భాగంగా ఇప్పటికే తల్లికి వందనం, పింఛన్ల పెంపు,గ్యాస్ సిలిండర్లు,మత్స్యకార భరోసా తదితర పథకాలు అమలు చేయగా, త్వరలోనే ఇచ్చిన హామీలను వంద శాతం అమలు చేస్తామన్నారు. కాకినాడ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో అన్ని నియోజకవర్గాల్లో రాష్ట్ర ప్రభుత్వ నిధులు, ఉపాధ హామీ పథకం నిధులతో పాటు ఎంపీ లాడ్స్ నిధులతో అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# ఇంటింటికీ సంక్షేమం- ప్రజల అభిప్రాయాలే మార్గదర్శకం

**- ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలపై ప్రజల్లో అవగాహనతో పాటు సమస్యల సేకరణ**

**- కో ఆర్డినేటర్,మాజీ ఎమ్మెల్యే "పిల్లి"**





కాకినాడ జిల్లా కాకినాడ రూరల్/ కరప నిజం బ్యూరో ( రామరాజు) జులై 18 :–ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధి చేరాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యమని.. ప్రభుత్వం చేసిన మేలును ప్రజలకు తెలియజేయడమే కాకుండా, వారి సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకోవడానికే ఈ ఇంటింటి ప్రచారం చేపట్టినట్టు నియోజక వర్గ కో ఆర్డినేటర్ మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మి సత్యనారాయణ మూర్తి దంపతులు పేర్కొన్నారు.నియోజకవర్గంలోని కాకినాడ రూరల్ మండలం లో తిమ్మాపురం, పండూరు,కరప మండలం లో వేలంగి, జెడ్ భవరం గ్రామాలలో స్థానిక తెదేపా నాయకులతో కలిసి వారు "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమం లో భాగంగా ఇంటింటికి వెళ్ళి కరపత్రాలు పంచుతూ ప్రభుత్వం సాధించిన విజయాలను వివరిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నియోజవర్గ కోఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణమూర్తి, మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి లు మాట్లాడుతూ...ఏడాది పాలనలో వృద్ధులకు పింఛన్ రూ.4 వేలకు పెంపు, తల్లికి వందనం, దీపం ద్వారా 3 సిలిండర్లు, మెగా డీఎస్సీ.. వంటి హామీలు ప్రతిష్టాత్మకంగా అమలు చేశారన్నారు. రైతులకు పెట్టుబడి సాయం చేసి అండగా నిలవాలని 'అన్నదాత సుఖీభవ' పథకం అమలు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. మహిళల ప్రయాణ భద్రత మరియు సౌలభ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఆగస్టు 15 నుంచి ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయం అమలు కానుందని వివరించారు. సంక్షేమం మరియు అభివృద్ధి అన్నీ ఒకే నాణెములో రెండు ముఖాల్లా ఉంటాయని, ఈ రెండింటినీ సమపాళ్లలో తీసుకెళ్లడమే ప్రభుత్వ లక్ష్యమని వారు పేర్కొన్నారు.పల్లెల్లో ప్రజలతో ప్రత్యక్షంగా మాట్లాడడం, వారి సమస్యలను తెలుసుకోవడం ద్వారా ఆయా గ్రామాల అభివృద్ధికి తగిన ప్రణాళికలు రూపొందించేందుకు ఇది మార్గదర్శకమవుతుందని తెలియజేశారు. ప్రజల సూచనలు, ఆలోచనలు ప్రభుత్వానికి మించిన మార్గనిర్దేశక శక్తిగా నిలుస్తాయని..ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో తీసుకొచ్చిన సూపర్ సిక్స్ పథకాల వల్ల రాష్ట్రంలోని ప్రతి ఒక్కరి జీవితం మెరుగవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, క్లస్టర్లు, యూనిట్ కన్వీనర్లు, బూత్ కన్వీనర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద విద్యార్థికి సైకిల్ బహుకరన



ములుగు జిల్లా ప్రతినిధి జూలై 18(నిజం చెపుతాం ఏటూరు నాగారం) ఏటూరునాగారం మండలం ప్రాంతానికి చెందిన నిరుపేద విద్యార్థి బబులోజు భవాని అనే జిల్లా పరిషత్ స్కూల్ లో 8 వ తరగతి చదువుతున్నది. ఆమె కు తండ్రి లేడు. అమ్మాయి, ఆమె ప్రతి రోజు 2 కిలోమీటర్లు నడుచుకుంటూ వస్తు విద్యాభాసం కొనసాగిస్తుంది. ఈ విషయం తెలుసుకున్న పూర్వ విద్యార్థుల సంఘం ఆమెకు 5500/- విలువ చేసే సైకిల్ బహుకరన చేసినారు. ఈ సందర్భంగా సప్పిడి రాము మాట్లాడుతూ 10 వ తరగతిలో ఉన్నత స్కోర్ చేసిన వారికి 5000/- అందిస్తాం అని అన్నారు. అలాగె వీలు ఉన్న ప్రతి ఒక్కరూ, పేద విద్యార్థులకు సహకారం అందించాలని సప్పిడి రాము గారు అన్నారు. ఈ కార్యాలయం లో సప్పిడి రాము, కొట్టె పాపారావ్, బట్టు రమేష్, ముక్కెర లాలయ్య, ముక్కెర చిన్న లాలయ్య, పాస్టర్ పైడిపెల్లి ఎల్లేష్, బుక్క సురేష్, మనగాని రాజు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన టీచర్ ను ఉద్యోగం నుంచి తొలగించాలి




**- నిర్లక్ష్యం వహిస్తున్న ప్రిన్సిపాల్,వైస్ ప్రిన్సిపాల్ లపై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్**
**- డిఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు యం.శాంతికుమార్,పిడియస్యు జిల్లా కార్యదర్శి బి.దేవేందర్**

బయ్యారం:జులై. 18.(నిజం చెపుతాం)మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం నామాలపాడు లోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ లో పనిచేస్తున్న టీచర్ గణపతి గర్గో ఆ పాఠశాలలో చదువుతున్న అమ్మాయిల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నారని వారిపై చర్యలు తీసుకోకుండా ప్రిన్సిపల్,వైస్ ప్రిన్సిపాల్ అతనికి సహకరిస్తున్నారు వారి పైన కూడా శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని డిఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు మాళోత్ శాంతికుమార్,పిడియస్యు జిల్లా కార్యదర్శి బానోత్.దేవేందర్ లు డిమాండ్ చేశారు.మానుకోట గిరిజన జిల్లాలో ఉన్నటువంటి ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలలో ఉత్తర భారత దేశానికి చెందిన టీచర్లు రెగ్యులర్ ఉద్యోగులుగా పనిచేస్తూ గిరిజన విద్యార్థినుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తూ అమ్మాయిలపై చేయి వేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని,ఈ విషయం బయట తెలిస్తే నీకు ఇంటర్ రెండవ సంవత్సరంలో ప్రవేశం కల్పించమని భయభ్రాంతులకు గురి చేస్తున్నావిద్యార్థినీ సీబీఎస్ఈ సెంట్రల్ సిలబస్ రూల్ ప్రకారం ఇంటర్ ఫస్ట్ ఇయర్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థినీ,విద్యార్థులు ఇంటర్ సెకండియర్ లో ప్రవేశం పొందాలంటే ఇంటర్ ఫస్టియర్ లో కంపల్సరీ పాస్ కావాలని విద్యార్థులకు ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఆ విధానం పాస్ మార్కులు పొందాలంటే ఆ స్కూల్ లో విద్యా బోధన చేసే టీచర్లు తమకు అనుకూలంగా ఉండే విద్యార్థిని,విద్యార్థులకు మాత్రమే పాస్ చేస్తారని తమకు వ్యతిరేకంగా ఉండి టీచర్ల మాట వినని టీచర్లకు సహకరించని విద్యార్థిని విద్యార్థులకు కావాలని ఉద్దేశపూర్వకంగానే ఫెయిల్ చేయడం జరుగుతుందని అన్నారు.ఇదే సంఘటన ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల నామాలపాడులో జరిగిందని అన్నారు. అదేవిధంగా ఈఎంఆర్ఎస్ లలో పనిచేస్తున్న అవుట్సోర్సింగ్ ఉద్యోగుల పట్ల చులకన వహిస్తూ రెగ్యులర్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగులుగా బేదాభిప్రాయాలు సృష్టిస్తు ఉత్తర భారతదేశానికి చెందిన రెగ్యులర్ ఉద్యోగులు తమ ఆధిపత్యాన్ని కొనసాగిస్తున్నారని తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగాలు పొంది తెలంగాణ ప్రభుత్వం ఇచ్చే జీతాలు తీసుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందించే కూడు తిని తెలంగాణ రాష్ట్ర గిరిజన విద్యార్థుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తూ రెగ్యులర్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు అంటూ తమ ఆధిపత్యాన్ని కొనసాగిస్తున్న ఉద్యోగులపై వెంటనే కఠిన పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారూ.అదే విధంగా అమ్మాయిల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన, ఉద్యోగుల పట్ల దక్షిణ భారతదేశం అనే విధంగా వేదాభిప్రాయాలు సృష్టిస్తున్న వారిపై వెంటనే చట్ట పరమైన చర్యలు తీసుకొని వారిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఏకలవ్య మోడల్ పాఠశాలపై నిర్లక్ష్యం వహిస్తున్న ప్రిన్సిపల్,వైస్ ప్రిన్సిపల్ హౌస్ మాస్టర్ శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కేళోత్.సాయికుమార్,గుగులోత్.సూర్య ప్రకాష్,భూక్య శ్రీకాంత్,పిడియస్యు జిల్లా నాయకులు ప్రేమ్,బాలు,నవీన్,అజిత్, సురేష్ పాల్గొన్నారు.

## రెండ్రోజుల్లో అమరావతి గ్రీన్ హైడ్రోజన్ డిక్లరేషన్: సీఎం చంద్రబాబు ప్రకటన

హైడ్రోజన్ వ్యాలీగా ఆంధ్రప్రదేశ్ ను తయారు చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. గ్రీన్ హైడ్రోజన్ పై పరిశోధనలు చేయాలని, ఆ రంగంలో పెట్టుబడులు పెట్టాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. అందుకు తగిన మౌలిక సదుపాయాలను కల్పిస్తామని సీఎం స్పష్టం చేశారు. శుక్రవారం నాడు అమరావతిలోని ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో నిర్వహించిన గ్రీన్ హైడ్రోజన్ సమ్మిట్ లో ముఖ్యఅతిథిగా హాజరైన సీఎం చంద్రబాబు ప్రసంగించారు. రాష్ట్రాన్ని గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా నూ తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి అన్నారు. రెండు రోజుల సదస్సు అనంతరం అమరావతి గ్రీన్ హైడ్రోజన్ డిక్లరేషన్ ను ప్రకటిస్తామని, ఏడాది తర్వాత డిక్లరేషన్ అమలుపై సమీక్షిస్తామని సీఎం వెల్లడించారు.

# వేడెక్కుతున్న మచిలీపట్నం రాజకీయాలు

**- పోటా పోటీగా నిరసనలు**
**- టిడిపి,వైసిపి నాయకులు మధ్య సవాళ్లు**
**- తగ్గేది లేదని నాయకుల దూకుడు**



మచిలీపట్నం, జూలై 18, నిజం న్యూస్, కృష్ణా జిల్లా బ్యూరో.కృష్ణా జిల్లా ప్రధాన కేంద్రం మచిలీపట్నంలో రాజకీయ ఉద్రిక్తతలు నెలకొన్నాయి.గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈ మధ్యకాలంలో టిడిపి,వైసిపి నాయకులు ఢీ అంటే ఢీ అంటూ పోటా పోటీగా విమర్శలు చేసుకుంటున్నారు.ఇది ఎక్కడ దాకా పోయింది అంటే ఇరుపక్షాలు కూడా నిరసనలు చేపట్టి, దిస్టిబొమ్మలు దగ్ధం చేసుకునే వరకు పోయింది.నాయకులే కాదు క్రింద స్థాయి కార్యకర్తలు సైతం చాలా దూకుడుగా వెళుతున్నారు.దీనిని చూసి ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు.గతంలో ఈ విధమైన రాజకీయ వాతావరణం పట్టణంలో లేదు.ఐతే నేడు దానికి భిన్నంగా రాజకీయ వాతారణం నెలకొంది.కృష్ణా జిల్లా ప్రధాన కేంద్రం మచిలీపట్నం అంటే రాజకీయానికి చైతన్య వంతమైన నియోజక వర్గంగా పేరుపొందింది.గతంలో ఇక్కడ అధికారంలో ఎవరున్నా కూడా ఈ స్థాయిలో రాజకీయ ఉద్రిక్తతలు లేవు.కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నా,తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చినాకుడా ఎప్పుడో కానీ చెప్పుకో దగ్గ స్థాయిలో గొడవలు జరిగేవి.గట్టిగా చెప్పాలంటే ఐదు సంవత్సరాల క్రితం వరకు ఇక్కడ రాజకీయ చైతన్యం తప్పితే,రాజకీయ దాడులు ఉండేవికావు.కానీ నేడు ఆ వాతావరణం కనిపించటం లేదు.ఈ మధ్యకాలంలో ప్రతీకార విమర్శలు,ఆరోపణలు పెద్ద ఎత్తున చోటు చేసుకుంటున్నాయి.వైసిపి మాజీమంత్రి పేర్ని నాని,టిడిపి తరపున రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర లు ప్రధాన కేంద్ర బిందువులుగా మారిపోయారు.మీరు మా పార్టీ మహిళలను కించపరిచే విధంగా మాట్లాడారని ఒకరు విమర్శిస్తే,కాదు మీరే మాపార్టీ మహిళల్ని కించబరిచారని మరొక పార్టీ నాయకులు ప్రతి విమర్శలు చేస్తున్నారు.ఇది ఎక్కడి దాక పోయిందంటే ఇరుపార్టీల మహిళా నాయకులు, కార్యకర్తలు పోటా పోటీగా నిరసనలు చేపట్టి,పేర్ని నాని,కొల్లు రవీంద్ర ల దిష్టి బొమ్మలు తగల బెట్టేవరకు వెళ్ళింది.చివరకు పట్టణంలో ఎక్కడ దాడులు,ప్రతి దాడులు చోటు చేసుకుంటాయేమో నని పోలీసులను భారీగా మొహరించే అంత వరకు వెళ్ళటం విశేషం.పగలు,రాత్రి అన్న తేడా లేకుండా ఇటువంటి పరిస్థితి పట్టణంలో నెలకొనీ వుండటం విశేషం.ఇరుపార్టీల నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ఇటు మాజీ మంత్రి పేర్ని నాని ఇంటివద్ద,అటు రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర నివాసం వద్ద మొహరించడం జరిగింది.ఈ రాజకీయ ఉద్రిక్తత పట్టణంలో నెలకొని వుండటంతో ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఈ పరిస్థితులు ఎటు దారి చూస్తాయేమో నని భయ పడుతున్నారు.గతంలో కేవలం ఎన్నికల సమయంలో మాత్రమే పట్టణంలో రాజకీయ పరమైన విభేదాలు కనపడేవి.ఎన్నికల అనంతరం నిదానంగా తిరిగి ప్రశాంతత నెల కొనేది.ఎవరు గెలిచినా, ఓడిన కూడా కొంత కాలం వరకు మాత్రమే రాజకీయ ఉద్రిక్తతలు నడిచేవి.తరువాత ఎవరి పని వారిదే అన్నట్లు సాగిపోయేవారు.ఇరుపార్టీలకుచెందిన క్రింద స్థాయి కార్యకర్తల్లో ఎక్కువశాతం స్నేహపూర్వకంగా ఉంటారన్న అభిప్రాయం ప్రజల్లో ఉంది.వ్యాపారాల రిచ్చకుడా కొంత వరకు స్నేహపూర్వకంగా కలిసి వుండే విధంగా వెళ్ళేవాళ్ళు.రాజకీయాలు వేరు,వ్యక్తిగత జీవితాలు వేరు అన్న చందాన ఇరు పార్టీల కార్యకర్తలు కొందరు నడుచుకునే వారు.స్నేహ పూర్వక మైన వాతావరణం వుండేదన్న అభిప్రాయం ప్రజల్లో ఉంది.కానీ గత ఎన్నికల తరువాత నుండి పట్టణంలో రాజకీయ ముఖచిత్రం మారిపోయిందని ప్రజలు వాపోతున్నారు.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావటం,వైసిపి పార్టీ చిత్తుగా ఓడిపోవటం జరిగిన విషయం అందరికీ తెలిసిందే.మచిలీపట్నంలో వైసిపి నాయకుడు మాజీ మంత్రి పేర్ని నాని,రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర మధ్య ఇప్పుడు మాటల యుద్ధం సాగుతోంది.ప్రారంభంలో చిన్నపాటి విమర్శలు,ప్రతి విమర్శలతో నడిచిన మీడియా సమావేశాలు,నేడు కొన్ని హద్దులు దాటి మరింత దూకుడుగా వెళుతున్నారని ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.పట్టణ స్థాయిలో జరిగిన అభివృద్ధి నుండి,రాష్ట్ర స్థాయిలో జరిగిన అవినీతి వరకు ఇరుపార్టీల నాయకులు జోరుగా వాడీ,వేడిగా విమర్శలు,ప్రతివిమర్శలు చేసుకుంటున్నారు.ఎన్నికలు జరిగి ఒక సంవత్సరం అయ్యిందో లేదో కానీ అప్పుడే ఈ గొడవలేమిటని పట్టణ ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.పట్టణ అభివృద్ధి గురించి విస్మరించి ,అనవసరంగా రాజకీయ గందర గోళానికి అవకాశం ఇస్తున్నారని విమర్శిస్తున్నారు.రాజకీయాలు ఎన్నికల వరకే చూసుకోవాలని,తరువాత నిర్ణయాత్మక మైన పాత్ర పోషించాలని కోరుతున్నారు.

## అమరావతి నగర్ అభివృద్ధే మా ధ్యేయం.కౌన్సిలర్ లలితమ్మ

ఆదోని జూలై 18( నిజంన్యూస్ ) మున్సిపాలిటీ పరిధిలోని 35వ వార్డు అమరావతి నగర్ కాలనీలో గ్రీనరీ డెవలప్మెంట్ అసోసియేషన్ మరియు అమరావతి నగర్ హైస్కూల్, ఎలిమెంటరీ, స్కూలు ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో వార్డు కౌన్సిలర్ వెల్లాల లలితమ్మ ఆధ్వర్యంలో వివిధ రకాల పండ్ల మొక్కలు మరియు వేపచెట్లను దాదాపు వంద మొక్కలు నాటడం జరిగింది.ఈ సందర్భంగా కౌన్సిలర్ లలితమ్మ మాట్లాడుతూ ఒక విద్యార్థి చదువుకుంటే ఆ కుటుంబం ఒక మొక్కను పెంచి పెద్ద చేస్తే ఆ మొక్క ఇచ్చే ఆక్సిజన్ వల్ల ప్రకృతి అంత బాగుపడుతుంది అని ఎమ్మెల్యే డాక్టర్ పివి పార్థసారథి చెప్పిన మాటలను గుర్తు చేశారు.అంతేకాకుండ మొక్కలు నాటడం అనేది మొక్కుబడిగా కాకుండా నాటిన ప్రతి మొక్క బ్రతికేలా మనందరం బాధ్యత తీసుకోవాలని కాలనీ ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆదోని గ్రీనరీ క్లబ్ చైర్మన్ జియం లలితమ్మ, వైస్ చైర్మన్ డాక్టర్ వినీత మాట్లాడుతూ మా క్లబ్ సభ్యులందరూ కూడా ఇటువంటి కార్యక్రమాలు చేయడానికి ఎప్పుడు సంసిద్ధంగా ఉంటామని మొక్కలు నాటిన తర్వాత వాటిని పెంచే బాధ్యత కాలనీ ప్రజలతో పాటు మేము అవసరమైన సహాయ సహకారాలు మా గ్రీనరీ క్లబ్ తరుపున అందజేస్తామని, కనుక మనందరం ఆదోని పచ్చదనము కోసం చేయిచేయి కలిపి పనిచేద్దామని విద్యార్థిని, విధ్యార్థులకు కాలనీ ప్రజలకు పిలుపునిచ్చారు..ఈ కార్యక్రమంలో హైస్కూల్ ఇంచార్జీ ప్రధానోపాధ్యాయులు శివజ్యోతి, ప్రసన్నకుమారి, జి.బసవరాజు, జి.ఉమా కోటేశ్వరమ్మ,సచివాలయం అడ్మిన్ నాగబాబు వారి సిబ్బంది ఎలిమెంటరీ స్కూలు హెడ్మాస్టర్ రాముడు వారి సిబ్బంది తో




పాటు బిజెపి సౌత్ జోన్ అధ్యక్షుడు మహబూబ్ భాషా, పరుశు రాం,పూల రఘు, ఖాశీం సాహెబ్ మొదలైన నాయకులు సిబ్బంది పాల్గొన్నారు..

## పరిశ్రమల్లో జరిగే ప్రమాదాలపై మరియు మాక్ డ్రిల్ నిర్వహించాలి

కాకినాడ, జూలై 18 (నిజం ప్రతినిధి):ప్రమాదకర పరిశ్రమల్లో ఎప్పటికప్పుడు మాక్ డ్రిల్ నిర్వహించడంతోపాటు పరిశ్రమలకు దగ్గరలో ఉంటున్న ప్రజలకు పరిశ్రమల్లో సంభవించే ప్రమాదాలపై అవగాహన కల్పించేలా తగు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లో జిల్లా సంక్షోభ నివారణ కమిటీ సమావేశం డిప్యూటీ చీఫ్ ఇనిస్పక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ షణ్మోహన్ కాకినాడ తన క్యాంపు కార్యాలయం నుంచి హాజరయ్యారు. జిల్లాలో ఉన్న ప్రమాదకర పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాల అమలు తీరు, ప్రమాదకర రసాయనాలు తయారీ, నిల్వల వివరాలు, ప్రమాద సంఘటనలు చోటు చేసుకునే సందర్భాల్లో పరిసర ప్రాంతాల ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, అవగాహన కార్యక్రమాల నిర్వహణ ఇతర వివరాలపై పరిశ్రమలు, కాలుష్య నియంత్రణ మండలి, అగ్నిమాపక, ఏపీఐఐసీ, కార్మిక, వ్యవసాయం, వైద్య ఆరోగ్యం తదితర శాఖలతో పాటు జిల్లాలోని వివిధ ప్రమాదకర పరిశ్రమల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా చర్చించారు. జిల్లాలో ప్రమాదకర పరిశ్రమల్లో భద్రతకు సంబంధించి తీసుకున్న చర్యలను డిప్యూటీ చీఫ్ ఇనిస్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ డీవీవీఎస్.నారాయణ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ ఇటీవల



రాష్ట్రంలో పలు జిల్లాలుతో పాటు హైదరాబాద్ లోని పరిశ్రమల్లో చోటుచేసుకున్న ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని జిల్లాలో ఉన్న ప్రమాదకర పరిశ్రమల్లో ఎప్పటికప్పుడు మాక్ డ్రిల్ నిర్వహించాలన్నారు. జిల్లాలో ప్రధానంగా 15 ప్రమాదకర పరిశ్రమ (హజార్డ్స్) లను గుర్తించినట్లు ఆయన తెలిపారు. ప్రాముఖ్యంగా ఈ పరిశ్రమలకు అనుకుని ఆవాసాల్లో నివాసం ఉంటున్న ప్రజలకు పరిశ్రమల్లో అనుకోని ప్రమాదాలు సంభవించినప్పుడు అనుసరించాల్సిన విధానాలపై విస్తృత అవగాహన కల్పించి అప్రమత్తం చేయాలన్నారు.ప్రమాదాలను ముందుగానే పసిగట్టి, సిబ్బందిని అప్రమత్తం చేసేలా ప్రమాదకర పరిశ్రమల్లో అలారం, సెన్సార్ వ్యవస్థ ఇతర భద్రత వ్యవస్థలను బలోపేతం చేయాలని జిల్లా కలెక్టర్ స్పష్టం



చేశారు. ఆఫ్ సైట్ ఎమర్జెన్సీ ప్రకారం అన్ని ప్రమాదకర పరిశ్రమల్లో ప్రమాద సంఘటనలకు తగిన ఎక్విప్మెంట్ సిద్ధంగా ఉంచాలని జిల్లా ఆఫ్ సైట్ ఎమర్జెన్సీ ప్లాన్ తయారీకి ప్రణాళిక ప్రకారం పని చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. సమావేశంలో జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి పీవీఎస్.రాజేశ్, జిల్లా కాలుష్య నియంత్రణ మండలి ఈఈ ఎం. శంకర రావు, పరిశ్రమల శాఖ జీఎం సీహెచ్.గణపతి, వైద్య ఆరోగ్యశాఖ డీఎంహెచ్ఓ డా.జె. నరసింహ నాయక్, వివిధ పరిశ్రమల ప్రతినిధులు ఇండియన్ ఆయిల్, రిలయన్స్, ఓఎన్జీసీ, సాయి సంహిత స్టోరేజ్, కోరమండల్ ఇంటర్నేషనల్, రాక్ సిరామిక్స, ఏఎం గ్రీన్ అమ్మోనియా, మహతి స్టోరేజ్ ప్రతినిధులు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించాలని అధికారులకు ఆదేశాలు

కాకినాడ, జూలై 18 (నిజం ప్రతినిధి):ఈనెల 19వ తేదీన స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కింద స్వచ్ఛ దివాస్ కార్యక్రమాన్ని నిర్వహించాలని కాకినాడ జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి అధికారులను ఆదేశించారు.ఈనెల 19వ తేదీన స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కింద స్వచ్ఛ దివాస్ కార్యక్రమాన్ని నిర్వహించాలని కాకినాడ జిల్లా కలెక్టర్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. కాకినాడ జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి జారీచేసిన ఉత్తర్వుల లో ఈనెల 19వ తేదీన ప్రతి నెల మూడవ శనివారం నిర్వహించే స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కింద స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. జూలై నెల అంతం - ప్లాస్టిక్ కాలుష్యం అనవసరమైన ప్లాస్టిక్‌లు మరియు సంబంధిత కాలుష్యాన్ని నివారించాలనే థీమ్ తో వచ్చే శనివారం కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమానికి సంబంధించి శుక్రవారం ప్రజలందరికీ తెలిసే విధంగా టాం టాం వేయించాలని మరియు ప్రకటనలు చేయించి శనివారం రోజున ఏఏ కార్యక్రమాలు ఏ ప్రదేశాలలో జరుగుతాయో తెలియజేసి అందరూ ఇందులో పాల్గొనేలా చూడాలన్నారు. అన్ని కార్యాలయాల్లో ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడం, నివారించడం వంటి పనులు చేయాలన్నారు. ఐఈసి యాక్టివిటీలను మండల, గ్రామీణ ప్రాంతాల్లో చేపట్టాలని, సింగల్ యూజ్ ప్లాస్టిక్ నివారణపై దృష్టి సారించాలన్నారు. స్వచ్ఛ దివాస్ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు పక్కా ప్రణాళికలు రూపొందించాలని కాకినాడ జిల్లా కలెక్టర్ ఆ ఉత్తర్వుల లో అధికారులను ఆదేశించారు.



# వికలాంగులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి

**- దివ్యాంగులకు పెంచిన 6016 పింఛన్ ఎక్కడ పాయే**
**- వృద్ధులకు వితంతులకు ఒంటరి మహిళలకు నేత గీత బీడీ కార్మికులకు డయాలసిస్ రోగులకు లిహెచ్ఐవి రోగులకు 4000 రూపాయలు పించనివ్వాలి**
**- కండరాల క్షణత కలిగిన వారికి 15 వేల పెన్షన్ ఇవ్వాలి**
**మందకృష్ణ మాదిగ**




ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో జూలై 18 (నిజం చెపుతాం) నిర్మల్ జిల్లా కేంద్రంలో ఆర్కె కన్వెన్షన్ హాల్లో శుక్రవారం నిర్వహించిన వికలాంగుల మరియు చేయూత ఫించన్ దారుల మహా గర్జన సన్నాహక సదస్సుకు సదస్సులో భాగంగా మందకృష్ణ మాదిగ పాల్గొన్నారు ఈ సదస్సులో భాగంగా వికలాంగులను మరియు ఒంటరి మహిళలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ తెలంగాణ గవర్నమెంట్ వచ్చి 18 నెలలు అయినా కూడా వికలాంగులకు ఇప్పటివరకు పెంచిన 6016 పెన్షన్ ఎక్కడ పోయింది అని ఆయన రేవంత్ రెడ్డి పై మండిపడ్డారు మరియు అదేవిధంగా ఒంటరి మహిళలకు కూడా 4000 రూపాయలు పెన్షన్ ఇస్తానని రేవంత్ రెడ్డి ఎలక్షన్ల కన్నా ముందు హామీ ఇచ్చారు ఆ యొక్క హామీలను వెంటనే నెరవేర్చాలని మందకృష్ణ మాదిగ తెలిపారు అదేవిధంగా వృద్ధులకు వితంతులకు ఒంటరి మహిళలకు గీత నేత కార్మికులకు డయాలసిస్ రోగులకు హెచ్ఐవి రోగులకు 4000 రూపాయలు పెన్షన్ ఇవ్వాలని మందకృష్ణ మాదిగ అన్నారు కండరాల క్షణత కలిగిన వారికి 15 వేల పెన్షన్ ఇవ్వాలి తెలంగాణ ప్రభుత్వం చిన్న హామీలను వెంటనే నెరవేర్చకపోతే ప్రజల తరఫునుండి నేను దేనికైనా సిద్ధమని అని అన్నారు వచ్చి ఆగస్టు 10 తేదీ వరకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుంటే ప్రతి జిల్లాలో వికలాంగులు వితంతులు ఒంటరి మహిళలతో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడతామని తెలిపారు ఎలక్షన్లో ఇచ్చిన హామీలను నెరవేర్చకుంటే వచ్చే ఎన్నికల్లో ఈ యొక్క ప్రభుత్వాన్ని దించే తరుణంలో మేమున్నామని అన్నారు ఎలక్షన్లో వస్తే హామీలు ఇవ్వడం తప్ప ఈ యొక్క కాంగ్రెస్ ప్రభుత్వం ఆ యొక్క హామీలను నెరవేర్చలేకపోవడం సిగ్గుచేటు అని అన్నారు ఎలక్షన్లో ఇచ్చిన హామీలు 500 కే సిలిండర్ ఇస్తానని హామీ ఇచ్చినా కూడా మళ్లీ మొదటి లాగానే 930 రూపాయలు తీసుకుని లబ్ధిదారుల ఖాతాల్లో 500 రూపాయలు జమ చేస్తానన్న ప్రభుత్వం ఇప్పటివరకు ఏ ఒక్క లబ్ధిదారిని కూడా అకౌంట్లో డబ్బులు వస్తలేవు అని ఆయన తెలిపారు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలలో భాగంగా వికలాంగులకు నూటికి ఐదు శాతం ఇందిరమ్మ ఇండ్లు ఇస్తానని హామీ ఇచ్చినా కూడా గ్రామపంచాయతీ లలో సెక్రెటరీలు మరియు మండల అధికారులు వికలాంగులను చిన్నచూపు చూస్తూ సకలాంగులకే మొత్తం ఇందిరమ్మ ఇల్లు ఇచ్చారని ఆయన రేవంత్ రెడ్డి పై మండిపడ్డారు మరి ఈ యొక్క జీవో వికలాంగులకు నూటికి ఐదు శాతం వికలాంగులకు ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చేవరకు వికలాంగుల తరఫున పోరాడుతామని ఆయన వికలాంగులకు హామీ ఇచ్చారు ఇకనుండి వికలాంగులకు ఇచ్చిన హామీలను వెంటనే వారికి కేటాయించాలని ఆయన యొక్క సదస్సులో తెలిపారు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలలో గృహలక్ష్మి మరియు ఫ్రీ బస్ ఐదు గ్యారంటీలలో రెండు గ్యారెంటీలు మాత్రమే అమలు చేసింది ఇంక మూడు గ్యారెంటీలు ఎక్కడ పోయాయని అయినా రేవంత్ రెడ్డికి సవాల్ విసిరారు ఈ యొక్క కార్యక్రమంలో సూర్య వంశీ సుజాత వి హెచ్ పి ఎస్ జాతీయ జిల్లా అధ్యక్షురాలు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు సట్టి సాయన్న మరియు కే భగవాన్ నిర్మల్ జిల్లా అధ్యక్షులు తేనుగొండ ముత్యం మరియు ఉపాధ్యక్షులు చింతపండు నరసయ్య క్యాషియర్ భూమేష్ చిన్నక్క సముద్రాల సత్యనారాయణ మరి వివిధ గ్రామాల నుంచి వచ్చిన దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు

# గోదాం నిర్మాణాలకు స్థల పరిశీలన చేసిన ఎమ్మెల్యే



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జులై 18 (నిజం చెపుతాం) ఏదుల మండల కేంద్రంలో నూతన వ్యవసాయ గోదాంల నిర్మాణానికి శుక్రవారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి స్థల పరిశీలన చేశారు. పదివేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాంల నిర్మాణం చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ గోదాంలా నిర్మాణం తో ఏదుల,గోపాల్ పేట్, రేవల్లి, మండలంలోని రైతులలకు ఎంతగానో ఉపయోగం ఉంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఇందుకు సంబంధించిన భూ సేకరణను త్వరిత గతినపూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో ఏదుల మండలం ఎమ్మార్వో, గోపాల్పేట, రేవల్లి, ఏదుల మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ రేషన్ కార్డులు అందిస్తాం

**-ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య**

యాదగిరిగుట్ట, జూలై18(నిజంచెపుతాం) అర్హులందరికీ తప్పనిసరిగా రేషన్ కార్డులు అందిస్తామని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. శుక్రవారం యాదగిరిగుట్ట మండల కేంద్రంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఫంక్షన్ హాల్ లో ఆలేరు నియోజకవర్గస్థాయి నూతన రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ...ప్రజా పాలన లో భాగంగా అర్హులైన లబ్దిదారులకు ఆలేరు నియోజకవర్గంలో కొత్తగా 5,600 రేషన్ కార్డులు మంజూరీ చేయడం జరిగిందని,15,632 యూనిట్లు మొత్తం 18,640 మంది సుమారు ఆలేరు నియోజకవర్గంలోనే 36 వేల మందికి 6 కిలోల చొప్పున తెల్ల రేషన్ కార్డు ద్వారా సన్న బియ్యం ఇచ్చే కార్యక్రమం ప్రజా ప్రభుత్వం చేపట్టిందన్నారు. ఇది నిరంతర ప్రక్రియ అని అన్నారు. గత ప్రభుత్వంలో దొడ్డు బియ్యంతో పేద వారు అన్నం తినకుండా బియ్యం దళారులకు అమ్ముకునేవారు, ఈ ప్రభుత్వం వచ్చాక ముఖ్యమంత్రి గొప్ప ఆలోచన మేరకు పేదవారు కడుపునిండా అన్నం తినాలనే సంకల్పనతో ముఖ్యమంత్రి ఏ బియ్యం తింటున్నారో అదే బియ్యం ప్రతి పేదవారు సన్న బియ్యం తో కడుపునిండా తినాలని గొప్ప కార్యక్రమాన్ని తీసుకొచ్చారన్నారు. ఈ ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో పేదలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేశామన్నారు.



# దేశంలో ఎక్కడా లేనివిధంగా మహిళ ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తున్న ఇందిరమ్మ ప్రభుత్వం ,

**- మహిళలకు ఈ ప్రభుత్వ హయాంలో ప్రతిరోజు బతుకమ్మ పండుగే,**
**- మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలి**
**-మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్**





మహబూబాబాద్, జులై,18,టౌన్ రిపోర్టర్, హెచ్ ప్రవీణ్ (నిజాం న్యూస్)శుక్రవారం మహబూబాబాద్ పట్టణంలోని యశోద గార్డెన్ లో ఇందిరా మహిళా శక్తి సంబరాలు, బ్యాంకు లింకేజ్, రుణాలు లోన్ బీమా పథకం చెక్కుల పంపిణీ కార్యక్రమం జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మురళి నాయక్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుందని అన్నారు. మహిళలను కొటీశ్వరుల్ని చేయడమే లక్ష్యమని అన్నారు అదేవిధంగా మహిళల కోసం ఉచిత బస్సు ప్రయాణాలు ప్రవేశపెట్టామని 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు 2000 మెగా యూనిట్ల వరకు సోలార్ యూనిట్లు ఒకప్పుడు మహిళలు వంటింటికే పరిమితమయ్యారు మన ప్రజా ప్రభుత్వంలో మహాశక్తుల్లాగా దూసుకుపోతున్నారని మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు మహిళలను గూర్చి ఆలోచించి ఎన్నో పథకాలు ప్రవేశపెడుతున్నారని తెలియజేశారు గత ప్రభుత్వం మీ భర్తలను మందు సీసాలకు బానిసగా చేసింది ఈ ప్రజల ప్రభుత్వం గుడుంబాను మత్తు పానీయాలను అరికట్టి మీ కుటుంబాలలో వెలుగును నింపుతుంది కాబట్టి మహిళలు ఈ రుణాల ద్వారా ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాల ద్వారా వ్యాపారాలు చేస్తూ బాగా రాణించాలని కోటీశ్వరులు కావాలని మన ప్రభుత్వం ఈ విధంగా పథకాలను అమలు చేస్తుంది ఇందులో భాగంగా మహిళలకు ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ల, బస్సులు, పెట్రోల్ పంపుల నిర్వహణ బాధ్యత, అప్పగించి వారికి తోడ్పాటునందిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ నియోజకవర్గంలో 4 మండల సమాఖ్యలు, 204 గ్రామా సంఘాలు, 5243 స్వయం సహాయక బృందాలకు 55,278 మంది సభ్యులతో ఏర్పాటు చేయడం జరిగింది. బ్యాంకు లింకేజి ద్వారా (3033) గ్రూపులకు 241.58 కోట్ల రూపాయల ఋణాలు మంజూరి (10652) గ్రూపులకు 11.58 కోట్ల రూపాయల వడ్డీలేని రుణాలు మంజూరి చేయడమైనదని, 2410 ఎంటర్ ప్రైజెస్ ఏర్పాటు చేయడమైనదని, 4 ఇందిరా మహిళా శక్తి క్యాంటిన్ లు ఏర్పాటు చేయడమైనదని 1 మిల్క్ పార్లరు, మొబైల్ ఫిష్ విక్రయ కేంద్రం ఏర్పాటు చేయడమైనదని, 2 ఆర్.టి.సి బస్సు మహబూబాబాద్ మండలానికి మంజూరి అయినదని నెలకు రూ. 69,468/- అద్దె సంబంధిత మండల సమాఖ్యకు చెల్లించుట జరుగుతున్నదని, (35,206) స్కూల్ యూనిఫాంలు (241) మంది మహిళా టైలర్లతో కుట్టించడం జరిగిందని, లోన్ బీమా క్రింద (31) క్లైయిమ్ లకు గాను 27.43 లక్షల రూపాయలు మంజూరి చేయడమైనదని, సంఘ సభ్యురాలు ఏదైనా కారణంచే చనిపోయిన ఆమె అప్పు గరిష్టంగా 2.00 లక్షల వరకు మాఫీ చేయబడునని ప్రమాద భీమా క్రింద (4) క్లైయిమ్ కు గాను రూ.40.00 లక్షలు మంజూరి చేయడమైనదని (సంఘ సభ్యురాలు ప్రమాదవశాత్తు చనిపోయిన / శాశ్వత అంగవైలక్యం (100%) జరిగితే, రూ.10.00 లక్షల వరకు మంజూరిచేయబడునుని అమ్మ ఆదర్శ పాటశాల కమిటి చైర్మన్ గా మహిళా సంఘ సభ్యులను నియమించి (34) స్కూల్లలో 2.98 కోట్ల రూపాయలకు సంబంధించిన నిర్మాణ మరియు నిర్వహణ పనులను అప్పగించడం జరిగిందన్నారు. 14 మార్కెటింగ్ సెంటర్ల ద్వారా రభీ- 2025 సీజన్లో 1.54 లక్షల క్వింటాళ్ళ వడ్లు కొనుగోలు చేయడం ద్వారా 50.84 లక్షల రూపాయలు కమిషన్ పొందడం జరిగినదని అన్నార ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ ఆర్డిఓ కృష్ణవేణి, డి.ఆర్.డి.ఓ మధుసూదన రాజు, స్థానిక తహసిల్దార్ రాజేశ్వర్, ఎం.పి.డి.ఓ తదితరులు పాల్గొన్నారు.

# కోవర్టులు బిఆర్ఎస్ పార్టీని వీడనం సంతోషకరం

**- గాంధీ చౌరస్తా వద్ద బిఆర్ఎస్ శ్రేణులు టపాకాయలు కాల్చి సంబరాలు**

జడ్చర్ల జులై 18 (నిజం చెపుతాం)మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల మున్సిపాలిటీ కి చెందిన మున్సిపల్ చైర్మన్ కోనేటి పుష్పలత , మున్సిపల్ 7 వ వార్డు కౌన్సిలర్ గుండు ఉమాదేవి గారు బిఆర్ఎస్ పార్టీని వీడి హైదరాబాద్ లోని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి స్థానిక జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న నేపథ్యంలో జడ్చర్ల బిఆర్ఎస్ పట్టణ యువ నాయకులు బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు జడ్చర్ల పట్టణ పరిధిలోని పాత బజార్ గాంధీ చౌరస్తా లో బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు,ఈ సందర్భంగా మాజీ మార్కెట్ డైరెక్టర్ మహ్మద్ సుభాన్ గారు మాట్లాడుతూ జడ్చర్ల మున్సిపల్ చైర్మన్ స్వలాభం కోసం పార్టీ మారిందని ఆరోపించారు, మాజీ మంత్రి డాక్టర్ సి లక్ష్మారెడ్డి పుణ్యమా అని కౌన్సిలర్లు గా గెలిచారని పేర్కొన్నారు, పార్టీకి పట్టిన శని వదిలిందని అన్నారు, 4 సంవత్సరాల కౌన్సిలర్ గా వుండి ఉమాదేవి గారు 4తట్టలు మట్టి పోయలేదు బిఆర్ఎస్ పార్టీ నాయకులు:శ్రీనివాస్ యదవ్ శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ 7 వ వార్డు కౌన్సిలర్ ఉమాదేవి ఏ రోజు కూడా వార్డులో పర్యటించి అభివృద్ధి చేసిందేమీ లేదని అన్నారు, మాజీ సర్పంచ్ గుండు వేంకటేశ్ తన భూములను కాపాడుకోవడానికి సమయం సరిపోదని ఘాటుగా వ్యాఖ్యానించారు, గుండు వేంకటేశ్ గిరి వల్ల బిఆర్ఎస్ పార్టీ కి వున్న క్యాడర్ ఓటు బ్యాంకు పడిపోయిందని శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు, ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడు కాదని అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న గుండు వేంకటేశ్ పార్టీ మారడం సంతోషకరమని పేర్కొన్నారు, నాలుగు సంవత్సరాల కౌన్సిలర్ గా వుండి నాలుగు తట్టలు మట్టి పోయలేదని శ్రీనివాస్ యాదవ్ అన్నారు,2023 ఎన్నికల కోవర్టులతో లక్ష్మారెడ్డి ఓటమి పాలయ్యారు అని పేర్కొన్నారు, అంజిబాబు మాట్లాడుతూ మాజీ మంత్రి డాక్టర్ సి లక్ష్మారెడ్డి ప్రజాదరణ పొందిన నాయకుడు నాలుగురు పార్టీ నుంచి పోతే నష్టం ఏమి లేదని అన్నారు, కొందరు పార్టీ మారిన పార్టీ కి కొత్త రక్తం నింపే శక్తి లక్ష్మారెడ్డి సార్ గారికి వుందని పేర్కొన్నారు, స్వలాభం కోసం వచ్చిన వారు రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసుకునే వారు పార్టీకి ద్రోహం చేశారని ఆయన అన్నారు



# యువత ఉద్యోగ సాధనకు కృషి చేయాలి

**- అనూష మూడు ఉద్యోగాలు సాధించడం గర్వకారణం**
**- కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సీ రెడ్డి**

తొర్రూరు జూలై18 ( నిజం చెప్పుతాం)యువత కాలయాపన చేయకుండా ప్రభుత్వం వెలువరించే నోటిఫికేషన్ లను అందిపుచ్చుకొని ఉద్యోగాలు సాధించాలని టీపీసీసీ ఉపాధ్యక్షురాలు, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి తెలిపారు. మండలంలోని కంటాయపాలెం గ్రామ పరిధిలోని కస్నా తండాకు చెందిన బానోతు అనూష మూడు ఉద్యోగాలు సాధించగా శుక్రవారం డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో యువతిని ఝాన్సీ రెడ్డి శాలువాతో సత్కరించి అభినందించారు. గిరిజన యువతి అనూష స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్ బీ ఐ)లో జూనియర్ అసోసియేట్, ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఐడిబిఐ) లో జూనియర్ అసిస్టెంట్ మేనేజర్, రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ (ఆర్ పి ఎఫ్) కానిస్టేబుల్ గా ఉద్యోగాలు సాధించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ... యువత లక్ష్యసాధన దిశగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు సాధించేందుకు నిరంతరం కృషి చేయాలని కోరారు. ఉద్యోగ సాధనకు పేదరికం అడ్డు కాదని అనూష నిరూపించిందని, మొక్కవోని దీక్షతో సన్నద్ధమై మూడు ఉద్యోగాలు సాధించడం అభినందనీయమన్నారు. ఆడపిల్లలను అందరూ చదివించాలని, వారితో దేశ భవిష్యత్తు సాధ్యమని తెలిపారు. ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిన్నర కాలంలో లక్ష ఉద్యోగాలు ఇచ్చిన ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేదని, కేంద్రం కూడా ఈ స్థాయిలో ఉద్యోగాలు కల్పించలేదని గుర్తు చేశారు. రానున్న రోజుల్లో ప్రభుత్వం మరో 40 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్ వెలువరిస్తుందని, దానికై నిరుద్యోగ యువత సిద్ధంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు మోకాటి వెంకన్న, నాయకులు ఎనగందుల శ్రీనివాస్, ఎన్. ఉపేందర్, మందపరి కుమార్, మందపురి శ్రీధర్, బానోత్ సోమన్న, రాజు, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.



# మణుగూరు రైల్ సర్వీస్ లను పునరుద్ధరించండి

**- ఏఐటీయూసీ వైస్ ప్రెసిడెంట్ కా,, ఎం.వి.రాం నరసయ్య**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: జులై 18 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం మణుగూరు రైల్వే స్టేషన్ నుండి రద్దు చేసిన రైలు సర్వీసులు అన్నింటిని వెంటనే ప్రారంభించాలని మరియు సింగరేణి, విజయవాడ ప్యాసింజర్ ట్రైన్లను మణుగూరు వరకు పొడిగించాలని కోరుతూ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ వైస్ ప్రెసిడెంట్ కా,, ఎం.వి.రాం నరసయ్య సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ కి లేఖ రాస్తూ మణుగూరు స్టేషన్ మాస్టర్ మనోజ్ కి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా రామ్ నర్సయ్య మాట్లాడుతూ మణుగూరు నుండి నడిచే రైలు సర్వీసులను కరోనా కారణంతో రద్దు చేశారని తదుపరి దేశంలో అన్ని సర్వీసులను పునరుద్ధరించారని కానీ మణుగూరు నుండి రైలు సర్వీసులను పునరుద్ధరించలేదని అన్నారు. గోదావరిఖనిలో జరిగిన 16వ మహాసభలో సింగరేణి కార్మికుల సౌకర్యార్థం సింగరేణి ట్రైన్ మణుగూరు వరకు పొడిగించాలని తీర్మానం చేయడం జరిగిందని కావున రైల్వే అధికారులు సింగరేణి కార్మికుల చిరకాల వాంఛ అయిన సింగరేణి ట్రైన్ మరియు విజయవాడ ట్రైన్ మణుగూరు వరకు పొడిగించాలని అన్నారు. ఉదయం పూట వచ్చే మణుగూరు ఎక్స్ప్రెస్ ని తిరిగి వేరొక ప్రాంతానికి వెళ్లి వచ్చేలా ప్రణాళిక రూపొందించారని కోరారు. అలాగే కాకతీయ ట్రైన్ ఉదయం నడిచిన ప్యాసింజర్ ట్రైన్, బెల్గావి ఎక్స్ప్రెస్ లతోపాటు పుణ్యక్షేత్రాలైనతిరుపతి,నిజామాబాద్( బాసర) ( వయా పెద్దపల్లి )లకు నూతన రైలు సర్వీస్ లను ప్రారంభించాలని అన్నారు. దక్షిణ మధ్య రైల్వేలో అత్యధిక ఆదాయాన్ని అందిస్తున్న రైల్వే స్టేషన్గా మణుగూరు ఉందని కానీ ఈ ప్రాంతాన్ని రైల్వే అధికారులు చిన్న చూపు చూడడం విచారకరం అని అన్నారు. గతంలో ఈ ప్రాంతం నుండి ఎన్నికైన ప్రజా ప్రతినిధులు ఈ ప్రాంత ప్రజల తరపున స్పందించకపోవడం వలన వెనుకబడిన గిరిజన ప్రాంతమైన మణుగూరుకు అన్యాయం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆఫీస్ బేరర్ ఆవుల నాగరాజు, సిపిఐ పార్టీ శాఖ సెక్రెటరీ, సెంట్రల్ కౌన్సిల్ మెంబర్ దాట్ల సందీప్, సిపిఐ,ఏఐటీయూసీ యూనియన్ మెంబర్స్ ఎండి ఇమాముద్దీన్, తన్నీటి నారాయణ, వై శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

